విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :101 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 03 - డిసెంబర్ - 2025


### అమరావతిలో 2వ విడత
## భూసమీకరణకు ఆదేశాలు
### అందుబాటులోకి 20,494 ఎకరాలు



- అమరావతిలో రెండో విడత భూ సమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు
- 7 గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణకు ఆదేశాలు

## పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదు

★ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.

★ పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు.

హైదరాబాద్, డిసెంబర్ 02: ఆంధ్రప్రదేశ్



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసి తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ మిగతా..2లో

## భవనం పేరు మార్చిన కేంద్రం- కొత్త నేమ్ ఏంటంటే
### ప్రధానమంత్రి కార్యాలయ భవనం పేరును మార్చిన కేంద్ర ప్రభుత్వం

ఢిల్లి : ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంవో) భవనం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చింది. పీఎంవో భవనం పేరును సేవాతీర్ధ్?గా మారుస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. దీంతో పీఎంవోను ఇక నుంచి సేవాతీర్థ్‌గా పిలవనున్నారు. ప్రధానమంత్రి దశాబ్దాలుగా సౌత్‌బ్లాక్‌లోని పీఎంవో నుంచి ప్రధానులు విధులు నిర్వర్తిస్తుండగా, ఆ కార్యాలయం కొత్త భవనంలోకి మారనుంది. ఈ నేపథ్యంలోనే పేరు మార్పుపై ప్రకటన వచ్చింది. సెంట్రల్ విస్టా అభివృద్ధి ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ కాంప్లెక్స్ ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. ఇంతకుముందు ఈ భవనాలను ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్?గా పిలిచేవారు. అయితే పరిపాలనలో సేవా భావం ప్రాముఖ్యం పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దీనికి సేవా తీర్థ్ అనే పేరు పెట్టాలని నిర్ణయించింది.

**ఏఏ కార్యాలయాలు ఉండబోతున్నాయి?**



కొత్తగా నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో తో పాటు కేబినెట్ కార్యదర్శిత్వం, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ ఇండియా హౌస్ ముఖ్యంగా ఉండనున్నాయి. ఇందులోని ఇండియా హౌస్ ప్రత్యేకంగా విదేశీ ప్రతినిధులు, ప్రపంచ నాయకులతో ఉన్నత స్థాయి చర్చలు జరిపే కేంద్రంగా రూపొందుతోంది. దేశ విదేశాంగ వ్యవహారాల్లో ఇది కీలక పాత్ర పోషించనుంది.

**సేవా తీర్థ్ వెనక ఉన్న భావం**

పరిపాలన అనేది కేవలం అధికారాన్ని ప్రదర్శించే స్థలం కాదు, ప్రజలకు సేవలందించే మిగతా..2లో

### కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి
## సంచలన వ్యాఖ్యలు



- హరీశ్ చేతిలో బీజేపీ నేతలు కీలుబొమ్మలని ఆరోపణ
- మరోసారి తెరపైకి వచ్చిన హరీశ్ పార్టీ మార్పు ఊహాగానాలు
- కవిత వ్యాఖ్యల తర్వాత తాజా ఆరోపణలతో పెరిగిన రాజకీయ వేడి

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో త్వరలో పెను సంచలనం జరగబోతోందంటూ మిగతా..2లో

## కేసులు పెడితే భయపడేది లేదు

- ఉస్మానియా యూనివర్సిటీకి డిసెంబర్ 7వ తేదీన వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.
- ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు.
- ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు.



హైదరాబాద్, డిసెంబర్ 02: కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. మిగతా..2లో

### పవన్ కల్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై
## పొన్నం ప్రభాకర్ ఫైర్

- పవన్ కళ్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం
- రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలున్నాయని విమర్శ
- మీ తుపానుకు మేం ఏమీ అనలేదు.. మేమెందుకు దిష్టి పెడతామంటూ ఫైర్
- పవన్ వెంటనే క్షమాపణ చెప్పాలని, చంద్రబాబు స్పందించాలని డిమాండ్



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణ ఐటీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి రెండు రాష్ట్రాల మధ్య సౌహార్ద వాతావరణాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. మంగళవారం హుస్నాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి తెలంగాణ ప్రజల దిష్టి తగలడమే కారణమంటూ పవన్ కల్యాణ్ చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలపై పొన్నం తీవ్రంగా స్పందించారు. మిగతా..2లో

## జగన్ విమాన ప్రయాణ ఖర్చులపై మంత్రి నారా లోకేశ్ స్పందన

- మాజీ సీఎం జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు
- విమాన ప్రయాణాల కోసం రూ.222 కోట్లు ఖర్చు చేశారని ఆరోపణ
- ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే జగన్ విలాసాలకు పోయారన్న లోకేశ్
- ఏపీకి విజన్ బదులు వెకేషన్ ఇచ్చారంటూ ఎద్దేవా

అమరావతి : మాజీ ముఖ్యమంత్రి జగన్ పాలనపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ తన విమానప్రయాణాల కోసం ఏకంగా రూ.222 కోట్లు ఖర్చు చేశారంటూ ఓ జాతీయ మీడియా సంస్థలో వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఉద్యోగాలు, కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, అప్పటి మిగతా..2లో




## నాకు బహుమతులు, పేరుప్రఖ్యాతులు వద్దు... దయచేసి మా ఇంటిని లాక్కోవద్దు!:

- అంధుల టీ20 ప్రపంచకప్ ఫైనల్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ ఫులా సరన్
- విజయం తర్వాత ఇంటికి చేరగానే షాక్‌కు గురైన క్రీడాకారిణి
- ప్రభుత్వ స్థలాన్ని ఖాళీ చేయాలంటూ అధికారుల నుంచి నోటీసులు
- తన కుటుంబానికి చిన్న ఇల్లు కేటాయించాలని ప్రభుత్వానికి విన్నపం
- గెలిచినప్పుడు పొగిడారు.. కష్టాల్లో ఎవరూ తోడు లేరంటూ ఆవేదన

ఢిల్లి : దేశానికి గర్వకారణంగా నిలిచిన ఓ క్రీడాకారిణి తీవ్ర ఆవేదనకు గురవుతోంది. అంధుల టీ20 మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచి భారత్‌కు కప్ అందించడంలో కీలక పాత్ర పోషించిన ఒడిశాకు చెందిన 20 ఏళ్ల ఫులా సరన్, ఇప్పుడు తన ఇంటిని కోల్పోయే ప్రమాదం ఎదుర్కొంటోంది. స్వదేశానికి తిరిగి రాగానే ప్రభుత్వం నుంచి ఘన స్వాగతం, రూ. 11 లక్షల నగదు బహుమతి అందుకున్న ఆమెకు, మిగతా..2లో




### త్వరలో ఏర్పాటు..
## సీఎం చంద్రబాబు కీలక ప్రకటన



- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు.
- ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలపై చర్చించారు.

అమరావతి, డిసెంబర్ 2: ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, మిగతా..2లో

### సీఎం రేవంత్ హిందూ దేవుళ్లను
## కించపరచడం సరికాదు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువులను, హిందూ దేవుళ్లను కించపరుస్తూ వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని కేంద్ర మంత్రి బండి సంజయ్ ?కుమార్ ఖండించారు. కాంగ్రెస్ ముమ్మాటికీ మజ్లిస్ పార్టీకి కొమ్ముకాసే పార్టీ అని ముస్లిం అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే ముస్లిం పార్టీ అని రేవంత్ రెడ్డి చెప్పడమే ఇందుకు నిదర్శనం అన్నారు. మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ.. కాంగ్రెస్ నరనరాల్లో హిందూ ద్వేషం నింపుకుందని, బీఆర్ఎస్ సైతం గతంలో పలుమార్లు హిందూ దేవుళ్లను, హిందూ సంస్కృతిని కించపర్చిందన్నారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్ హిందుగాళ్లు బొందుగాళ్లు అంటూ హిందువులను అవహేళన చేశారని మండిపడ్డారు. తాము ఈ విషయాన్ని ముందే పసిగట్టి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ కానీ బీఆర్ఎస్ గెలిస్తే హిందువులు తలెత్తుకొని బయట తిరగలేని ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించినట్లు గుర్తు చేశారు. సీఎం వ్యాఖ్యలను చూశాక ఇదే నిజమని తేలిపోయింది. హిందువుల పట్ల, హిందూ దేవుళ్ళ పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న ద్వేషం బట్టబయలైంది. హిందూ సమాజం ఇకనైనా ఆలోచించుకోవాలి. ఓట్ల కోసం చీలిపోయి విడివిడిగా ఉంటూ అవహేళనను, అవమానాన్ని దిగమింగుకుంటూ ఉంటారో ఏకమై హిందువుల సత్తాను చాటుతారో తేల్చుకోవాలన్నారు. బీజేపీ ఏనాడూ ఇతర మతాలను కించపరచలేదు. కించపరిచే ఉద్దేశం కూడా లేదని, అన్ని మతాలను గౌరవించే పార్టీ అని, ప్రధాని మోడీ ఆధ్వర్యంలో "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" దిశగా పని చేస్తోందన్నారు.



### ధాన్యం రైతుల సమస్యలకు చెక్..
## అందుబాటులోకి 1967 హెల్ప్‌లైన్

- ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్
- రైతుల కోసం 1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ ప్రారంభం
- ఈ ఖరీఫ్ సీజన్‌లో 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రైతుల ఖాతాల్లోకి రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు మంత్రి వెల్లడి




అమరావతి : రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విజయవాడ కానూరులోని పౌరసరఫరాల భవనంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌తో పాటు, '1967' టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం ఆయన కంట్రోల్ రూమ్ పనితీరును

మొదటి పేజి తరువాయి

## ధాన్యం రైతుల సమస్యలకు చెక్..

# అందుబాటులోకి 1967 హెల్ప్‌లైన్

పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని వెల్లడించారు. ఇందుకుగాను రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు వివరించారు. ధాన్యం విక్రయ ప్రక్రియలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసేందుకే ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చామన్నారు. రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్, టోకెన్ల జారీలో జాప్యం, తూకంలో సమస్యలు, రవాణా, గోనె సంచుల కొరత వంటి ఏ సమస్య ఉన్నా 1967 నంబర్‌కు కాల్ చేయవచ్చని మంత్రి సూచించారు. ఈ హెల్ప్‌లైన్ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుంది. ఫిర్యాదు చేసే సమయంలో రైతులు తమ ఆధార్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్, టోకెన్ నంబర్, గ్రామ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, పరిష్కారం అయ్యేవరకు అధికారులు ఫాలోఅప్ చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, అడ్మిన్ మేనేజర్ జి. శిరీష, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జగన్ విమాన ప్రయాణ ఖర్చులపై

# మంత్రి నారా లోకేశ్ స్పందన

సీఎం జగన్ మాత్రం ప్రజాధనాన్ని దుబారా చేశారని ఆరోపించారు. రూ.500 కోట్లతో విలాసవంతమైన ప్యాలెస్ నిర్మించుకోవడంతో పాటు, రూ.222 కోట్లతో విమానాల్లో తిరిగారని విమర్శించారు. "ఇన్నాళ్లకు అసలు నిజాలు బయటకు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ఓ దార్శనికత (విజన్) అవసరమైతే, జగన్ మాత్రం రాష్ట్రాన్ని విహారయాత్ర (వెకేషన్)లా భావించారు" అంటూ లోకేశ్ తనదైన శైలిలో ఎద్దేవా చేశారు.

## పవన్ కల్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ ఫైర్

"మీ సముద్రం నుంచి వచ్చే తుపాను మా రాష్ట్రాన్ని ముంచేస్తున్నా మేమెవరినీ తప్పుబట్టలేదు. అది ప్రకృతి అని భావించాం. కానీ డిప్యూటీ సీఎం స్థాయిలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడతారా? కోనసీమపై మేమెందుకు దిష్టి పెడతాం?" అని ఆయన నిలదీశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అన్నదమ్ముల్లాంటివని, ఇలాంటి వ్యాఖ్యలు ఇరు రాష్ట్రాల ప్రజల మధ్య అగాధాన్ని సృష్టిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తులో ఉన్న ప్రభుత్వ ప్రతినిధి ఇలా మాట్లాడటం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, బీజేపీ నాయకత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు చేతిలోకి తెలంగాణ బీజేపీ రిమోట్ కంట్రోల్ వెళ్లిపోయిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. హరీశ్ రావు చేతిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కీలుబొమ్మలుగా మారిపోయారని సామ విమర్శించారు. ఇకపై కేటీఆర్ కార్యక్రమాల కంటే ఎక్కువగా హరీశ్ రావు కార్యక్రమాలకు ప్రచారం కల్పించేలా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. హరీశ్ రావు, ఈటల రాజేందర్ పన్నిన వ్యూహంలో బీజేపీ చిక్కుకుపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. సామ రామ్మోహన్ రెడ్డి తాజా వ్యాఖ్యలతో హరీశ్ రావు బీజేపీలో చేరతారనే ఊహాగానాలకు మరోసారి బలం చేకూరినట్లయింది. గతంలో కూడా పలుమార్లు ఆయన పార్టీ మారతారని ప్రచారం జరిగింది. అయితే, ఆ వార్తలను హరీశ్ రావు ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉన్నారు. తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఇటీవల బీఆర్ఎస్ నుంచి సస్పెండైన ఎమ్మెల్సీ కవిత కూడా హరీశ్ రావుపై సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. హరీశ్ బీజేపీ నేతలతో టచ్‌లో ఉన్నారని ఆమె పరోక్షంగా సూచిస్తూ, ఆయన విషయంలో కేసీఆర్, కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత చేసిన తాజా ఆరోపణలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

# పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని ఆరోపించారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.

### ఇంతకీ ఏం జరిగిందంటే..

కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## నాకు బహుమతులు, పేరుప్రఖ్యాతులు వద్దు...

# దయచేసి మా ఇంటిని లాక్కోవద్దు!:

అదే ప్రభుత్వం నుంచి ఊహించని షాక్ తగిలింది.వారు నివాసం ఉంటున్న ప్రభుత్వ స్థలాన్ని ఖాళీ చేయాలంటూ అధికారులు నోటీసులు జారీ చేయడంతో ఫులా సరన్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఒడిశాలోని బాలాసోర్ జిల్లా, సలబనేయి గ్రామంలో ఆమె కుటుంబం ప్రభుత్వ స్థలంలో ఓ చిన్నపాటి గుడిసెలో నివసిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె తన ఆవేదనను వెళ్లగక్కింది. "ప్రపంచకప్ గెలిచి రాగానే జిల్లా కలెక్టర్ మమ్మల్ని చూసి గర్వపడుతున్నానని చెప్పారు. కానీ ఇప్పుడు మా ఇంటిని ఖాళీ చేయమంటున్నారు. మేం ఎక్కడికి వెళ్లాలి? వాళ్లు మమ్మల్ని తొలగిస్తే నా చదువు, నా క్రికెట్ ఆగిపోతాయి" అంటూ ఫులా కన్నీటిపర్యంతమైంది. ఆమె తల్లిదండ్రులు రోజుకూలీలు. స్థిరమైన ఆదాయం లేని తమ కుటుంబానికి సొంత భూమి లేదని ఆమె వెల్లడించింది. "గెలిచినప్పుడు అందరూ అభినందించారు, సాయం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఎవరూ పట్టించుకోవడం లేదు. నాకు పెద్ద బహుమతులు, పేరు ప్రఖ్యాతులు వద్దు. నా కుటుంబం తలదాచుకోవడానికి ఓ చిన్న ఇల్లు కేటాయిస్తే చాలు. ప్రభుత్వం నా విజయాన్ని చూసి గర్వపడింది, ఇప్పుడు దయచేసి మా ఇంటిని లాక్కోవద్దు" అని ఆమె ప్రభుత్వాన్ని వేడుకుంది. ప్రపంచకప్ గెలిచిన తర్వాత ప్రధాని మోదీ తమను అభినందించిన క్షణాలను గుర్తుచేసుకున్న ఫులా, ప్రస్తుతం తన పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తోంది.

## అమరావతిలో 2వ విడత భూసమీకరణకు ఆదేశాలు

## - అందుబాటులోకి 20,494 ఎకరాలు



అమరావతి : రాజధాని అమరావతిలో 2వ విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 7 గ్రామాల పరిధిలో 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణ చేసేందుకు ఆదేశాలు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని 4 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయనున్నారు. వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెదమద్దూరులో 1,018 ఎకరాల పట్టా భూముల సమీకరణ చేయనున్నారు. యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాలు పట్టా, 46 ఎకరాల అసైన్డ్ ల్యాండ్, కర్లపూడి లేమల్లే గ్రామంలో 2,603 ఎకరాలు పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుల్లూరు మండలంలోని 3 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. వడ్డమానులో 1,763.29 ఎకరాల పట్టా భూమి, 4.72 అసైన్డ్ ల్యాండ్ సమీకరించనున్నారు. హరిశ్చంద్రాపురంలో 1,448.09 ఎకరాలు పట్టా, 2.29 అసైన్డ్ ల్యాండ్ సహా పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా భూమి సమీకరణ చేయనున్నారు. 7 గ్రామాల్లో కలిపి పట్టాభూమి 16,562.52 ఎకరాలు, 104.01 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరణ చేయనున్నారు. ఈ భూసమీకరణ బాధ్యతను సీఆర్?డీఏ కమిషనర్?కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 7 గ్రామాల పరిధిలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూములను కలుపుకుంటే మొత్తం 20,494 ఎకరాల భూమి అందుబాటులోకి రానుందని ఆదేశాల్లో ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్?డీఏ కమిషనర్?ను ప్రభుత్వం ఆదేశించింది. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## మొంథా' నష్టం రూ.6,352 కోట్లు

# అమిత్ షాకు వివరించిన మంత్రులు లోకేశ్, అనిత

కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని అమిత్ షాకు లోకేశ్ తెలిపారు. వ్యవసాయ రంగంపై ప్రభావం: అమిత్ షాతో అనంతరం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను మంత్రులు కలిశారు. మొంథా తుపాను నష్టంపై నివేదిక అందజేశారు. పరిహారం త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొంథా తుపాను నష్టాన్ని వివరిస్తూ ఈ తుఫాను మొత్తం 24 జిల్లాల్లోని 443 మండలాల పరిధిలో 3,109 గ్రామాలను ప్రభావితం చేసిందని సుమారు 9.53 లక్షల మంది ప్రజలు నష్టాన్ని చవిచూశారని చెప్పారు. పంట మునిగిపోవడం, నదుల ఉధృతి, సముద్ర అలల ప్రభావం వల్ల వ్యవసాయ జీవనోపాధి, మౌలిక సదుపాయాలు, పౌర సేవా రంగాలకు భారీనష్టం సంభవించిందని తెలిపారు. అలానే ఈ తుపాను కారణంగా వ్యవసాయ పంటలకు భారీగా నష్టం సంభవించిందని సుమారు 1.61



లక్షల హెక్టార్ల పంటలు (వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, కంది పప్పు, చిరుధాన్యాలు మొదలైనవి) దెబ్బతిన్నాయని వివరించారు. దీంతో 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారని, ఉత్పత్తి నష్టాలు సుమారు 4.36 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని పేర్కొన్నారు. పండ్ల తోటలు, ఉద్యాన పంటలపై ప్రభావం: రాష్ట్రంలో సుమారు 6,250 హెక్టార్లలో అరటి, బొప్పాయి, కొబ్బరి, పసుపు, మిరప, కూరగాయలు, పూలు, ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రులు తెలిపారు. ఏపీ ప్రభుత్వం సమయోచితంగా చర్యలు తీసుకుని, ప్రజల తరలింపు, సహాయ శిబిరాల నిర్వహణ, ఎస్డీఆర్?ఎఫ్?/ ఎన్డీఆర్?ఎఫ్? బృందాల మోహరింపు, వివిధ శాఖల ద్వారా నష్టాల అంచనా వంటి చర్యలను వేగంగా అమలు చేసిందని వివరించారు. ఈ చర్యలు మానవ నష్టాలను తగ్గించడంతోపాటు బాధితులకు నిరంతర సహాయాన్ని అందించడంలో ఇబ్బందులు లేకుండా చేశాయని మంత్రులు పేర్కొన్నారు.

మొదటి పేజి తరువాయి

# కేసులు పెడితే భయపడేది లేదు

ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు.

**ఉస్మానియాను ప్రపంచస్థాయిలో నిలబెడతాం: సీఎం రేవంత్**

డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు.



### ఓఆర్ఆర్ బయటకు పరిశ్రమలు..

కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమలను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

### బీఆర్ఎస్‌పై ఫైర్..

అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు.

### డీసీసీలకు వార్నింగ్..

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# భవనం పేరు మార్చిన కేంద్రం- కొత్త నేమ్ ఏంటంటే

మొదటి పేజి తరువాయి

కేంద్రం కావాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. "సేవా తీర్థ్ అనేది సేవా భావాన్ని ప్రతిబింబించే పని ప్రదేశం. దేశ ప్రాధాన్యాలు, జాతీయ నీతులు ఇక్కడే రూపుదిద్దుకుంటాయి" అని అధికారులు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో ఇప్పుడు ఒక నిశ్శబ్దమైన కానీ లోతైన మార్పు జరుగుతోందని వారు పేర్కొన్నారు. అధికారం నుంచి సేవాభావం వైపు, ఆధిపత్యం నుంచి బాధ్యత వైపు మార్పు జరుగుతోందని వెల్లడించారు.

### దేశవ్యాప్తంగా పేర్ల మార్పులు

ఈ కాంప్లెక్స్ మాత్రమే కాదు, గత కొన్నేళ్లుగా భారత పరిపాలనలో పేర్ల మార్పుల ద్వారా విలువల్లో పెద్ద మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర గవర్నర్ల నివాసాలు అయిన రాజ్ భవన్లు, ఇప్పుడు లోక్ భవన్?లుగా మారుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, పేర్లలో పారదర్శకత, కర్తవ్య భావం ప్రతిబింబించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాల్లో ఇది ఒక భాగం. "ప్రతి పేరు, ప్రతి భవనం, ప్రతి చిహ్నం ఒకే సందేశం ఇస్తోంది. ప్రభుత్వం అంటే ప్రజల సేవ కోసం ఉన్న వ్యవస్థ" అని అధికారులు తెలిపారు.

### మునుపటి మార్పులు కూడా సేవాభావాన్నే!

భారత రాజధాని ముఖచిత్రాన్ని మార్చే చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం గతంలో కూడా పలు ప్రదేశాలకు కొత్త పేర్లు పెట్టింది. రాజ్ పథ్‌ను కర్తవ్య పథ్?గా పేరు మార్చడం అందరూ గుర్తు చేసుకునే ఉదాహరణ. ప్రధాన మంత్రి అధికార నివాసానికి 2016లో లోక కళ్యాణ్ మార్గ్ అనే పేరు పెట్టారు. ఈ పేరు ప్రజా సంక్షేమం అనే భావాన్ని ప్రతిబింబిస్తుంది. కేంద్ర పరిపాలన భారీ కేంద్రంగా ఉన్న కార్యాలయ సంక్షేపం ఇప్పుడు కర్తవ్య భవన్?గా పిలుస్తున్నారు. ఇది ప్రజా సేవ ఒక బాధ్యత అని తెలియజేసే రూపకల్పనతో తయారైంది.

### వ్యవస్థ మార్పుకు ప్రతీక

"పేర్ల మార్పుకు అర్థం కేవలం పదాల మార్పు మాత్రమే కాదు. ఇది మన మనస్తత్వం మారుతున్న సంకేతం. ప్రజల ముందు బాధ్యతను ఉంచేలా పరిపాలన కొత్త భాష మాట్లాడుతోంది. సేవ, కర్తవ్యం, పౌరుడు అనే భావాలు ఇప్పుడు ప్రధానమైనవి. దేశ ప్రజలకు సేవ చేయడం ప్రభుత్వానికి ప్రధాన కర్తవ్యం అని ప్రతీ నిర్ణయం చెప్పేలా, కొత్త పేర్లు ఒక విధంగా స్ఫూర్తి కేంద్రాలుగా మారుతున్నాయి" అని అధికారులు చెప్పారు.



### తెలంగాణ రాజ్?భవన్ మార్పు

మరోవైపు, తెలంగాణ రాజ్‌భవన్ పేరు మారుస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. రాజ్‌భవన్‌ను లోక్‌భవన్?గా మార్చింది. గవర్నర్ల అధికారిక నివాసాలకు పేరు మార్చాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించిన నేపథ్యంలో తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# త్వరలో ఏర్పాటు.. సీఎం చంద్రబాబు కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

పంపిణీలో వ్యయం తగ్గింపుపై అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యరూపం దాల్చాలి. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి' అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.



### వైసీపీపై విమర్శలు..

సమీక్షలో సీఎం చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వం చేసిన పనులపై ఆయన మాట్లాడారు. 'అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించకుండానే ప్రజా ధనాన్ని కంపెనీలకు చెల్లించింది' అని విమర్శించారు.

### నిధులు విడుదల..

కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీలో అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.7.92 కోట్ల అదనపు నిధులు విడుదలకు ప్రభుత్వం పరిపాలనా పరమైన ఉత్తర్వులు జారీ చేసింది. రాయలసీమ యూనివర్సిటీలో భవన నిర్మాణాల చెల్లింపులకు నిధులు వెచ్చించాలని సూచించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉన్నత విద్యాశాఖను ప్రభుత్వం ఆదేశించింది.

# కర్ణాటక పీఠం 'మార్పు' సంకేతాలు..

కర్ణాటక అధికార పీఠం సమరానికి తెరపడే సమయం ఆసన్నమైంది. సందిగ్ధతను తొలగించేందుకు బెంగళూరు, ఢిల్లీల్లో వేదికలు సిద్ధమైనట్లే. ఈ పరిస్థితి 'చేయి'దాటి పోకూడదనే అధిష్టానం రాష్ట్ర పరిస్థితులను దగ్గరుండి సమీక్షించగా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యద ర్శులు రణదీప్ సింగ్ సుర్జేవాలా, కేసీ వేణుగోపాల్ తదితరులు పరిస్థితులను చక్కబెట్టేందుకు పూనుకున్నారు. రాష్ట్రంలో విధానసభ సమావేశాలు ప్రారంభం కానుండటంతో ఆ లోగా కర్ణాటక రాజకీయ సంక్లిష్టతను నివారించాలని అధిష్టానం తీర్మానించింది.

మన గ్రామాభివృద్ధి.. మన చేతుల్లోనే!

సిద్ధరామయ్య వైపే అధిష్టానం మొగ్గు

2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన నాటి నుంచే తనకు డీకే శివకుమార్ మధ్య సీఎం పదవి పోటీ రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చనీయాంశంగా మారింది. అధిష్టా నం తీసుకున్న నిర్ణయం.. సిద్ధరామయ్యకు ముఖ్యమంత్రి పదవి, శివకుమార్‌కు ఉప ముఖ్యమంత్రి, కేపీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టి తాత్కాలిక శాంతి ఒప్పందంకింద పరిష్కరించినా, అది శాశ్వత పరిష్కారం కాలేదు. ఇప్పుడు ఆ సమీకరణం మళ్లీ రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది.. పార్టీ అంతర్గత వర్గాల ప్రకారం, శివకుమార్‌ను త్వరలోనే సీఎం పదవికి తీసుకురావచ్చన్న ఊహాగానాలు వేగంగా వ్యాపి స్తున్నాయి. మరోవైపు, సిద్ధరామయ్య మాత్రం పూర్తి ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేయాలని హైకమాండ్‌ను కోరుతున్నట్లు తెలుస్తోంది. తదుపరి ఎన్నికల్లో శివకుమార్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించే ఫార్ములాను కూడా ఆయన ప్రతిపాదించినట్టు సమాచారం.



పిల్లల ప్రాణాలకంటే.. మార్కులే ముఖ్యమా?

ముఖ్యమంత్రి పదవికి డీకే అర్హుడే..

కర్ణాటక కాంగ్రెస్ ఇప్పుడు ఇద్దరు శక్తివంతమైన నేతల మధ్య ముఖ్య అనిశ్చితి దశలో నిలబడి ఉంది. సిద్ధరామయ్యకు ఉన్న పరిపాలనా అనుభవం, సామాజిక సమీకరణలపై ప్రభావం బలంగా ఉండగా, శివకుమార్‌కు ఉన్న నిర్వహణా దృఢత్వం, సంక్షోభ సమయాల్లో పార్టీని నిలబెట్టిన తీరు ఆయనను సీఎంగా అర్హుడిగా నిలబెడుతున్నాయి. రాబోయే నెలలు కర్ణాటక కాంగ్రెస్‌కు రాజకీయంగా అత్యంత సున్నితమైనవి. సీఎం కుర్చీపై ఎవరి ఆధిపత్యం బలపడుతుంది అధిష్టానం మరో వ్యూహాన్ని తెరమీదకు తీసుకుని రాబోతోందా? మరో సమీకరణం ఆలోచిస్తుందా? లేక 2023 ఒప్పందమే కొనసాగు తుందా? ఈ ప్రశ్నలకు సమాధానం రాబోయే పరిణామాలపై ఆధారపడి ఉంది.

అమరావతిలో ఆర్థిక విప్లవం ప్రారంభం.. ఒకే రోజు 15 బ్యాంకుల శంకుస్థాపన

ప్రభుత్వంలో అస్థిరత్వం ప్రమాద సంకేతం..

ఇక్కడ కూడా నాయకత్వ మార్పులు జరుగుతున్నాయన్న చిత్రం బయటకు వెళితే, జాతీయస్థాయిలో 'కాంగ్రెస్‌లో స్థిరత్వం లేదు' అనే భావన బలపడుతుంది. 2029 ఎన్నికలకు ఇది కాంగ్రెస్‌కి ప్రారంభ నష్టమే అవుతుంది. డీకే శివకుమార్ సీఎం కావచ్చన్న చర్చలో మరో కీలక అంశం ఆయనపై ఉన్న గత ఐటీ, ఈడీ, సీబీఐ కేసులు.. ఇవి బీజేపీ చేతిలో ఎప్పుడైనా తిరిగి ప్రయోగించగల రాజకీయ ఆయుధాలు. ఈ సమీకరణ దెబ్బతింటే కర్ణాటక మాత్రమే కాదు, మొత్తం దక్షిణాదిలో పార్టీకి ప్రతికూల ప్రభావం కనిపించవచ్చు.

డిజిటల్ మాయలో బాల్యం..

కాంగ్రెస్ వేసే ప్రతి అడుగూ కీలకమే

రాజకీయాలు కేవలం గణితం కాదు. భావాలు, నమ్మకం, స్థిరత్వం అన్నీ కలిసిన వ్యవస్థ. ఓటములు వచ్చినప్పుడు ప్రజలు మార్పుల కన్నా, స్థిర నాయకత్వాన్నే కోరుకుంటారు. కర్ణాటకలో సీఎం మార్పు ఆ చిత్రాన్ని ఇవ్వకపోవచ్చు.. కానీ కొత్త రిస్కులను మాత్రం తెస్తుంది. 2029 ఎన్నికల దిశగా పార్టీ తీసుకునే ప్రతి అడుగు ఇప్పుడు మరింత కీలకంగా మారింది. పట్టువీడని సిద్ధు, శివకుమార్ ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా వారి మద్దతు దారుల్లో అసంతృప్తి పెల్లుబుకే ప్రమాదం లేకపోలేదు. అధిష్టాన నిర్ణయం ఏమాత్రం సమతౌల్యాన్ని కోల్పోయినా పార్టీలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటాయి. తాత్కాలిక పరిష్కారం ప్రస్తుతానికి గట్టెక్కించినా మళ్లీ మళ్లీ సమస్య రేగుతుందని అధిష్టానం గ్రహించడం అవశ్యం.

అక్షర విజేత



# గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తాం

గ్రామంలో సిసి రోడ్లు వేయిస్తాం

గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తాం

పులుసు మామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కేశవపల్లి ఐశ్వర్య రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని పులుసు మామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కేశవపల్లి ఐశ్వర్య రెడ్డి అన్నారు. మంగళవారం పులుసు మామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కేశవపల్లి ఐశ్వర్య రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే సీసీ రోడ్లు వేయిస్తానని, గ్రామంలో అండర్ డ్రైనేజీ చేస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, అర్హులకు పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు ఇప్పిస్తానని, గ్రామంలో క్వాలిటీ విద్య అందే విధంగా చూస్తానని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు సాధించుటకు ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి క్రైమ్ రేట్ లేకుండా చూస్తానని, మహిళలకు అండగా ఉంటానని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేస్తాం

అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉంటా

సిద్దులూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆలంపల్లి సుధాకర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తానని సిద్దులూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆలంపల్లి సుధాకర్ అన్నారు. గ్రామ ప్రజలకు ఏ సమస్యలు వచ్చిన మానవతా దృక్పథంతో ఆలోచించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. మంగళ వారం ఆలంపల్లి సుధాకర్ వికారాబాద్ మండల పరిధిలోగల సిద్దులూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణం, సైడ్ డ్రైనేజీలు, వీధి లైట్లు, తాగునీరు వంటి వసతులు కల్పిస్తానని స్పష్టం చేశారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారిలో ఒకరిగా మసులుకుంటానని చెప్పారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు అందిస్తానని అన్నారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్డు సౌకర్యం కల్పిస్తానని, పాఠశాలలో మౌలికవస్తులను కల్పిస్తానని అన్నారు. సిద్ధులూర్ గ్రామానికి ఆర్టిసి బస్సు వచ్చే విధంగా చూస్తానని, మహిళలు ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణం చేసే విధంగా చూస్తానని అన్నారు.

# కరెంట్ షాక్ తో యువకుని మృతికి కారకుడైనా విద్యుత్ శాఖ లైన్ మెన్ కు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** 2020 సంవత్సరంలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైలార్ దేవరం పల్లి గ్రామంలో విద్యుత్ శాఖలో పనిచేసే లైన్‌మెన్ అబ్దుల్ జలీల్ ఎల్‌సి తీసుకోకుండా నిర్లక్ష్యం తో కుషా రెడ్డి అనే యువకుడిని కరెంట్ పోల్‌పైకి ఎక్కించి, షాక్ తో అతని మృతికి కారణమయ్యాడు. ఇట్టి కేసులో వాదోపవాదనలు విన్న వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి నిందితునికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 25,000 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు.జరిమానా చెల్లించడంలో విఫలమైతే, నిందితుడు అదనంగా ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందనీ, ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సుధాకర్ రెడ్డి, మొదటి ధర్యాప్తు అధికారి అప్పటి వికారాబాద్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, రెండవ ఐఓ అప్పటి వికారాబాద్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ప్రస్తుత ఇన్‌స్పెక్టర్ బి. భీమ్ కుమార్, బ్రీఫింగ్ అధికారులు ఎస్. శ్రీనివాస్, ఎస్.ఐ., సత్యనారాయణ, ఎస్.ఐ., సి డి ఓ ఎల్. నరేందర్, ఏ.ఎస్.ఐ., లైసనింగ్ అధికారులు ఎస్. శ్రీనివాస్, ఎస్.ఐ.చంద్ర శేఖర్, ఏ.ఎస్.ఐ., లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# సమస్యలను పరిష్కరించడమే ప్రథమ లక్ష్యం

అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాను

ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి

ప్రతి కుటుంబానికి అండగా ఉంటాను

పీరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బావనోల్ల గురువారెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామం అభివృద్ధి చెందడానికి అహర్నిశలు కృషి చేస్తానని పీరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బావనోల్ల గురువారెడ్డి అన్నారు. గ్రామ ప్రజలతో ఎల్లప్పుడు అవినాభావ సంబంధం కలిగి ఉంటానని స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని పీరంపల్లి గ్రామానికి చెందిన బావనోల్ల గురువారెడ్డి సిద్దులూరు క్లస్టర్లో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. పార్టీలకు అతీతంగా సహాయం కోరి వచ్చిన కుటుంబ సభ్యులకు నా శాయశక్తులా సహాయ సహకారం అందజేస్తానని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు ఏ ఇబ్బంది ఎదురైనా నా దృష్టికి తెచ్చినట్లయితే వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. కుటుంబంలో నన్ను ఒకరిగా భావించేటట్లు మసలుకుంటానని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామంలోని సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని భీమా వ్యక్తం చేశారు. నామినేషన్ వేసిన వారిలో సాయి నందన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పోలీస్ అధికారులు అన్నీ శాఖలతో కలసి సమన్వయంతో పనిచేయాలి









జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో జరగనున్న పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మోమిన్‌పేట్, నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ల ఆవరణలను, స్టేషన్‌లోని రికార్డులను, రిసెప్షన్, వివిధ విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోమిన్‌పేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని, ఎంపిడిఓ కార్యాలయంలోని డిఆర్‌సి కేంద్రాన్ని సందర్శించి అక్కడి బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. తదనంతరం నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, ఆ పరిధిలోని ఏక్ మామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని కూడా సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ,జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా తమకు కేటాయించిన పోలింగ్ లొకేషన్ల భౌగోళిక పరిస్థితులు, గత ఎన్నికల చరిత్ర, అక్కడ ఉన్న సున్నితమైన అంశాల గురించి ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, టీమ్ వర్క్ తో పని చేయాలని, ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు.

# గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ పూర్తి చేస్తాం

గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తాం

సిద్దులూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బేగరీ అనంతయ్య




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని సిద్ధలూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బేగరీ అనంతయ్య అన్నారు. మంగళవారం సిద్ధలూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బేగరీ అనంతయ్య నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే సీసీ రోడ్లు వేయిస్తానని, గ్రామంలో అండర్ డ్రైనేజీ చేస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, అర్హులకు పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు ఇప్పిస్తానని, గ్రామంలో ఉన్న పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని, ప్రతి ఒక్క వర్గానికి కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు సాధించుటకు ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి క్రైమ్ రేట్ లేకుండా చూస్తానని, మహిళలకు అండగా ఉంటానని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తామని అన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి

ఫార్మేషన్ రోడ్లను నిర్మిస్తాను

అండర్ డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తాను


పీరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గురువర ప్రసాద్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని పీరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గురువరప్రసాద్ అన్నారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా ఫార్మేషన్ రోడ్లను నిర్మిస్తానని స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోగల పీరంపల్లి గ్రామానికి చెందిన గురు వరప్రసాద్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ ను సిద్ధలూరు క్లస్టర్లో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాత్రింబగళ్లు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులలో తాను ఒకరిగా మసులుకొని సమస్యలను పరిష్కరించడమే పరమావమాధిగా భావిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చిన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిరోజు ప్రతివార్డులో అవసరం మేరకు తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తానని వెల్లడించారు.

# ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలించుకోవాలి..

ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి



**అక్షర విజేత మరిపెడ :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మరిపెడ మండలంలో రేపటి నుండి మూడవ విడత నామినేషన్ లు స్వీకరణ ఉండటంతో నామినేషన్ లు స్వీకరించే రిటర్నింగ్ అధికారులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మరిపెడ ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల్లో ఎన్నికల నియమావళి ప్రకారమే ప్రతీ ఒక్కరు వ్యవహరించాలి అని అన్నారు.నామినేషన్ పత్రంలో ప్రతీ కాలమ్ ను నిశితంగా పరిశీలించాలని, పోటీ అభ్యర్థుల అర్హతలు సరిచూసుకోవాలని,నామినేషన్ పత్రంతో జత జేసిన పత్రాలను పరిశీలించాలని అన్నారు.స్క్రూటినీ సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.

# కాంగ్రెస్,బీజేపీ,సీపీఎం,జనసేన బలపర్చిన అభ్యర్థి శాలిగంజి పృథ్వీ , అధికారపార్టీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మద్దత్తుతో విజయ కేతనం ఎగురవేస్తాం



**అక్షరవిజేత,వలిగొండ :** వలిగొండ మండలం లోని గోపరాజుపల్లి గ్రామ సర్పంచ్ గా సీపీఎం,బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సాలిగంజి పృథ్వీ మరియు వార్డు సభ్యులు పెద్ద ఎత్తున బారి ర్యాలి తో నామినేసన్ వేయడం జరిగింది.ఈ సదర్బంగా పృథ్వీ మాట్లాడుతు సమాజసేవ, అబువృద్ధి లక్ష్యముగా పనిచేస్తనని , అందరికి అందుబాటులో ఉంటానని బారి మెజారిటీ తో గెలుస్తామని తెలియజేయడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు



**అక్షర విజేత,బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కజ్జర్ల గ్రామ టిఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఎల్మ నారాయణ రెడ్డి. వార్డ్ మెంబర్ గంట దేవిదాస్, టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కండువాకప్పిన మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కళ్యాణ%శీ% లక్ష్మి రాజేశ్వర్, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి,లు కమలాకర్. వెంకన్న యాదవ్,మాజీ సర్పంచ్, ఎం గణేష్,కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, పోశెట్టి, పూర్ణచేందర్, తిరుపతి, శ్రీకాంత్, నారాయణ, చిన్న భూమన్న, శారత, రవి, జీవన్, తిరుపతి, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ పట్టణ ప్రజలకు మూగజీవాల బెడద...!





**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణ ప్రజలకు మూగజీవాల బెడద పట్టుకుంది. ఓవైపు కోతులు మరోవైపు వీధి కుక్కలు నువ్వా నేనా అన్నట్టు ఉంటే వీటి మధ్య ప్రజలు భయాందోళన మధ్య జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. కోతులు, వీధి కుక్కలు పట్టణంలో ఏ కాలనీలో చూసినా గుంపులు గుంపులుగా దర్శనమిస్తూ ప్రజలపై దాడి చేస్తున్నాయి. దీంతో మహిళలు పిల్లలు బయటకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిన పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. కోతుల వల్ల ఇప్పటికే ఎంతోమంది గాయపడి ఒకరిద్దరు మరణించగా వీధి కుక్కలు సైతం అదే స్థాయిలో జనం మీదకి ఎగబడుతున్నాయి. కోతులు ఏమాత్రం ఆదమరిచి ఉన్న ఇంట్లోకి చొరబడి ఇంట్లో వారిపై దాడి చేస్తూ ఆహారపదార్థాలనుఎత్తుకెళుతున్నాయి. వీటి బాధ పడలేక ఇప్పటికే ఎంతో మంది పట్టణంలో తమ ఇండ్లకు జాలిలతో కూడుకున్న డోర్లను మార్చుకుంటున్నారు అంటే సమస్య తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక వీధి కుక్కలు ఎక్కడ చూసినా గుంపులుగా దర్శనమిస్తుండటంతో రోడ్డు పై వెళ్లాలంటే ప్రాణాలరచేతిన పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. సంవత్సరం కిందట మున్సిపల్ అధికారులు కోతులను పడతామని ఎంతో ఆర్భాటంగా చేపట్టినా కనీసం ఒక వెయ్యి కోతులను కూడా తరలించలేకపోయారు. ఇక వీధి కుక్కల సంగతి అంతే. కుక్క కరిస్తే రెబిస్ వ్యాధి వస్తుంది కానీ కోతి కరిస్తే 13 రకాల వైరస్ లు సంక్రమిస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు. కాబట్టి ఇకనైనా సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించి వీటిని అరికట్టి ప్రజలను కాపాడాలని నర్సాపూర్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక



**అక్షరవిజేత,వలిగొండ :** యాదాద్రి భువనగిరిజిల్లాలోని వలిగొండ మండలంలో సోమవారం పలువురు యువకులు మరియు ఉస్మానియా యువనేత రుద్రపల్లి నరేష్ పార్టీ లకు అతితమ్యంగా చేరడం జరిగింది ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతు గత ప్రభుత్వం ఎన్నో అవాంతర సృష్టించి యువతకు ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల పథకాలు రూపొందించి ఒకటోకటి గా నేర్చుకుంటూ అభివృద్ధి పథంలో మేము కూడా పార్టీ తో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలియజేస్తూ రాబోయె ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ ని బారి మెజారిటీ తో గెలిపించుకుందామన్నారు.

# భగవద్గీతా శ్లోకాలతో మార్మోగిన చేవెళ్ల ఘనంగా గీతా జయంతి మహోత్సవం



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీలో గీతా జయంతి హిందూ పవిత్ర గ్రంథం భగవద్గీత పుట్టినరోజు పర్వదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గీతయజ్ఞం నిర్వహించారు. గ్రామ హనుమాన్ దేవాలయ కమిటీ.విశ్వహిందూ పరిషత్, చేవెళ్ల గ్రామ గీతావాణి , మాతృశక్తి , సేవికా సమితి సభ్యులు సామూహిక భగవద్గీతా పారాయణం చేశారు. గీతావాణి కమిటీ సభ్యులు మహిళా మణులు ఏకరూప దుస్తులు ధరించి 18 అధ్యాయాల భగవద్గీత శ్లోకాలను పటించారు. కన్న పంతులు శ్రీపాద పంతులు ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్చారణలతో గీతా యజ్ఞము, హోమం నిర్వహించారు. హరే రామ హరే రామ రామ రామ.హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే , శ్రీ రామ జయ రామ నామ సంకీర్తనలతో చేవెళ్ల గ్రామం మార్మోగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్తు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చేగురి భోజీరెడ్డి , వక్త పాటి కమాల్ రెడ్డి మాట్లాడుతూ గీత సాక్షాత్తు శ్రీ కృష్ణ భగవానుని చేత పలకబడిందన్నారు. కురుక్షేత్ర యుద్ధ సందర్భంలో భగవానుడు అర్జునుడికి గీతోపదేశం చేశాడన్నారు. భగవద్గీత పరమ ప్రామాణికమైన మానవ సమాజానికి దివ్యమార్గం చూపే పవిత్ర గ్రంథమన్నారు. పరమ పావనమైన గీత భగవానుని నోట వెలువడిన పుణ్య దినమైన మార్గశిర శుద్ధ ఏకాదశి రోజునే భగవద్గీత పుట్టినరోజుగా.గీతా జయంతి, గీతా యజ్ఞము చేసుకుంటున్నామన్నారు. ఈ రోజున ఆ పవిత్ర గ్రంథాన్ని సృజించినా పుణ్యం వస్తుందన్నారు. నిత్యం గీతా పఠనం ప్రభావాన్ని వర్ణించనలవి గాదన్నారు. మానవాళికి సర్వ సమస్యలకు పరిష్కారం చూపించే జగద్గురువు భగవద్గీత అనీ కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కృష్ణ భగవానుడి నామ సంకీర్తనలతో తన్మయత్వం పొందారు.

# గ్రామాల్లో వర్గవిభేదాలు సృష్టించకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**మద్యం, డబ్బులు పంపిణీ చేస్తే సమాచారం ఇవ్వండి**

**గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు**

**మెదక్ ఎస్పీ డివి శ్రీనివాస్ రావు**









**అక్షరవిజేత,పాపన్నపేట :** గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని అనంతుని కొత్తపల్లి లోని అనంత పద్మనాభ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థలు గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన శాబాద్ తాండ, సిఎం తాండ, ఎల్లుపేట్, ఎల్లుగొండ, కొత్తపల్లి, అబ్లపూర్,అన్నారం గ్రామాలకు చెందిన ప్రజలకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి ఎస్ పి శ్రీనివాస్ రావు హాజరై మాట్లాడుతూ ఎన్నికలలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియ కోడ్ ను ఉల్లంఘించిన, అధికారుల విధులకు ఆటంకాలు కలిగించిన చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి విభేదాలు, వర్గపోరు సృష్టించకుండా కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును ప్రశాంతంగా, స్వేచ్ఛగావినియోగించుకోవాలని సూచించారు.గత ఎన్నికల్లో గొడవలకు కారణమైన వారిని ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరిగి ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అభ్యర్థులు మద్యం, డబ్బులు,ప్రోత్సకాలతో ఓటర్లను మభ్యపెడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎన్నికల లో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా చూడాలని. ఎన్నికల సమయంలో కేసులు నమోదు కావడం మూలంగా భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కునువినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రజలు ఇరు పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని, అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉందని ఎస్పీ హెచ్చరించారు. యువత అనవసర గొడవలకు వెళ్లి కేసుల్లో ఇరుక్కోకూడదని, ఒక కేసు నమోదైనా భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు రావని సూచించారు. ఓటు వేసేటప్పుడు ప్రతి ఓటరు క్యూ లైన్ను కచ్చితంగా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, రూరల్ సీఐ జార్జ్, ఎస్సై సీఐ సందీప్ రెడ్డి, సిసిఎస్ సీఐ రాజశేఖర్ రెడ్డి, స్థానిక ఎస్ఐ సార శ్రీనివాస్ గౌడ్ వివిధ గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగేందుకు సహకరించాలి: బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**





**అక్షర విజేత బెల్లంపల్లి :** సార్వత్రిక సాధారణ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు పోలీసు విభాగానికి సహకరించాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. మంగళవారం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన తాండూర్, అచలాపూర్ కేంద్రాలను ఏసిపి పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరు అతిక్రమించినా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ తెలిపారు. సామాజిక వేదికల్లో రెచ్చగొట్టే వీడియోలు, సందేశాలు పెట్టరాదని, అలాంటి విషయాలు గుర్తించిన వెంటనే సంబంధిత గ్రూపు నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించకూడదని, స్వేచ్ఛాయుతంగా ప్రతీ ఓటరు ఓటు వేయే వాతావరణం కల్పించబడుతుందని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాతం వంద పోలింగ్కు ప్రజలన్నీ సహకరించాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య, స్థానిక ఎస్సై కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతిగని గనిలో ఏఐటీయూసీ పరిశీలన

**అక్షర విజేత బెల్లంపల్లి :** శాంతిగని గనిలో ఇరవై ఐదు రోజులుగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయిన నేపథ్యంలో, ఏఐటీయూసీ బెల్లంపల్లి శాఖ కార్యదర్శి దాగం మల్లేష్ నాయకత్వంలో గనిలో లోతుగా పరిశీలన నిర్వహించారు. ఉత్పత్తి నిలిచిపోవడానికి కారణాలు, గని భద్రతా పరిస్థితులు, ఉత్పత్తి స్థితిని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. బొగ్గు ఉత్పత్తిని త్వరగా పునఃప్రారంభించేలా కార్మికులు, అధికారులకు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో శాంతిగని గని ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతి, బెల్లంపల్లి శాఖ ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి, కాశీపేట రెండవ గని కార్యదర్శి శ్రీనివాస్, శాఖ నిర్వహణ కార్యదర్శి మంతెన రమేష్, వర్క్మెన్ పరిశీలకుడు పొట్ల రాయలింగు, గని కమిటీ సభ్యుడు దాడి రమేష్ పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లు, రైతు సమస్యలపై మండిపడ్డ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్







**ఖమ్మం జిల్లాలో నాలుగు సార్లు ముఖ్యమంత్రి పర్యటనకు ఖర్చయినంత డబ్బు కూడా ఖమ్మం జిల్లా అభివృద్ధి కి కేటాయించలేదు.**

**ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం.**

**బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి.**

**బీసీలకు న్యాయం చేసినట్లు గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కేవలం 9% సీట్లు కేటాయించటం సిగ్గుచేటు**

**అక్షర విజేత వైరా :** వైరా పర్యటనలో భాగంగా ఈరోజు వైరా మండలంలోని కే.జీ. సిరిపురం గ్రామంలో కామినేని శ్రీనివాస్ నివాసంలో విలేకరుల సమావేశం మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా జరగాలని, అయితే అధికార కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోందని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల్లో విజయం కోసం అధికార పార్టీ ప్రతిపక్ష నాయకులపై ఒత్తిడి తీసుకురావడం, నామినేషన్లు విత్డ్రా చేయాలని బెదిరించడం వంటివి గతంలో ఎన్నడూ జరగలేదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బలం లేని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేసి పార్టీ మార్పించడం దౌర్భాగ్యమన్నారు. నేలకొండపల్లి మండలం, శంకరగిరి తండాలో గిరిజన రైతు వీరన్న ఆత్మహత్య చేసుకోవడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, దీనిని "ప్రభుత్వ హత్య"గాఅభివర్ణించారు. రుణమాఫీ పూర్తిగా జరగకపోవడం, కౌలు రైతులకు ప్రభుత్వ భరోసా లేకపోవడం వంటి కారణాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, దీనికి జిల్లా మంత్రులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పత్తికి కనీస మద్దతు ధరలేక, మార్కెట్లపై ప్రభుత్వానికి నియంత్రణ లేకపోవడం రైతులు కష్టపడి పండించిన పత్తిని కారు చౌకగా అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ నైజాన్ని, మోసాలను ప్రజలందరూ అర్థం చేసుకుని, బీసీలను, రైతులను, మహిళలను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని మీడియా సమావేశం ద్వారా జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల రవి, వనమా విశ్వేశ్వరరావు, శెట్టిపల్లి శ్రీనివాస్, బొడ్డు రామకృష్ణ, మాదినేని ప్రసాద్, వాజినేపల్లి చక్రవర్తి, బొడ్డు నాగ ప్రతాప్, దమ్మలపాటి బసవయ్య, నారపోగు కృష్ణార్జునరావు, పరుచూరి రామారావు, బొడ్డు రంగా, అయినాల కనకరత్నం, నారపోగు అయోధ్య రామయ్య, పుచ్చకాయల బాబు, ఆదిబండ్ల శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబటి సావిత్రమ్మ పార్థివ దేహానికి నివాళ్లు అర్పించిన భూక్యా సురేష్ నాయక్



**అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ :-** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని ఎదులాపురం 32 వ వార్డు కి చెందిన అంబటి నర్సయ్య భార్య అంబటి సావిత్రమ్మ నిన్న రాత్రి గుండెపోటు తో అకాల మరణం చెందారు. అట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకొని వారి స్వగృహం ఎదులాపురం నందు మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారి ఆత్మ కి శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థించారు. అలాగే వారి కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వెళలా అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ నాయకులు కేసిరెడ్డి.సురేష్ రెడ్డి,మేళ్లచెరువు.సురేష్ భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

**ఫార్మేషన్ రోడ్లను నిర్మిస్తాం**

**ఎస్సీ సామాజిక అభ్యున్నతికి కృషి చేస్తా**

**పాతూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి దొడ్ల శ్రీనాథ్ రెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :**రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులను చేపడతామని పాతూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దొడ్ల శ్రీనాథ్ రెడ్డి అన్నారు. ఎస్సీ సామాజికవర్గం అభ్యున్నతికి నా శాయశక్తుల తోడ్పడుతానని స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోగల పాతూర్ గ్రామానికి చెందిన దొడ్ల శ్రీనాథ్ రెడ్డి పులుసు మామిడి క్లస్టర్లో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచ్ అభ్యర్థి దొడ్ల శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసేందుకు రాత్రి పగలు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఎస్సీ సామాజిక వర్గం అభివృద్ధికి ఆర్థికంగా తోడ్పడేందుకు కృషి చేస్తానని తెలిపారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడకుండా ఫార్మేషన్ రోడ్లను నిర్మిస్తానని వెల్లడించారు. గ్రామ యువత స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు నా మనసా వాచ కృషి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆశ డే కార్యక్రమం

**ఆశలకు యూనిఫాం చీరలు పంపిణీ చేసిన మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక**





**అక్షర విజేత పెబ్బేర్ :** పి హెచ్ సి/ పెబ్బేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశ నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల సమీక్ష సమావేశంలో హెచ్ఐవి ఎయిడ్స్ గురించి ఆశలకు మరియు ఏఎన్ఎం లకు పూర్తిగా అవగాహన కల్పిస్తూ వాటి వలన కలిగే అనర్థాలను అవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం జరిగినది మరియు మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక ఆధ్వర్యంలో ఆశలకు యూనిఫాం చీరలు పంపిణీ చేయడం జరిగింది అలాగే మండలంలోని ప్రతి గర్భిణీ స్త్రీ ని పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న102 వెహికల్ ఉపయోగించుకోవాలని ఆశా కార్యాలకర్తలకు వనపర్తి జిల్లా 102, 108 జిల్లా కోఆర్డినేటర్ మహెబూబ్ సార్ తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలో పి హెచ్ ఎన్ లీలమ్మ,హెల్త్ సూపర్వైజర్ స్వరూప రాణి, పార్వతి,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య ఆశా నోడల్ శివకుమారి, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్,స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, ఫార్మసీ ఆఫీసర్ కుమారి, ఏ ఎన్ ఎంలు, ఆశ కార్యకర్త లు మరియు 108, 102 సిబ్బంది పాల్గొన్నారు

# భవిష్యత్తు హిందూ ధర్మం యొక్క ఆణిముత్యం

**రాష్ట్రస్థాయిలో గ్రాఫిక్స్ భగవద్గీత పోటీల్లో ద్వితీయ స్థానం**

**జిల్లాలో ప్రథమ స్థానం**

**గాజుల కార్తికేయకు**

**తాండూర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో**

**చిరు సన్మానం**





**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని శ్రీ కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న గాజుల పవన్ కుమార్, కుమారుడు గాజుల కార్తికేయ భవిష్యత్తు హిందూ ధర్మం యొక్క ఆణిముత్యం రాష్ట్ర గ్రాఫిక్స్ భగవద్గీత పోటీల్లో రాష్ట్రంలో రెండవ స్థానానికి జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన సంగతి తెలిసి తాండూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో సోమవారం కార్తికేయకు చిరు సన్మానం చేసి భవిష్యత్తు హిందూ ధర్మం యొక్క ఆణిముత్యం అది కూడా గీతా జయంతి శుభ సందర్భంగా సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉంది తల్లిదండ్రులకు స్కూలుకి తాండూరు పట్టణానికి గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో ప్రధానోపాధ్యాయుడు కరస్పాండెంట్ ప్రశాంత్ సతీష్ పట్టణ ఉపాధ్యక్షులు దోమకృష్ణ ప్రహ్లాద్ జాదవ్ ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్ శివాజీ ఠాకూర్ స్కూల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# రోడ్డు వెడల్పు బాధితుల ఆవేదన కూల్చివేతలు తక్షణం ఆపాలని డిమాండ్

**సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతి పత్రం**



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు వెడల్పు పేరుతో పలు ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు మార్కింగ్లు వేసి దుకాణాలు, ఇండ్లను కూల్చివేయడం వల్ల చిన్నచిన్న వ్యాపారులు, తోపుడు బండ్లు పెట్టుకునేవారు, పూలు కూరగాయలు అమ్ముకునేవారు, టిఫిన్ టీ హోటళ్లు, చికెన్ చేపల వ్యాపారులు వేలాది మంది జీవనోపాధి కోల్పోయి దిక్కులేని స్థితికి చేరుకున్నారు.భూ సేకరణ చట్టం2013 నిబంధనలు పట్టించుకోకుండా దౌర్జన్యంగా కూల్చివేతలు చేస్తున్నారని బాధితులు సబ్ కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చారు. గతంలో కూడా ఇలాంటి చర్యల వల్ల ప్రజలు వలసలు వెళ్లినట్టు గుర్తు చేస్తూ, మళ్లీ అదే పరిస్థితి రాకూడదని కోరారు.పోరాట కమిటీ డిమాండ్లు కూల్చివేతలు, బెదిరింపులు తక్షణం ఆపాలి. పట్టణ మాస్టర్ ప్లాన్ బహిర్గతం చేయాలి. అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. నష్టపోయిన వారికి భూ సేకరణ చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం, పునరావాసం ఇవ్వాలి. అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలి.ఈ కార్యక్రమంలో సంకే రవి జిల్లా కార్యదర్శి, చల్లూరి దేవదాస్ కన్వీనర్తో పాటు పోరాట కమిటీ నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి చేరిక!




**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని శివయ్య గూడెం తాండ గ్రామపంచాయతీ పరిధిలోని లచ్చిరెడ్డిగూడెం తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల రాజు, కోలా హనుమంత్, కోలా చందర్, కోలా దుద్యా, కోల సుందర్, గ్రామ అధ్యక్షులు ఉప్పరిశ్రీకాంత్ ఆధ్వర్యంలో, శివంపేట మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ఎస్ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలా బద్దు నాయక్,ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్, కోల భాస్కర్, కోల హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్య ప్రభు ఆలయంలో దత్త జయంతి వేడుకలు..







**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేటలోని శ్రీ మాణిక్య ప్రభు దేవాలయం ఆధ్వర్యంలో ఈ నెల డిసెంబర్ 4, 5 తేదీల్లో దత్త జయంతి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయ భజన మండలి సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభం కానున్నాయి.వేడుకల సందర్భంగా ఉదయం 6 గంటలకు అభిషేకాలు, అనంతరం ఉదయం 9 గంటలకు హవనము (యజ్ఞం), భక్తులకు తీర్థప్రసాద వితరణ, అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. సాయంత్రం 6 గంటలకు పేట గ్రామ పురవీధుల్లో దత్తాత్రేయ స్వామివారి పల్లకి సేవ, ఆలయ ప్రాంగణంలో దీపారాధన, రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డిసెంబర్ 5న మధ్యాహ్నం 12 గంటలకు దాతల సహకారంతో అన్నదాన ప్రసాద వితరణ చేపట్టనున్నారు. గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు, యువత అందరినీ ఈ మహోత్సవంలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ ఆహ్వానించింది.

# అనారోగ్యానికి గురైన అన్నకు ఆర్థిక చేయూతనిచ్చిన బాణాలు



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం 46 వ డివిజన్ లో నివాసముంటున్న సింగరాజు ఉపేందర్ అనారోగ్య పరిస్థితికి చలించిపోయిన సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ అనిత దంపతులు 5,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యానికి గురైన విషయాన్ని కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకుని పరామర్శించి వద్దామని వెళ్లగా తన ఆరోగ్య పరిస్థితి ఏ మాత్రం బాగోలేని విషయాన్ని గుర్తించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారం తో యువ నాయకుడు తుమ్మల యుగంధర్ పర్యవేక్షణలో హైదరాబాద్, ఖమ్మం లలో ఉన్న ప్రసిద్ధ హాస్పిటల్ లలో చికిత్స చేయించినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోగా ఇక జీవిత కాలం మందులతోనే గడపాల్సిన పరిస్థితి ఉందని వైద్యులు నిర్ధారించగా, నెల నెల మందులు కొనే స్తోమత కూడా లేని విషయాన్ని గమనించి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అన్నారు. యాదృచ్ఛికంగా ఈ రోజు మా బాబు తరుణ్ పుట్టినరోజు కావడం ప్రతి పుట్టిన రోజు నాడు సేవా కార్యక్రమాలు చేయడం మాకు పరిపాటి అని కాకతాళీయంగా ఈ రోజు ఉపేందర్ అన్నకు సహాయం చేసినా ప్రతి నెలా వారీ మందులకు అయ్యే ఖర్చు ను సమకూర్చి వారిని ఆదుకుంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో వారి వెంట కురుమ సంఘం అధ్యక్షుడు దేవర వెంకన్న, మరాఠీ బీరేశ్, కిక్కిరేణి వెంకటేశ్వర్లు, మేకల అశోక్,వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేస్తాం**

**అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉంటా**

**బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముడావత్ లక్ష్మణ్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తానని బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముడావత్ లక్ష్మణ్ అన్నారు. గ్రామ ప్రజలకు ఏ సమస్యలు వచ్చిన మానవతా దృక్పథంతో ఆలోచించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. మంగళ వారం ముడావత్ లక్ష్మణ్ వికారాబాద్ మండల పరిధిలోగల బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణం, సైడ్ డ్రైనేజీలు, వీధి లైట్లు, తాగునీరు వంటి వసతులు కల్పిస్తానని స్పష్టం చేశారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారిలో ఒకరిగా మసులుకుంటానని చెప్పారు.

# 'సర్' అనేది : ప్రజాస్వామ్య హత్యకు ఓటర్ చోరీ సాధనం?



పరకాల ప్రభాకర్ గారి మాటల్లోని కటువైన వాస్తవాలు భారతీయ ప్రజాస్వామ్యానికి ఇప్పుడు ఎదురైన ప్రమాదకరమైన మలుపును సూచిస్తున్నాయి. సజాతీయ సమాజం నిర్మాణం అనే పేరుతో, ఓటర్ల జాబితాలను కృత్రిమంగా మార్చే సిటిజన్‌షిప్ సవరణ చట్టం (సిఎఎ) కింద వచ్చిన సజాతీయత, ఇమిగ్రేషన్ సర్టిఫికేట్ (సర్) ప్రక్రియ, నిజానికి ఓటరు జాబితా నుండి నిర్దిష్ట వర్గాల ప్రజల పేర్లను 'చట్టబద్ధంగా' తొలగించే పరికరంగా మారింది. ఇది రక్తపాతం లేని,"ప్రజాస్వామ్య సారాన్ని హరించే ఒక రాజకీయ మారణహోమం". ఈ ప్రక్రియను ప్రజలు బహిష్కరించాల్సిన అవశ్యకత ఉంది. కానీ, ఈ ప్రమాదకరమైన ఆటకు ఓటరు జాబితాలను నిర్వహించే సంస్థ, భారత ఎన్నికల సంఘం, తన స్వతంత్రతను కోల్పోయి, ప్రభుత్వ పక్షపాతానికి సాధనంగా మారిందనే ఆరోపణలు వినపడుతున్నాయి. ప్రస్తుత ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ రాజీవ్ కుమార్ పదవీకాలం ఈ ఆరోపణలకు కేంద్రంగా నిలిచింది. ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సిఈసి) నియామకం కోసం భారత సుప్రీంకోర్టు 2023లో ఇచ్చిన చరిత్రాత్మక తీర్పులో, సిఈసి, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం ప్రధానమంత్రి, లోక్సభా విపక నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) కలిసిన ఒక కమిటీ ద్వారా జరగాలని స్పష్టంగా సూచించింది. ఈ 'స్వతంత్ర సంస్థల నియామకాల్లో కార్యనిర్వాహక వర్గం యొక్క ఏకైకత్వాన్ని' నిరోధించేందుకు ఇది ఒక రక్షణగా చూపబడింది. కానీ, కేంద్ర ప్రభుత్వం, ఈ సుప్రీంకోర్టు సలహాను తొక్కిపెట్టి, "చీఫ్ ఎలక్షన్ కమిషనర్ మరియు ఇతర ఎలక్షన్ కమిషనర్లుల (నియామకం, సేవా పరిస్థితులు, పదవీ విరమణ వయస్సు) తో కలిపి చట్టం, 2023"ను పార్లమెంటులో బీజేపీ కి మెజారిటీ ఉంది కనుక, విపక్షాల విమర్శలను, సూచనలు పట్టించుకోకుండా,సరైన చర్చ లేకుండానే, ఏక పక్షంగా ప్యాస్ చేసింది. ఈ చట్టం ప్రకారం, నియామక కమిటీలో సిజెఐ సభ్యునిగా ఉండాల్సిందల్లా, ప్రధానమంత్రి నియమించే ఒక కేబినెట్ మంత్రి సభ్యునిగా మార్చారు. ఇలా, నియామక ప్రక్రియపై కార్యనిర్వాహక వర్గానికి పూర్తి నియంత్రణ లభించింది. ఈ చట్టపరమైన మార్పు వెంటనే, సిజెఐ సభ్యుడిగా లేని కొత్త కమిటీ శ్రీ రాజీవ్ కుమార్ ను ప్రధాన ఎన్నికల కమిషనర్ గా నియమించింది. ఇతను గతంలో యూనియన్ లా మంత్రిగా పనిచేసిన ఒక ఐఏఎస్ అధికారి. ఈ నియామకం నుండే అతనిపై వివాదాలు ప్రారంభమయ్యాయి. ప్రతిపక్ష నేతలు, మీడియా సంస్థలు మరియు సామాజిక శాస్త్రవేత్తలు, ఈ నియామకం ఎన్నికల సంఘం యొక్క స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తుందని, మరియు అధికార పక్షం అయిన బీజేపీకి అనుకూలంగా సంఘం పనిచేయడానికి ఇది మార్గం సుగమం చేస్తుందని ఆరోపించారు. ప్రతిపక్ష అధ్యక్షుడు శ్రీ రాహుల్ గాంధీ స్పష్టంగా, ఈ నియామకం 'సర్' వంటి ప్రక్రియల ద్వారా ఓటర్ల హక్కులను హరించే ప్రయత్నంలో భాగమని విమర్శించారు.

**ప్రధాన కమిషనర్ పై ఆరోపణలు:**
**సర్ ప్రక్రియతో మౌన సహకారం:**

సర్ ప్రక్రియ ద్వారా, ప్రధానంగా మైనారిటీ, పేద మరియు నిరక్షరాస్యుల ఓటర్ల జాబితాల్లో పేర్లు భారీ సంఖ్యలో తొలగించబడ్డాయనే విమర్శలు ఉన్నాయి. ఈ ప్రక్రియలో ఎన్నికల సంఘం ప్రతిఘటించకుండా, అధికారిక పరిశీలన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన జాబితాలను అంగీకరించడం జరిగిందని ఆరోపణ. ఇది ఓటర్ జాబితాలను రాజకీయంగా ఉద్దేశపూర్వకంగా మార్చే ప్రయత్నంగా చూడబడుతోంది.

**ఓటు చోరీకి అనుకూల వాతావరణం:**

'ఓటు చోరీ' అంటే, నిజ ఓటర్ల జాబితా నుండి పేర్లు తొలగించడం లేదా వారిని భయపెట్టడం ద్వారా, అసలు ఓటర్లు పోలింగ్ బూత్ కు రాకుండా చేసి, ఇతరులు వారి పేరుతో ఓటు వేయడం. ఉదాహరణకు, అసంఖ్యాక మైనారిటీలతో కూడిన నిర్దిష్ట ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల్లో వారి పేర్లు గణనీయంగా తగ్గుదల స్పష్టంగా కనిపిస్తుంది. సర్ జాబితాలో పేరు లేదనే భయంతో బహుళ ప్రమాణపత్రాలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై పడింది. ఇది ఓటింగ్ హక్కును పరోక్షంగా నిరోధించే పద్ధతి.

**ఎన్నికల తేదీల ప్రకటనలో వివాదం:**

2024 లోక్సభ ఎన్నికల తేదీలను ప్రకటించినప్పుడు, దీర్ఘకాలిక నియమాలను ఉల్లంఘించి, అధ్యక్ష పదవికి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు వాయిదా పడిందని ఆరోపణ వచ్చింది. ఇది, కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని పరిమితం చేయాలనే రాజకీయ లక్ష్యంతో జరిగిందని విమర్శకులు భావించారు.

**ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్లు (ఈవీఎంలు) మరియు వీవీప్యాట్ పట్ల నిష్పాక్షికత:**

ఎన్నికల సంఘం, ఈవీఎంలు దురుపయోగానికి గురికావు మరియు వాటిని 100 శాతం విశ్వసనీయంగా పరిగణించాలని నిరంతరం నొక్కిచెప్పడం, ప్రతిపక్ష పార్టీలు మరియు స్వతంత్ర విశ్లేషకులు చేస్తున్న ఆందోళనలను పూర్తిగా పట్టించుకోవడం లేదనే భావన రూపుదిద్దుకుంది.

**ఇవన్నీ,రాజ్యాంగన్ని ఉల్లంఘుస్తున్నాయి:**

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పై న్యాయ విచారణ లేని చట్టం. ప్రస్తుత చట్టం ప్రకారం, సిఈసిని పదవి నుండి తొలగించడానికి సంసద్లో ద్వితీయ అంచనా ప్రకారం చట్టం ఆమోదం అవసరం. ఇది కనిపించేంత బలమైన రక్షణ అయినప్పటికీ, నియామక ప్రక్రియ సంపూర్ణంగా కార్యనిర్వాహక వర్గం చేతుల్లోకి వచ్చినప్పుడు, ఈ 'తొలగింపు సవరణ' నిజమైన స్వతంత్రతకు హామీ కాదు. ఒకవేళ నియామకమే పక్షపాతంతో జరిగినట్లయితే, ఆ వ్యక్తి తొలగింపు కోసం చట్టబద్ధమైన విచారణను అడగడానికి అవకాశమే ఉండదు. ఇది రాజ్యాంగంలోని ప్రాథమిక నిర్మాణ సూత్రానికి విరుద్ధం. ఎందుకంటే ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలను రక్షించే స్వతంత్ర సంస్థలను స్థాపించే సూత్రాన్ని ఖండిస్తుంది. చివరిగా, ప్రకారం ప్రభాకర్ సూచించినట్లుగా, "సర్" మరియు ఎన్నికల సంఘం యొక్క స్వతంత్రతపై సందేహాలు, సమాజంలోని విభేదాలు, ప్రజల మధ్య ఏర్పడిన ఉదాసీనత వల్లనే వచ్చాయి. మణిపూర్ మంటలు, న్యాయవ్యవస్థపై దాడులు, అమాయకుల హత్యల వంటి సంఘటనలపై సామూహిక నిరసన స్పష్టంగా వ్యక్తపరచబడి ఉంటే, అధికారులు ఈ విధమైన రాజ్యాంగ సంస్థలను అణిచివేయడానికి సాహసించేవారు కాదు. సర్ ఒక పార్టీకి సహాయపడే సాధనం మాత్రమే కాదుబీ ఇది రాజ్యాంగాన్ని మార్చి, భారత ప్రజాస్వామ్యాన్ని ఒక వర్గీయ, సజాతీయ వ్యవస్థగా మలచడానికి ఉద్దేశించిన దీర్ఘకాలిక ప్రణాళికలో ఒక ముఖ్యమైన మెట్టు. ప్రతి ఓటరు తన ఓటు హక్కు ద్వారా రాజకీయ అభిప్రాయాన్ని తెలియజేసే ప్రాథమిక సూత్రాన్ని ఇది ప్రశ్నార్థకం చేస్తుంది. ప్రజల మౌనం, విభజనలే ఈ ప్రమాదకరమైన ఆటకు ఆహ్వానం పలికాయి. ఇప్పుడు, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే, ఈ 'రక్తపాతం లేని మారణహోమం'ని చూస్తూ ఊర్కోకుండా, దానిని బహిష్కరించే సామూహిక చైతన్యం మరియు చర్య అవసరం. డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# పోలిశెట్టిగూడెం 2వ వార్డు బీఎస్ పి అభ్యర్థిగా బచ్చలకూరి ఉమా రాణి



**అక్షర విజేత ఖమ్మం రూరల్:-** ఖమ్మం రూరల్ మండలం, పోలిశెట్టిగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో 2వ వార్డు మెంబర్ గా పోటీచేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి గా బచ్చలకూరి ఉమా రాణి నామినేషన్ వేయడం జరిగినది. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ సమానత్వం, సమసమాజ నిర్మాణంకోసమే ఎన్నికలు జరిగే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో 75 సంవత్సరాల క్రితమే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, భారత రాజ్యాంగం రాయబడి కుల, మత, భాష, ప్రాంత భేదాలు లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించబడిందని, పోలిశెట్టిగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధిక డబ్బులు పెట్టినవాడు అధిక లాభాల కోసమే పనిచేస్తాడని గత అనేక ఎన్నికల్లో రుజువైందని, ఓటు వేసిన వారికి గౌరవం ఇవ్వరని చరిత్ర చెబుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల వారిని ఓట్ల సమయంలో అనేక ప్రలోభాలకు గురిచేసి అధికారంలోకి రావడం, ఆ తరువాత అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనిచివేత, అవినీతి, అక్రమాలతో సామాన్య ప్రజలను విసిగించడం చూసి సహించలేక డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క త్యాగాలను, ఓటు యొక్క గొప్పతనాన్ని, భారత రాజ్యాంగంలోని స్వేచ్ఛ, సమానత్వం, సామాన్య ప్రజలందరికీ తెలియజేసి అభివృద్ధి ఏంటో పేద ప్రజలకు తెలియజేయాలనే దృఢ సంకల్పంతో, యువతలో చైతన్యం కల్పించాలనే దృఢ నిశ్చయంతో గ్రామంలో మార్పు తేవాలనే పటిష్టమైన ఆలోచనతో గ్రామపంచాయతీ సర్పంచ్ గా నామినేషన్ వేయడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ఏర్పడిన బహుజన్ సమాజ్ పార్టీ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఎన్నికల్లో నిలబడుతున్నానని, పోలిశెట్టిగూడెం ప్రజలు కచ్చితంగా నన్ను ఆదరిస్తారని, వారిపై పూర్తినమ్మకం ఉందని, అనేక సంవత్సరాలుగా పోలిశెట్టిగూడెం అభివృద్ధిలో వెనకబడి ఉందని, అభివృద్ధి బీఎస్పీ ద్వారానే సాధ్యమని, నిరూపించి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు , సీనియర్ జర్నలిస్ట్ బచ్చలకూరి వెంకటేష్, శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ.**

**కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి.**

**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు నూతి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా మాట్లాడుతూ.డిసిసి అధ్యక్షులుగా పదవీ బాధ్యత చేపట్టే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై ఆశీర్వదించిన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు, రెవెన్యూ శాఖ



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి , మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి సభ్యులు అధ్యక్షులు మహ్మద్ జావేద్ కు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి కు, కార్పొరేషన్ లు చైర్మన్ లు రాయల నాగేశ్వర్ రావు, నాయుడు సత్యనారాయణ,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య కు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు అనుబంధ సంఘ అధ్యక్షులకు, పెద్ద ఎత్తున హాజరైన పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ కంచుకోట అని స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు రుజువు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పథకాలు నేడు సజీవ సాక్షాలుగా ఉన్నాయని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ అభ్యర్థి తోనే సాధ్యం అవుతుందని అన్నారు. అత్యధిక పంచాయతీలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాను రోల్ మోడల్ గా మరోసారి నిలపాలని కోరారు.

# అమీర్పేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆవుల అనిత యాదయ్య



**అక్షర విజేత మహేశ్వరం :** స్థానిక ఎన్నికల సందర్భంగా మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్,ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు,నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు.స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని,మహేశ్వరం నియోజకవర్గంలో అమీర్‌పేట్ గ్రామం లో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.అభివృద్ధి చేసేవారినే సర్పంచ్ గా ఎన్నుకోండి కాంగ్రెస్ అంటే అభివృద్ధి రాష్ట్రంలో "ఇందిరమ్మ రాజ్యం" అమీర్‌పెట్ గ్రామ ప్రజలు చూసి ఆలోచించి ఓటు వేయండి గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు యువత మీ యొక్క అమూల్యమైన ఓటు వెయ్యగలరని కోరుకుంటున్నాను కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీకి ఓటేద్దాం అభివృద్ధి చేపించుకుందాం మీ.ఆవుల అనిత యాదయ్య కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అమీర్‌పేట్ గ్రామం

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నల్లగుంట సర్పంచ్ అభ్యర్థి భూక్యా శ్రీదేవి నామినేషన్....





**అక్షర విజేత,వెంకటాపూర్,(రామప్ప) :** మంగళవారం రోజున లక్ష్మీదేవిపేట క్లస్టర్లో నల్లగుంట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా భూక్యా శ్రీదేవి మరియు 10 మంది వార్డు సభ్యులు జవాజి రాజమ్మ, సాద రమేష్,మందల సృజన,పొనగంటి రవి,భూక్యా శంకర్,బానోత్ కవిత,బల్ల చంద్రయ్య,ఇటీకాల సుమలత,మోరె లింగస్వామి,ఇనుముల రాజేష్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా భారీ జన సందోహంతో వెళ్ళి నామినేషన్స్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నిత్యం ప్రజలలో ఉండి ప్రజా సమస్యలకు కృషి చేసే వ్యక్తులను గుర్తించాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించారు.మహిళకు ఉచిత బస్సు,ఆరోగ్య శ్రీ రూ.10లక్షలకు పెంపు, రూ.500కు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,సన్నాలకు రూ.500 బోనస్,పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,రైతు రుణమాఫీ,కొత్త రేషన్ కార్డులు,వరుస నోటిఫికేషన్ లతో ఉద్యోగ నియామకాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో అధికార పార్టీ అభ్యర్థులకు ప్రజలకు పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ సీనియర్ నాయకులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్







## కాంగ్రెస్ లో చేరిన మహేశ్వరం మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి

## కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఇచ్చిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

## కెఎల్ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గౌడ సంఘం నేతలు

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్,కాంగ్రెస్ లో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో వర్కల యాదగిరి గౌడ్, సహా గౌడ సంఘం నేతలు, పలువురు బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించిన ,కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై. పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. అందరూ కలిసి కట్టుగా పని చేసి సర్పంచ్ అభ్యర్థిని భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. అమీర్ పేట గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించాలని కిచ్చెన్న కోరారు.బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు, మహిళలకు అత్యధిక సీట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్,కి దక్కుతుందని లక్ష్మారెడ్డి, అన్నారు. మహేశ్వరం, కందుకూరు మండలాల్లో పాత, కొత్త కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా పని చేయాలని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అభివృద్ధితో తెలంగాణ అగ్రగామిగా ఎదుగుదలు-సీఎం రేవంత్ రెడ్డి













## పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్ఫూర్తితో పని చేస్తున్నాం

## సీతారామ ఎత్తిపోతల పథకం పెండింగ్ పనులు పూర్తి చేస్తాం

## డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**అక్షర విజేత ఖమ్మం:-** ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఎదుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డిలతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు. కొత్తగూడెంలో నెలకొల్పిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మద్దతుకు ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గతంలో కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కోసం వందల ఎకరాల భూమి రైతులు ఇస్తే స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి ఉపాధి లభించడంతో మొట్టమొదటిసారి తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడింది పాల్వంచ ప్రాంతంలోనని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ఈ ప్రాంతం అందించిందని అన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు ఈ విశ్వ విద్యాలయానికి పెట్టుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం అభివృద్ధి చెందడానికి ఎడ్యుకేషన్, ఇరిగేషన్ పాలసీ అమలు చేశారని, ప్రస్తుతం దేశంలో ఉన్న గొప్ప విశ్వ విద్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆనాటి ప్రధానమంత్రినెహ్రూ ప్రారంభించినవి అని అన్నారు. బాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకు, శ్రీశైలం నుంచి శ్రీరామ్ సాగర్ వరకు నీటి పారుదల ప్రాజెక్టులను జవహర్ లాల్ నెహ్రూ నిర్మించారని తెలిపారు. దేశం మొదటి ప్రధాని స్ఫూర్తితో ఎడ్యుకేషన్, ఇరిగేషన్ తెలంగాణను దేశ పటం మీద మొదటి స్థానంలో నిలుపుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను గుర్తించి వాటి మీద పరిశోధనలు జరగాలని ఎర్త్ యూనివర్సిటీ కొత్తగూడెంలో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కొత్తగూడెంకు వైద్య కళాశాల, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం వంటి గొప్ప విద్యాలయాలను ఖమ్మం జిల్లాకు అందించాలని లక్ష్యంతో ముందుకు పోతున్నామని అన్నారు. గోదావరి, కృష్ణ జలాలు ఖమ్మం జిల్లాకు వస్తాయని, ఇక్కడ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల పొలాలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు పెండింగ్ ఉన్న మిగిలిన అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్ర పాలనకు ఆయువు పట్టు ఖమ్మం జిల్లాలో ఉందని, ఇక్కడ మంత్రులు అనుకుంటే సాధించలేనిది ఏమీ ఉండదని అన్నారు. ప్రజలకు రేషన్ కార్డు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలు ఇటువంటి అనేక కార్యక్రమాలను ఖమ్మం జిల్లా నుంచి ప్రారంభించామని అన్నారు. భద్రాద్రి శ్రీ రామ చంద్రుని సాక్షిగా ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు. ప్రజలు వేసిన ఓటు ఫలితంగా రెండు సంవత్సరాల కాలంలో మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలలో మంచి అభ్యర్థులను, పని చేయగలిగే వారిని ఎన్నుకోవాలని, డబ్బులకు మద్యం బాటిళ్లకు, ప్రలోభాలకు లొంగవద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. డిసెంబర్ 8, 9 తేదీలలో జరిగే తెలంగాణ విజయోత్సవాలు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన మంత్రులను ఆహ్వానించేందుకు ఢిల్లీ వెళుతున్నానని, మరోసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వస్తానని, ఇక్కడ ప్రజలు అందించే ప్రేమ పూర్వకమైన స్వాగతం తనకు చాలా ఉత్సాహాన్ని ఇస్తుందని సీఎం తెలిపారు.

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ**

దేశంలో ఎక్కడా లేని విధంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేస్తుందని, భూమి పరిసరాలు, భూమి లోపల ఉన్న ఖనిజాల గురించి విశ్వవిద్యాలయంలో పరిశోధనలు జరుగుతాయని, ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విద్యాలయం లకు నేడు తొలి అడుగు వేసామని అన్నారు. దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి అవసరమైన వసతులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు.

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశంలో వినూత్న విశ్వవిద్యాలయాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కేటాయించినందుకు ప్రజల తరఫున సీఎంకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం జిల్లాకు గోదావరి జలాలు, విద్యుత్ కేంద్రం రావాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు అదనంగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెంకు విమానాశ్రయం ఏర్పాటు చేయాలని అన్నారు.

**రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 10 సంవత్సరాల కాలంలో డాక్టర్ మోహన్ సింగ్ పేరున ఒక్క పథకం పేరు పెట్టకపోవడం గత పాలకుల దుర్బుద్ధికి నిదర్శనమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని, ప్రజలు పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి తమ ఆశీర్వాదాలు అందించాలని అన్నారు.

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ**

కొత్తగూడెం నియోజక వర్గంపై ప్రత్యేకమైన ప్రేమతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న, ఎర్త్ యూనివర్సిటీని ఈ ప్రాంతానికి ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, 800 మెగా వాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఇటీవల క్యాబినెట్ ఆమోదం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విద్యా చందన, వేణుగోపాల్, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ఆర్డీఓ మధు, ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ధ్యేయం సర్పంచ్ అభ్యర్థి ఊట్కూరి సుభాష్ చంద్ర



**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండల పరిధిలోని కేశవరం గ్రామ పంచాయతీకి సర్పంచ్ పదవికి ఊట్కూరి సుభాష్ చంద్ర నామినేషన్ వేశారు గ్రామంలో అభివృద్ధి ప్రజలు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామంలో ఉన్నటువంటి విద్యుత్తు గాని రోడ్లు గాని తాగునీటి వసతి అని లాంటివి కేసారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఉట్కూరు సుభాష్ చంద్ర సవిత గ్రామ ప్రజలు అందుబాటులో ఉంటూ వారికి ఎల్లప్పుడూ సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలని వారి యొక్క ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తూ అభ్యర్థి నామినేషన్ వేయడం జరిగింది. మరియు గ్రామ పెద్దలు చల్ల శేఖర్ రెడ్డి శ్రీరామ్,రెడ్డి,రామ్ మరియు వార్డ్ మెంబర్లకు పోటీ చేస్తున్న అభ్యర్థులు రవికుమార్ శశికిరణ్ రెడ్డి ఆఫ్రిన్ లక్ష్మమ్మ ఇంద్రారెడ్డి నల్లుల భాస్కర్ గ్రామ మాజీ వాడి సభ్యులు జగన్ రెడ్డి మరియు అంజి రెడ్డి, షేక్ మరియు గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున వెళ్లి నామినేషన్ వేయడం జరిగింది.

# ఎమ్మెల్యే స్వగ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నిక



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం బుద్దారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి విడిదినేని శ్రీలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సొంత గ్రామం బుద్ధారం లో విడుదనేని అశోక్ గతంలో 2006 స్థానిక ఎన్నికలలో సర్పంచిగా, 2019 సంవత్సరంలో వైస్ ఎంపీపీ గా పనిచేసి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసినందుకు గ్రామంలోని ప్రజలు ఇప్పుడు జరిగే స్థానిక ఎన్నికలలో విడిదినేని శ్రీలతను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల నాపై నమ్మకంతో నన్ను గెలిపించినందుకు గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని శ్రీలత తెలిపారు.

# తుక్కుగూడ మున్సిపాలిటీని జిహెచ్ఎంసి లో విలీనం చెయ్యొద్దు

## కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందించిన తుక్కుగూడ జేఏసీ





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో లోని అన్ని పార్టీ ల రాజకీయ నాయకులు జేఏసీ గా ఏర్పడి , తుక్కుగూడలో సమావేశం కావటం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపాలిటీ లోని అన్ని పార్టీల రాజకీయ నాయకులు మాట్లాడుతూ తుక్కుగూడ మున్సిపాలిటీకి హద్దులుగా అధిబట్ల మున్సిపాలిటీ, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లు ఉన్నాయి వీటిని ఎల్బీ నగర్ జోన్ లో కలిపారు ఈ విదంగా కలిపినట్లయితే అటు(ఉత్తరం) చార్మినార్ జోన్ ఇటు (దక్షిణం) చార్మినార్ జోన్ మధ్యన ఎల్బీ నగర్ జోన్ లోని మామిడి పల్లి పహాడి షరీఫ్ ఉంటుంది. అవుటర్ రింగ్ రోడ్ ఏర్పడిన తర్వాతనే కొద్దిగా తుక్కుగూడ అభివృద్ధి జరిగిందని అంతకు ముందు ఓల్డ్ సిటీ బార్కాస్, ఎర్ర కుంట నుండి రోడ్ ఉండటం తో వందల సంవత్సరాలనుండి తుక్కుగూడ పరిసరాలు అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ చార్మినార్ జోన్ లో కలపటం ద్వారా అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగు తుంది శాంతి భద్రతలు దెబ్బతింటా యి అని అన్నారు. తక్షణమే తుక్కుగూడను జిహెచ్ఎంసి లో కలిపే నిర్ణయం ప్రభుత్వం ఉపసంహారించుకోవాలి, తుక్కుగూడ ను ఎల్బీ నగర్ జోన్ లో కలపాలి లేకపోతే అప్ గ్రేడ్ చేసి విడిగా తుక్కుగూడ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముక్త కంఠంతో అన్ని పార్టీల నాయకులు డిమాండ్ చేశారు,

# డివిజన్‌లో మహా పడి పూజ





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఈ నెల మూడవ తేదీన బోయినిపల్లిలోని ఆయన స్వగృహంలో ఈ వేడుక ను భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొదట ఉదయం గణపతి పూజ, అతర్వాత సాయంత్రం ఆరు గంటలకు మహా పడి పూజా కార్యక్రమాన్ని తలపెట్టారు.ఈ వేడుకలకు పెద్ద పులి ఈశ్వర్ స్వామి బృందంచే ప్రత్యేక భజన, కచేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఆర్.శివకార్తీక శాస్త్రి గురుస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం చేస్తున్నట్లు వివరించారు.ఈ వేడుకల్లో ముద్దం నర్సింహా యాదవ్ కుటుంబ సభ్యులు, చందు యాదవ్,మల్లేష్ యాదవ్,అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి మహా పడి పూజాలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు,అయ్యప్ప స్వాములు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికలు తదితరులు పాల్గొననున్నారు.

# అంతారం ఆంజనేయ స్వామి పునర్ నిర్మాణం సంతోషకరం

## ఆలయం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారం అందిస్తా

## ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ మండల్ అంతారం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం పునర్ నిర్మించడం సంతోషమని అన్నారు. మంగళవారం అంజనేయ స్వామి దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలోని పలు ఆలయ అభివృద్ధికి గతంలో ఎమ్మెల్యేగా మంత్రిగా కోట్లాది రూపాయలు ఆలయ అభివృద్ధికి సహకరించాం ప్రస్తుతం నా వంతు సహాయ సహకారాలు నియోజకవర్గంలోని సాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు అంతారం ఆంజనేయ స్వామి దేవాలయ పరిసరాల అభివృద్ధికి తన వ్యక్తిగత నిధులు నుండి ఆర్థిక సహాయం అందించాను సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్,మాజీ ఎంపిటీసీ శాంతు,గడ్డలి రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు చల్లా సంపత్ కుమార్, పుల్ల ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు ఉప్పరి నర్సింలు మేస్త్రి, వడ్ల రాములు, అజ్జు, పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింలు, కోస్గి ఆశన్న, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు...

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి







### 7 మండలాల్లోని 144 గ్రామాలు,1276 వార్డులకు రెండవ విడత నామినేషన్ల స్వీకరణ నిన్నటితో ముగింపు

### నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**అక్షరవిజేత,రాయికల్:** జగిత్యాల జిల్లాలో 144 గ్రామాలు,1276 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో రాయికల్ మండలం వడ్డె లింగాపూర్, కొత్తపేట మరియు అల్లీపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లోని నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా? అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి,అలాగే నామినేషన్ల పత్రాలు ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలన్నారు.నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు చేశారు.నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగాఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్,పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని,విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామినేషన్ పత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలయ్యేలా చూడాలన్నారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. డిసెంబర్ 3 న వీటి పరిశీల, డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. రెండవ విడతలో 7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276వార్డుల్లో డిసెంబర్ 14 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, రాయికల్ తహసిల్దార్ నాగార్జున, ఎం.పీ.డీ.వో. బింగి చిరంజీవి, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ ప్రజల ఆరోగ్యమే ముఖ్యము- ఎంపీ ఈటెల రాజేందర్



### డంపింగ్ యార్డ్ నిర్వహణ లోపాలను ఎత్తిచూపి కాంగ్రెస్ ప్రజా పాలన ఇదేనా అనీ ప్రశ్నిస్తున్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్..





**అక్షర విజేత, మేడ్చల్-మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ వ్యవహారం తారస్థాయికి చేరింది సముద్రాల హంసా కృష్ణ గౌడ్ మేడ్చల్ బిజెపిజిల్లాఉపాధ్యక్షురాలు.మహానగరాలంటూ హైదరాబాదును గ్లోబల్ హబ్బని గొప్పలు చెబుతూ ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజల మౌలిక వసతుల గురించి ఆలోచించే ప్రయత్నం ఎందుకు విస్మరించింది.350 ఎకరాలలతి పెద్దదిగా పేరుగాంచిన జవహర్ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వలన చుట్టుపక్కల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకోవడం లేదు అంతేకాకుండా చెరువులలోకి కలుషిత నీరు చేరి చుట్టుపక్కల చెరువులను కూడా నాశనం చేసే స్థితికి నిర్వహణ కొనసాగుతుంది దీనికి బాధ్యులు త్వరలోనే సమాధానం ఇవ్వాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ధర్నా కార్యక్రమం కొనసాగుతుందని హెచ్చరించడం జరిగినది ఈ కార్యక్రమంలో. ఎంపీ ఈటెల రాజేందర్ గారితో జిల్లా పార్టీ టీమ్ మొత్తం పాల్గొనడం జరిగినది.

# జీపీవోఓఏటీజీ ఖమ్మం జిల్లా కమిటీ ఏకగ్రీవం








### జీపీవోలు ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలి.

### టీజీటీ ఏ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కోట రవికుమార్.

### జీపీవోల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ" ఏర్పాటు.. టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తూమాటి శ్రీనివాస్..

### జీపీవోఓఏటీజీ జిల్లా అధ్యక్షులుగా చీమల నాగేంద్ర బాబు, , మహిళా విభాగం అధ్యక్షులుగా పడిగా హైమావతి ఎన్నిక

**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి కో కన్వీనర్ కే రామకృష్ణ తెలంగాణ గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు సూచనల మేరకు గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఖమ్మంలో ఘనంగా జరిగింది. టి జి టి ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోట రవికుమార్ టిజిటిఏ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తోమాటి శ్రీనివాస్ టి జి ఆర్ ఎస్ ఏ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఖమ్మంలోని హెూటల్లో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిజిటిఏ బాధ్యులు కోట రవికుమార్ తోమాటి శ్రీనివాస్ టి జి ఆర్ ఎస్ ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి మాట్లాడుతూ... గ్రామ పాలన అధికారులు ప్రజా ప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తేనే క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వం భావిస్తుందన్నారు.

**ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ..**

సమస్యలను పరిష్కరించే బాధ్యత గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తీసుకుంటుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న పరిస్థితి నుంచి ప్రభుత్వ సహకారంతో రెవెన్యూ వ్యవస్థను టి జి ఈ జెఏసి చైర్మన్ వి లచ్చి రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామగ్రామాన పునర్నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు మేలు జరగాలంటే సంబంధిత అసోసియేషన్ నాయకుడి పాత్ర అత్యంత కీలకం అన్నారు. నాయకులకు పోరాట పటిమ ఉండాలన్నారు. గతంలో రెవెన్యూ వ్యవస్థ చెల్లాచెదురవ్వడాని అనేక కారణాలు ఉండవచ్చు, కానీ ఇకముందు రెవెన్యూ వ్యవస్థను కాపాడుకునేందుకు మనందరం సంఘటితం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యం అవుతుందన్నారు. మనందరం ఏకమై మన సమస్యలు పరిష్కరించుకుంటూనే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. రెవెన్యూ శాఖలో నియమకమైన జీపీవోలు అంకిత భావంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు సూచించారు. జీపీవోలపై ప్రభుత్వం పెట్టిన గురుతర బాధ్యతను అనునిత్యం గుర్తించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ రైతాంగానికి, ప్రజలకు మెరుగైన సేవలను క్షేత్రస్థాయిలోనే అందించాలనే సంకల్పంతో పాటు గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం, పునర్నిర్మాణంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ సహకారం, భూ భారతి చట్టం అమలుతో జీపీవో వ్యవస్థ ఏర్పాటు సాధ్యమైందన్నారు. జీపీవోల సమస్యలను నాకు వదిలేసి ప్రజల సమస్యల పరిష్కారం బాధ్యత ను జీపీవోలు స్వీకరించాలన్నారు. జీపీవోఓఏటీజీ జిల్లా అధ్యక్షులుగా చీమల నాగేంద్ర బాబు, , మహిళా విభాగం అధ్యక్షులుగా పడిగా హైమావతి ఎన్నిక గ్రామ పాలనా ఆఫీసర్స్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు లచ్చి రెడ్డి మరియు సలహాదారు రామకృష్ణ ఆదేశాల మేరకు, రాష్ట్ర అద్యక్షులు గరికె ఉపేందర్ రావు పిలుపు మేరకు ఖమ్మం జిల్లా గ్రామ పాలనా ఆఫీసర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందిరాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాచకొండ నాగలక్ష్మి. గౌరవ అధ్యక్షులు షేక్ జానిమియా

1. జిల్లా అధ్యక్షులు: చీమల నాగేంద్ర బాబు, (ఖమ్మం రూరల్ )
2. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు: మందేరుకల కోటేశ్వర రావు (ఖమ్మం రూరల్)
3. ప్రధాన కార్యదర్శి: కొత్తపల్లి బాలమురళి కృష్ణ (ఖమ్మం అర్బన్ )
4. కోశాధికారి: వజ్జ రామారావు ( కొణిజర్ల )

అసోసియేట్ ప్రెసిడెంట్

1. చల్లా శ్రీనివాస రావు ( ఏనుకూరు )
2. మక్కాల శ్రీనివాసరావు (కొణిజర్ల )

ఉపాధ్యక్షులు.

1. బానోత్ రామచందర్ రావు ( కొణిజర్ల )
2. టీ.యం.యం. కిశోర్ (కొణిజర్ల )
3. మల్లెంపాటి వెంకటేశ్వర్లు (చింతకాని )
4. 5. కోట నరేష్ (బోనకల్)

మహిళా అధ్యక్షురాలు:

1. పడిగా హైమవతి (కొణిజర్ల )

బానోత్ జమ్ము (తిరుమలాయపాలెం)

మహిళా ఉపాధ్యక్షురాలు.

1. అంకోలు శ్రీలక్ష్మి (ఖమ్మం అర్బన్ )
2. తాటి ఇందిర (కూసుమంచి )3. కుంజ రాధా రుక్మిణి ( వేంసూర్ )
4. శ్రీవాణి ( కామేపల్లి )
5. బానోత్ స్వప్న (తల్లాడ )

సహాయ కార్యదర్శి.

1. ఆది నారాయణ (ముదిగొండ )
2. దన్నూరి బాలరాజు (నేలకొండపల్లి )
3. లకావత్ బంపర్ ( సింగరేణి)
4. బానోత్ వస్రామ్ (కూసుమంచి )

ఆర్గనైజింగ్ సెక్రెటరీ.

1.పద్దం వెంగళరావు (సత్తుపల్లి )
2. బానోత్ ప్రసాద్ (రఘునాథపాలెం)
3. గూగులోతు బాలాజీ (కూసుమంచి )
4. రాగం కొండల రావు ( ఖమ్మం రూరల్ )
5. అవులూరి నాగార్జున రెడ్డి ( ఎర్రుపాలెం )

ప్రచార కార్యదర్శి.

1. షేక్ హైమద్ ( ఖమ్మం అర్బన్ )
2. బాదావత్ సురేష్ ( రఘునాథపాలెం )3. మోదుగు రవీంద్ర (మధిర )
4. మతి బొల్లేపోగు విజేత ( ముదిగొండ )
5. బంక భాస్కర్ రావు (వైరా )

సంస్కృతిక కార్యదర్శి

: 1.గోపోజు రాజారత్నం ( రఘునాథపాలెం)
2. ఆర్ వెంకటేశ్వర్లు ( సింగరేణి )

ఈసీ మెంబర్స్:

1. రెంటాల బిక్షం (తిరుమలాయపాలెం )
2. వరస నరసింహారావు ( కల్లూరు )
3. గుండమాల రవీందర్ రావు ( పెనుబల్లి )
4. జగన్నాధం భాస్కర్ రావు ( సింగరేణి )
5. బరిగెల లాలయ్య (కామేపల్లి )
6. వాంకుడోత్ రమేష్ (తల్లాడ )7. కురసం అనంతమ్మ (ఏనుకూరు )
8. కనకం భూపతి రావు (తిరుమలాయపాలెం )

తదితరులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జిపిఓలు పాల్గొన్నారు.

# దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ పునః నిర్మాణానికి ఏర్పాట్లు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు కట్టపై ఉన్న శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ పునః నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఆలయాన్ని స్థపతి శిల్పి వెంకటేష్ ఆలయ పరిసరాలను పరిశీలించారు. స్టేట్ డెవలప్మెంట్ ఫండ్ రూ. కోటితో ఆలయ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణముగా ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు,జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ రేగురి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ టీయూడబ్ల్యూజే ధర్నా, కరపత్రాల ఆవిష్కరణ



**అక్షర విజేత ఇల్లంతకుంట :** జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు వీరాహత్ అలీ,జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ ల పిలుపు మేరకు టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు మారుపాక అనిల్ కుమార్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని,ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని,అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర, జాతీయ, జిల్లా, మండల నాయకులు తోద్పడాలని, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాకం సుమన్, ఏనుగుల మహేందర్, కొయ్యడ రాజయ్య, కముటం పర్శరాం, కందారం ఆంజనేయులు, గుండ రవిందర్, బండారి శ్రీనివాస్,కాసుపాక శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ టీయూడబ్ల్యూజే ధర్నా, కరపత్రాల ఆవిష్కరణ



**అక్షర విజేత ఇల్లంతకుంట :** జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు వీరాహత్ అలీ,జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ ల పిలుపు మేరకు టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు మారుపాక అనిల్ కుమార్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని,ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని,అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర, జాతీయ, జిల్లా, మండల నాయకులు తోద్పడాలని, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాకం సుమన్, ఏనుగుల మహేందర్, కొయ్యడ రాజయ్య, కముటం పర్శరాం, కందారం ఆంజనేయులు, గుండ రవిందర్, బండారి శ్రీనివాస్,కాసుపాక శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల సర్పంచ్ బరిలో వేల్పుల హరీష్




**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వేల్పుల హరీష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఒక యువకుని గా అందర్నీ కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తాననీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందిస్తానని ఆయన అన్నారు. పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, యువకులు మహిళలు,అభిమానులు తరలివచ్చారు.

# కొత్త బండరాయపాకులలో దొంగల బీభత్సం.!

### సర్పంచ్ ఎలక్షన్ వేళ ఇదేమి విటురం..!!

### 5 లక్షల నుండి 6 లక్షల వరకు అలాగే ఒక బైకు తో దొంగలు స్వాహా..!!





**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని కొత్త బండరాయిపాకుల గ్రామంలో దొంగలు మధ్య రాత్రి తమ చేతివాటాన్ని చూపించారు. అలాగే అందరూ ఘాడ నిద్రలో ఉండగా ఈ సంఘటన జరిగి ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామస్తుల సమాచారం మేరకు కొత్త బండ రాయపాకల గ్రామంలో సుధాకర్ ,రెడ్డి జనారెడ్డి, సురేందర్ రెడ్డి వారి ఇంట్లో దొంగతనం జరిగినట్లు తెలిపారు. అదేవిధంగా మరో వ్యక్తి సర్వేశ్వరరావు తమ బైకు కూడా దొంగలు ఎత్తుకెళ్లారని ఆయన వాపోయారు. సుమారు ఈ నాలుగు దొంగతనాల విలువ ఐదు నుండి ఆరు లక్షల వరకు ఉంటుందని వీటితోపాటు బైక్ కూడా దాదాపు 60 వేల నుండి 70 వేల ఖరీదు ఉంటుందని సమాచారం.అదేవిధంగా స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం ఈ విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజా పాలన - ప్రజావిజయోత్సవాలు








డాక్టర్ మన్మోహన్ సింగ్ భూ విజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రు లు పొంగులేటి, భట్టి విక్రమార్క, తుమ్మల, వాకటి శ్రీహరి.



**అక్షర విజేత ఖమ్మం:** తెలంగాణ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకం గా చేపట్టిన డాక్టర్ మన్మోహన్ సింగ్ భూ విజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి , రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార మరియు పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రిభట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వర రావు , పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి & మత్స్య శాఖ మంత్రి వాకటి శ్రీహరి , తెగిడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు , ఎంపీ లు, వివిధ ఎమ్మెల్యేలు, వివిధ సీనియర్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

# వాహనదారులకు గుడ్‌న్యూస్..

# ఇక టోల్ ఛార్జ్ రూ.15లే.. ఆగస్ట్ 15 నుంచి అమలు!



ప్రతి ఒక్కరూ %ఫీూాఋుస్త్ర% వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదా? ప్రతి ఒక్కరూ వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదు. అయితే, రోజువారీ ప్రయాణికులు చెల్లించే టోల్ ఛార్జీలను తగ్గించడం దీని లక్ష్యం. వార్షిక పాస్ కొనడానికి ఇష్టపడని వారికి, వారి ప్రస్తుత యథాతథంగాదేశంలోని వాహనదారులకు శుభవార్త తెలిపింది కేంద్రం. కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ నిన్న జూన్ 18న ఒక కీలక ప్రకటన చేశారు. వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రారంభం గురించి తెలియజేశారు. ఈ కొత్త పాస్ ప్రవేశపెట్టడం వల్ల ప్రైవేట్ వాహనదారులకు చాలా డబ్బు, సమయం ఆదా అవుతుంది. ఈ కొత్త ఫాస్ట్ ట్యాగ్ పాస్ ద్వారా డ్రైవర్లు కేవలం రూ. 15కే టోల్ ప్లాజాను దాటగలరని, ఇది ప్రస్తుత ఖర్చు కంటే చాలా తక్కువ అని గడ్కరీ అన్నారు.

### వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ధర రూ.3000

వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రయోజనాలను వివరిస్తూ నితిన్ గడ్కరీ ఈ పాస్ ధర రూ.3000గా నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో వాహనదారులు 200 ప్రయాణాలు చేయవచ్చని చెప్పారు. ఇక్కడ 'ఒక ప్రయాణం' అంటే ఒక టోల్ ప్లాజాను దాటడం. ఈ లెక్క ప్రకారం.. రూ.3000కి 200 టోల్‌లను దాటడం అంటే టోల్‌కు కేవలం రూ.15 మాత్రమే ఖర్చవుతుందని అన్నారు. సాధారణంగా, మీరు ఏదైనా టోల్ ప్లాజా గుండా ఒకసారి వెళ్ళడానికి సగటున రూ.50 చెల్లిస్తే, 200 టోల్ ప్లాజాలను దాటడానికి మీరు మొత్తం రూ.10,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ వార్షిక పాస్‌ని ఉపయోగించడం ద్వారా మీరు నేరుగా రూ.7000 వరకు ఆదా చేయవచ్చు.

### వార్షిక పాస్ ప్రయోజనాలు:

కొత్త వార్షిక పాస్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న %ఫీూాఋుస్త్ర%ను తరచుగా రీఛార్జ్ చేసుకోవాలి. అయితే వార్షిక పాస్‌ను సంవత్సరానికి ఒకసారి మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. దాని చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత మీరు దానిని మళ్ళీ పునరుద్ధరించాలి. ఈ వార్షిక పాస్ జారీ చేసిన తర్వాత ప్రజలు టోల్ చెల్లించడానికి పొడవైన క్యూలలో నిలబడే ఇబ్బంది నుండి కూడా బయటపడతారు. ఇది చాలా సమయాన్ని ఆదా చేస్తుంది. ఈ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చొరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు.

### వార్షిక పాస్ కోసం ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి

ఆగస్టు 15 నుండి ఇప్పటికే ఉన్న వినియోగదారులు వార్షిక పాస్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి రాజ్‌మార్గ్ యాత్ర యాప్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ లేదా లను ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు.

### ఇది తప్పనిసరియా?

ప్రతి ఒక్కరూ వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదా? ప్రతి ఒక్కరూ వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదు. అయితే, రోజువారీ ప్రయాణికులు చెల్లించే టోల్ ఛార్జీలను తగ్గించడం దీని లక్ష్యం. వార్షిక పాస్ కొనడానికి ఇష్టపడని వారికి, వారి ప్రస్తుత యథాతథంగా పనిచేస్తుంది. టోల్ ప్లాజాలలో వర్తించే విధంగా వినియోగదారులు దీనిని సాధారణ లావాదేవీల కోసం ఉపయోగించాల్సి ఉంటుంది.

## ఓపెన్‌ఏఐ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుంది..'

# సత్య నాదెళ్లకు ఎలాన్ మస్క్ వార్నింగ్!




మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల %ఱూ%-5 మోడల్‌ను ప్రారంభించారు. ఆయన స్వయంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లో దాని గురించి సమాచారం ఇచ్చారు. ఎలోన్ మస్క్ తన పోస్ట్‌పై వ్యాఖ్యానిస్తూ ఓపెన్ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుందని అంటూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చారు. సత్య నాదెళ్ల అతనికి బదులిస్తూ, 50 సంవత్సరాలలో చాలా మంది వచ్చి వెళ్లిపోయారని చమత్కరించారు. మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల 5 ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిని ఆయన ఇప్పటివరక అత్యంత శక్తివంతమైన మోడల్‌గా అభివర్ణించారు. దీనిపై, టెక్ దిగ్గజం ఎలోన్ మస్క్ రాబోయే రోజుల్లో ఓపెన్ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. సత్య నాదెళ్ల అతనికి బదులిస్తూ, 50 సంవత్సరాలలో చాలా మంది వచ్చి వెళ్లిపోయారని చమత్కరించారు. ఇది అజూర్ క్లౌడ్‌పై శిక్షణ పొందిందని, ఇప్పుడు ఇది మైక్రోసాఫ్ట్ 365 కోపిలట్, మైక్రోసాఫ్ట్ కోపిలట్, గిట్‌హబ్ కోపిలట్, అజూర్ %ూా×% ఫౌండ్రీలకు శక్తినిస్తుందని ఆయన అన్నారు 5 మెరుగైన కోడింగ్ నైపుణ్యాలు, అధునాతన చాట్ ఫీచర్లను తీసుకువస్తుందని, ఇది వినియోగదారులు, డెవలపర్లు, సంస్థలకు గేమ్-ఛేంజర్‌గా ఉంటుందని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో పోస్ట్ చేస్తూ, రెండున్నర సంవత్సరాల క్రితం బింగ్‌లో 4 ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు ప్రయాణం అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. పురోగతి వేగం మరింత పెరుగుతోందని ఆయన అన్నారు. 5 ను మైక్రోసాఫ్ట్ పర్యావరణ వ్యవస్థలో విలీనం చేస్తారు. మైక్రోసాఫ్ట్ కోపైలట్ ఇప్పుడు %ఱూ%-5 ద్వారా శక్తినిచ్చే స్మార్ట్ మోడ్‌ను కలిగి ఉంటుంది. ఇది మెరుగైన సమాధానాలు, సృజనాత్మక అవుట్‌పుట్‌లను అందిస్తుంది. సందర్భాన్ని బట్టి స్పందిస్తుంది. మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ వినియోగదారులు సంక్లిష్టమైన ప్రశ్నలకు సమాధానాలు, సుదీర్ఘ సంభాషణలలో స్థిరత్వం, ఇమెయిల్-పత్రాల విశ్లేషణను చేస్తుంది. డెవలపర్‌ల కోసం, గిట్‌హబ్ కోపైలట్, విజువల్ స్టూడియో కోడ్‌లోని దీర్ఘ, సంక్లిష్టమైన కోడింగ్ పనులను నిర్వహిస్తాయి. అజూర్ ఫౌండ్రీలోని కొత్త మోడల్ రౌటర్ పనితీరు, ఖర్చు ఆధారంగా ప్రశ్నను ఉత్తమ మోడల్‌కు సరిపోల్చుతుంది. కానీ ఈ ప్రకటన తర్వాత, సోషల్ మీడియా పై ఒక సంచలనం చెలరేగింది. నాదెళ్ల పోస్ట్ పై టెస్లా, స్పేస్ ఎక్స్ %జజుూ% ఎలోన్ మస్క్, మైక్రోసాఫ్ట్ ను సజీవంగా తినబోతోందని వ్యాఖ్యానించారు. %ూజూవఙూ×% తో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం కంపెనీకి హాని కలిగించవచ్చని మస్క్ సూచించాడు. అయితే, కొంతమంది నెటిజన్లు 2030 వరకు మోడళ్లను ఉపయోగించే, విక్రయించే హక్కులు మైక్రోసాఫ్ట్ కు ఉన్నాయని ఎత్తి చూపారు. ఎలన్ మస్క్‌కు సత్య నాదెళ్ల బదులిస్తూ, ప్రజలు 50 సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు, అదే సరదా! ప్రతిరోజూ మనం కొత్తది నేర్చుకుంటాము, ఆవిష్కరణలు చేస్తాము, భాగస్వామ్యాలు చేసుకుంటాము. ఆయన అజూర్ లో గ్రోక్ 4 కోసం ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. గ్రోక్ 5 కోసం వేచి ఉండమని అన్నారు. నాదెళ్ల సానుకూలతను ప్రజలు ప్రశంసించారు, కొందరు ఆయన దౌత్య శైలిని భారత సంతతికి చెందిన %జజుూ% ల ప్రత్యేకతగా అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యూహాత్మక, ఆర్థిక బలాన్ని కూడా ప్రశంసించారు. చాలా మంది మస్క్ వ్యాఖ్యను అకాలమైనదిగా భావించారు. ప్రస్తుతం, మైక్రోసాఫ్ట్ %ూా×%లో తన పట్టును బలోపేతం చేసుకుంటోంది.

# బీఆర్ఎస్ నేతలపై బెదిరింపులకు భయపడేది లేదు ఖబడ్దార్

మాజీ.ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**అక్షర విజేత, తాండూరు :** కాంగ్రెస్ నేతల అరాచకాలకు భయపడేది లేదు ఖబడ్దార్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫైర్ అయ్యారు. తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దిగజారి బెదిరింపులకు రాజకీయాలకు పాల్పడతోందని మండిపడ్డారు. పంచాయతీ ఎమ్మెల్యే అనుచరులు ఎన్నికల్లో అనుచిత వ్యాఖ్యలతో చేస్తూ దిగజారిపోతున్నారని విమర్శించారు. మంగళవారం తాండూరు పట్టణంలోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో భాగంగా పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తులు లేకుండా.. పార్టీలకతీతంగా జరుగుతున్నాయని అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఎమ్మెల్యే అనుచరులు రౌడియిజం చేస్తూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ మద్దతు దారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సపోర్టు చేయకపోతే సంగతి చూస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. లక్ష్మీనారాయణపూర్, మంతన్ గౌడ్ సర్పంచులను హడావుడిగా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. బలం నిరూపించుకోవాలంటే తాండూరు అభివృద్ధిలో చూపించాలని అన్నారు. తాండూరు ఎమ్మెల్యేకు ఒక నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదని, గ్రామాల పేర్లు కూడా ఆయనకు తెలియదని విమర్శించారు

# కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..

శ్రీ సాయి శివ నగర్ అభివృద్ధిలో మరో ముందడుగు..

90 లక్షల రోడ్డు పనులకు శంకుస్థాపన..





**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, కాలనీల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి శివ నగర్ కాలనీలో ?90 లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఏళ్ల తరబడి రోడ్డు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తమ కాలనీకి రోడ్డు మంజూరు చేయడం అభినందనీయమని స్థానికులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్,కాలనీ అధ్యక్షురాలు రాధిక,ప్రధాన కార్యదర్శి రామ రాజు,సుకుమార్ నాయుడు, రోహిత్, బాలకృష్ణ, మహేష్ గౌడ్, రాకేష్,బిఆర్ఎస్ నాయకులు బద్రుద్దిన్, ఇంద్రయ్య, గిల్బర్ట్, రవీందర్ రావు, రాజు గౌడ్ ,కృష్ణ గౌడ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు

వాహనాల తనిఖీలలో బయటపడ్డ 2,64,000/-రూపాయలు

బుద్ధారం చెక్పోస్ట్ దగ్గర ముగ్గురు వ్యక్తుల నుంచి స్వాధీనం



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల పరిధిలోని బుద్ధారం లో గల చెక్ పోస్ట్ దగ్గర వాహనాలకు తనిఖీలలో భాగంగా ముగ్గురు వ్యక్తుల నుంచి గోపాల్పేట పోలీసులు 2,64,000/-రూపాయలు ను సీజ్ చేయడం జరిగింది. వీటిని ట్రాక్టర్ ఆఫీసులో గల ఎలక్షన్ సెల్లో జమ చేయడమైనదని గోపాల్పేట పోలీసులు తెలిపారు

## ఆన్‌లైన్ ఫుడ్ డెలవరీలో కొత్త మోసం..!

# జాగ్రత్త పడకుంటే తీవ్రంగా నష్టపోతారు..



తాజాగా వైరల్ అవుతున్న వీడియో ప్రకారం, ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్ చేసేటప్పుడు కొత్త మోసం జరుగుతోంది. డెలివరీ బాయ్ ప్రమాదానికి గురయ్యాడని అబద్ధం చెప్పి, ఆర్డర్ రద్దు చేసి, కస్టమర్‌కు రీఫండ్ వస్తుంది. తర్వాత డెలివరీ బాయ్ నేరుగా కస్టమర్ నుంచి డబ్బులు తీసుకుంటాడు. ఈ రోజుల్లో అందరూ ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేస్తున్నారు. మీరు కూడా అలాగే చేస్తుంటే, కొంచెం జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే మార్కెట్లో కొత్త స్కామ్ వెలుగు చూసింది. ఈ మోసం చాలా సైలెంట్‌గా జరుగుతోంది. ఈ స్కామ్ గురించి తెలుసుకుంటే.. అది కేవలం సిస్టమ్ లోపం అని మీరు అనుకుంటారు. కానీ వాస్తవానికి ఇది రెస్టారెంట్‌కు హాని కలిగించే, కస్టమర్‌లను తప్పుదారి పట్టించే ఉచ్చు తాజాగా సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోంది. దీనిలో ఒక కంటెంట్ సృష్టికర్త తనతో జరిగిన సంఘటనను అందరితో పంచుకున్నాడు. అది కాస్త వైరల్ అయింది. ఆ వీడియోలో.. నేను నా కోసం పిజ్జా ఆర్డర్ చేశాను. 15-20 నిమిషాల తర్వాత డెలివరీ బాయ్‌కి ప్రమాదం జరిగిందని మాకు కాల్ వచ్చింది. కాబట్టి రెస్టారెంట్ నేరుగా ఆర్డర్ డెలివరీ చేస్తుందని అతను చెప్పాడు. దీని తర్వాత నేను స్వయంగా రెస్టారెంట్ వారిని సంప్రదించాను, అక్కడ మేం డైరెక్ట్ డెలివరీ చేయమని నాకు సమాధానం వచ్చింది. ఇది విన్న తర్వాత నాకు కొంచెం అనుమానం వచ్చింది. దీని తర్వాత అతను స్విగ్గీ కస్టమర్ కేర్‌తో మాట్లాడాడు. ఆ తర్వాత నాకు సమాధానం వచ్చింది. ఆర్డర్ పూర్తి కాలేదు, కాబట్టి మొత్తం డబ్బు తిరిగి ఇచ్చారు. కొద్ది సేపటి తర్వాత డెలవరీ బాయ్ పిజ్జా తీసుకొని వచ్చాడు. మీకు రీఫండ్ వచ్చి ఉంటుంది..

# ఇలా చేస్తే మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు!













ఈ రోజుల్లో బ్యాంకింగ్ మోసాలు ఎన్నో జరుగుతున్నాయి. సైబర్ మోసాల కారణంగా బ్యాంకు అకౌంట్‌లను మోసగాళ్లు హ్యాక్ చేసేస్తున్నారు. అందుకే బ్యాంక్ అకౌంట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని ట్రిక్స్ పాటించడం వల్ల అకౌంట్‌ను సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఆ ట్రిక్స్ ఏంటో తెలుసుకుందాం.. బలమైన పాస్‌వర్డ్‌లు: రెండు కారకాల ప్రామాణీకరణ బలమైన పాస్‌వర్డ్‌లను ఎంచుకోండి. (పెద్ద-చిన్న అక్షరాలు, సంఖ్యలు, ప్రత్యేక అక్షరాలు). రెండు కారకాల ప్రామాణీకరణను ప్రారంభించండి. %ూా% తో ఖాతాను సురక్షితంగా ఉంచండి. బలమైన పాస్‌వర్డ్‌లు: రెండు కారకాల ప్రామాణీకరణ బలమైన పాస్‌వర్డ్‌లను ఎంచుకోండి. (పెద్ద-చిన్న అక్షరాలు, సంఖ్యలు, ప్రత్యేక అక్షరాలు). రెండు కారకాల ప్రామాణీకరణను ప్రారంభించండి. తో ఖాతాను సురక్షితంగా ఉంచండి.

క్రమం తప్పకుండా ఖాతా పర్యవేక్షణ: ఖాతా స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఆన్‌లైన్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను తనిఖీ చేయండి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే బ్యాంకుకు నివేదించండి. క్రమం తప్పకుండా ఖాతా పర్యవేక్షణ: ఖాతా స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఆన్‌లైన్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను తనిఖీ చేయండి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే బ్యాంకుకు నివేదించండి.

నకిలీ కాల్స్/ఇమెయిల్స్ పట్ల జాగ్రత్త వహించండి: బ్యాంక్ ఎప్పుడూ పాస్‌వర్డ్,ఖాతా సమాచారాన్ని అడగదు. నకిలీ కాల్స్/ఇమెయిల్స్‌ను నివారించండి. అనుమానాస్పద కార్యకలాపాలను బ్యాంకుకు నివేదించండి. నకిలీ కాల్స్/ఇమెయిల్స్ పట్ల జాగ్రత్త వహించండి: బ్యాంక్ ఎప్పుడూ పాస్‌వర్డ్, ఖాతా సమాచారాన్ని అడగదు. నకిలీ కాల్స్/ఇమెయిల్స్‌ను నివారించండి. అనుమానాస్పద కార్యకలాపాలను బ్యాంకుకు నివేదించండి.

మీ మొబైల్/ఈమెయిల్‌ను తాజాగా ఉంచండి: మీ సరైన మొబైల్ నంబర్/ఈమెయిల్‌ను బ్యాంకులో నమోదు చేసుకోండి. మీ నంబర్ మారితే, ఏదైనా అనుమానాస్పద కార్యాచరణ గురించి మీరు అప్రమత్తంగా ఉండేలా వెంటనే దాన్ని అప్‌డేట్ చేయండి. మీ




మొబైల్/ఈమెయిల్‌ను తాజాగా ఉంచండి: మీ సరైన మొబైల్ నంబర్/ఈమెయిల్‌ను బ్యాంకులో నమోదు చేసుకోండి. మీ నంబర్ మారితే, ఏదైనా అనుమానాస్పద కార్యాచరణ గురించి మీరు అప్రమత్తంగా ఉండేలా వెంటనే దాన్ని అప్‌డేట్ చేయండి.

సురక్షిత ఇంటర్నెట్ వినియోగం: నెట్ బ్యాంకింగ్ కోసం ప్రైవేట్, సురక్షితమైన ఇంటర్నెట్ కనెక్షన్‌ను ఎంచుకోండి. పబ్లిక్ వై-ఫై (హోటళ్ళు, కేఫ్‌లు)లో బ్యాంకింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం వల్ల మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు. సురక్షిత ఇంటర్నెట్ వినియోగం: నెట్ బ్యాంకింగ్ కోసం ప్రైవేట్, సురక్షితమైన ఇంటర్నెట్ కనెక్షన్‌ను ఎంచుకోండి. పబ్లిక్ వై-ఫై (హోటళ్ళు, కేఫ్‌లు)లో బ్యాంకింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం వల్ల మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు.

# రూ.810 ప్లాన్‌కు ముందు స్టార్‌లింక్ కిట్ కోసం ఎంత డబ్బు చెల్లించాలి?

నివేదికల ప్రకారం, స్టార్‌లింక్ కిట్‌లో 4 ప్రధాన విషయాలు ఉన్నాయి. వీటిలో స్టార్‌లింక్ డిష్, వై-ఫై రౌటర్, పవర్ సప్లై కేబుల్, మౌంటింగ్ ట్రైపాడ్ ఉన్నాయి. స్టార్‌లింక్ డిష్ ఇంటి పైకప్పుపై లేదా స్తంభం పైభాగంలో అమర్చబడి ఉంటుంది. భారతదేశంలో స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి మార్గం సుగమం అయింది. ఎలోన్ మస్క్ కంపెనీ ప్రభుత్వం నుండి అవసరమైన లైసెన్స్‌ను పొందింది. జియో, భారతీ ఎయిర్‌టెల్ మద్దతు ఇచ్చిన వన్‌వెబ్ ఇప్పటికే ఈ లైసెన్స్‌ను పొందింది. ఇప్పుడు స్పెక్ట్రమ్ కేటాయింపు తర్వాత, దేశంలో ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతుంది. మీరు కూడా మీ ఇంట్లో ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ఇన్‌స్టాల్ చేయడం గురించి ఆలోచిస్తున్నట్లయితే స్టార్‌లింక్ కిట్‌లో ఏమి వస్తుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆ టెక్నాలజీ ఏంటి? ఏ ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత మాత్రమే మీ ఇంటికి సిగ్నల్స్ వస్తాయి? కంపెనీ నెలకు రూ. 810 ప్లాన్ తీసుకువస్తుందని చెబుతున్నారు. కానీ కిట్ కోసం ఎంత డబ్బు చెల్లించాలి?

### స్టార్‌లింక్ కిట్

నివేదికల ప్రకారం, స్టార్‌లింక్ కిట్‌లో 4 ప్రధాన విషయాలు ఉన్నాయి. వీటిలో స్టార్‌లింక్ డిష్, వై-ఫై రౌటర్, పవర్ సప్లై కేబుల్, మౌంటింగ్ ట్రైపాడ్ ఉన్నాయి. స్టార్‌లింక్ డిష్ ఇంటి పైకప్పుపై లేదా స్తంభం పైభాగంలో అమర్చబడి ఉంటుంది. ఇది %ఖు౧% గొడుగు లాగానే ఉంటుంది. ఈ గొడుగుపై అంతరిక్షం నుండి సిగ్నల్స్ ఉన్నాయి. ఇవి కిట్‌తో వచ్చే వై-ఫై రౌటర్‌కు చేరుకుంటాయి. ఆ రౌటర్ ద్వారా మీ ఫోన్, ల్యాప్‌టాప్, టాబ్లెట్‌లో వై-ఫై ఇంటర్నెట్ నడుస్తుంది.

### 810 రూపాయల రీఛార్జ్ అంటే ఏమిటి?




స్టార్‌లింక్ నెలవారీ ప్లాన్ ఎంత నుండి ప్రారంభమవుతుందో ఇంకా అధికారికంగా చెప్పలేదు. స్టార్‌లింక్ భారతదేశంలో తన సేవలను నెలకు రూ. 810 నుండి ప్రారంభించవచ్చని నివేదిక తెలిపింది. అయితే ఇన్‌స్టాలేషన్ ఖర్చు ఎక్కువగా ఉంటుంది. ఇది సామాన్యుడికి అందుబాటులో ఉండకపోవచ్చు. ఎందుకంటే ఇందులో కిట్ ధర కూడా ఉంటుంది.

### స్టార్‌లింక్ కిట్ ధర ఎంత?

వివిధ వెబ్‌సైట్‌లలో స్టార్‌లింక్ కిట్ ధరను తనిఖీ చేస్తేలో అందుబాటులో ఉన్న కిట్ ధరను, కెన్యాలో అందుబాటులో ఉన్న స్టార్‌లింక్ కిట్ ధరను పరిశీలిస్తే భారతీయ రూపాయలలో ఈ ధర దాదాపు 30 నుండి 36 వేల రూపాయలు. అంటే స్టార్‌లింక్ కనెక్షన్ పొందడానికి ముందు, మీరు కిట్ పొందడానికి దాదాపు 30 వేల రూపాయల బడ్జెట్‌ను కలిగి ఉండాలి. కంపెనీ ఇన్‌స్టాలేషన్ ఛార్జీలు వసూలు చేయకపోయినా, కిట్ ధర ఇప్పటికీ ఎక్కువగా ఉంటుంది. దీనిని సబ్సిడీ పథకం కింద అందించవచ్చు. అయితే, తుది ధర కోసం అధికారిక సమాచారం కోసం మనం వేచి ఉండాలి.

## కొందరు మాత్రమే ధనవంతులుగా ఎలా మారుతున్నారు..

# మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఇవే!



ధనవంతులుగా మారడం అనేది కేవలం అదృష్టం లేదా కృషి మాత్రమే కాదు, ఆర్థిక క్రమశిక్షణ, ఆలోచనా విధానం, పెట్టుబడి వ్యూహాలు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ధనవంతులుగా మారినవారు సాధారణంగా కొన్ని ప్రత్యేకమైన అలవాట్లను, ఆలోచనా విధానాలను కలిగి ఉంటారు. కొందరు మాత్రమే సంపదను ఎలా కూడబెడుతున్నరు. మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఏమిటి అనే విషయాలను ఇప్పుడు వివరంగా చూద్దాం. డబ్బు సంపాదించే మనస్తత్వం ఉన్నవారు ఆర్థికంగా స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. అవి స్వల్పకాలికంగా ఉండవచ్చు, లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు. ఆ లక్ష్యాలను సాధించడానికి ఒక పక్కా ప్రణాళికను రూపొందించుకొని, దానికి కట్టుబడి ఉంటారు. కేవలం ఒకే ఆదాయ వనరుపై ఆధారపడకుండా, అదనపు ఆదాయ మార్గాలను సృష్టించుకోవడంపై దృష్టి పెడతారు. పక్క వ్యాపారాలు, వివిధ రకాల పెట్టుబడులు వంటి వాటి ద్వారా తమ సంపాదనను పెంచుకుంటారు. అంతేకాదు.. మధ్య తరగతి వారికి డబ్బున్న వారికి ఆలోచన, ఆచరణల్లో ఈ తేడాలుంటాయని నిపుణులు చెప్తున్నారు. పొదుపు, తెలివైన పెట్టుబడులు: సంపాదించిన మొత్తంలో కొంత భాగాన్ని నిరంతరం పొదుపు చేస్తారు. ఈ పొదుపు చేసిన డబ్బును స్టాక్ మార్కెట్, రియల్ ఎస్టేట్, లేదా ఇతర లాభదాయక వ్యాపారాలలో పెట్టుబడిగా పెట్టి తమ సంపదను వృద్ధి చేసుకుంటారు. వీరికి "ఖర్చులు పోగా మిగిలింది పొదుపు" అనే ఆలోచన ఉండదు, "పొదుపు చేయగా మిగిలింది ఖర్చు" అనే సూత్రాన్ని పాటిస్తారు. అప్పులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం: వ్యక్తిగత అవసరాల కోసం అప్పులు చేయకుండా, వ్యాపార విస్తరణ లేదా ఆస్తి సంపాదన వంటి రాబడినిచ్చే పనుల కోసం అప్పులను తీసుకుంటారు. అప్పు తీసుకున్న దానికంటే ఎక్కువ రాబడినిచ్చే విధంగా వాటిని వినియోగించుకుంటారు. లెక్కించబడిన రిస్క్‌లు తీసుకోవడం: వ్యాపారంలో, పెట్టుబడులలో రిస్క్ తీసుకోవడానికి వెనుకాడరు. అయితే, అది కేవలం గుడ్డిగా కాకుండా, ప్రణాళికాబద్ధంగా, లెక్కించబడిన రిస్క్‌గా ఉంటుంది. నిరంతర అభ్యాసం, ఆర్థిక పరిజ్ఞానం: ఆర్థిక విషయాలపై నిరంతరం నేర్చుకుంటూ ఉంటారు. మార్కెట్ పోకడలను అర్థం చేసుకుంటారు, ఆర్థిక విశ్లేషణ చేస్తారు. తమ నైపుణ్యాలను, ఆర్థిక జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ ఉంటారు. ఖర్చులను నియంత్రించుకోవడం: సంపాదించినంత ఖర్చు చేయకుండా, అనవసరమైన ఖర్చులను తగ్గించుకుంటారు. వారికి అవసరమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేస్తారు. ఇది పెట్టుబడులకు ఎక్కువ డబ్బును కేటాయించడానికి సహాయపడుతుంది. మధ్య తరగతి వారు చేసే సాధారణ పొరపాట్లు అనేక మంది మధ్య తరగతి ప్రజలు అదే స్థితిలో ఉండిపోవడానికి కొన్ని సాధారణ పొరపాట్లు కారణం అవుతాయి. నిర్దిష్ట ఆర్థిక ప్రణాళిక లేకపోవడం: చాలా మంది మధ్య తరగతి ప్రజలకు భవిష్యత్తు కోసం స్పష్టమైన ఆర్థిక లక్ష్యాలు, వాటిని చేరుకోవడానికి ఒక ప్రణాళిక ఉండదు. ఎక్కడికి వెళ్లాలో తెలియకపోతే, ఎప్పుడూ అక్కడికే చేరుకోలేరు అన్నట్లు. ఆదాయాన్ని బట్టి ఖర్చులను పెంచుకోవడం: ఆదాయం పెరిగినప్పుడల్లా ఖర్చులను కూడా విపరీతంగా పెంచుకుంటారు. కొత్త జీతం పెరగ్గానే పెద్ద ఇల్లు, కొత్త కారు, ఖరీదైన గాడ్జెట్‌లు కొనడం వంటి "లైఫ్‌స్టైల్ ఇన్ఫ్లేషన్" వల్ల పొదుపు చేయలేకపోతారు. తక్కువ పొదుపు లేదా అత్యవసర నిధి లేకపోవడం: "ఖర్చులు పోగా మిగిలింది పొదుపు" అనే విధానాన్ని అనుసరించడం వల్ల పెద్దగా పొదుపు చేయలేరు. అత్యవసర పరిస్థితుల కోసం (ఉద్యోగం కోల్పోవడం, అనారోగ్యం) కనీసం ఆరు నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోకపోవడం ఒక పెద్ద లోపం. అనవసరమైన అప్పులు: క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు వంటి వాటిపై అధిక వడ్డీకి అప్పులు తీసుకుని, వాటిని విలాసవంతమైన లేదా తక్షణ ఆనందం ఇచ్చే ఖర్చుల కోసం వాడతారు. ఇది అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేస్తుంది. పెట్టుబడులపై సరైన అవగాహన లేకపోవడం: పెట్టుబడుల గురించి సరైన జ్ఞానం లేకపోవడం, లేదా నష్టభయం (రిస్క్) తీసుకోవడానికి భయపడటం వల్ల తమ డబ్బును కేవలం పొదుపు ఖాతాలలో లేదా తక్కువ రాబడినిచ్చే పథకాలలో మాత్రమే ఉంచుతారు. ద్రవ్యోల్బణం వల్ల డబ్బు విలువ తగ్గుతున్నా, దాన్ని అధిగమించే రాబడిని పొందలేకపోతారు. సామాజిక పోలిక: ఇతరులు కొన్న వస్తువులను తాము కూడా కొనాలనే సామాజిక ఒత్తిడి, లేదా ప్రదర్శనా వాంఛతో అనవసరమైన, ఖరీదైన ఖర్చులు చేస్తారు. ఒకే ఆదాయ వనరుపై ఆధారపడటం: ఉద్యోగం లేదా ఒకే వ్యాపారంపై ఆధారపడి, అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించరు. ఇది ఆర్థికంగా బలహీనపరుస్తుంది. ఆర్థిక విద్యను విస్మరించడం: డబ్బును ఎలా నిర్వహించాలి, పెట్టుబడులు ఎలా పెట్టాలి, పన్నులు ఎలా తగ్గించుకోవాలి వంటి ఆర్థిక విషయాలపై నేర్చుకోవడానికి ఆసక్తి చూపరు. ఈ జ్ఞానం లేకపోవడం వల్ల చాలా పొరపాట్లు చేస్తారు.

## ఇది మామూలు 'మ్యాటర్' కాదు..
# ఆ ఈవీ బైక్‌పై అదిరే ఎక్స్ఛేంజ్ ఆఫర్



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్ అమాంతం పెరిగింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు ఈవీ స్కూటర్లను వాడేందుకు ముందుకు రావడంతో అమ్మకాలు మరింత పెరిగాయి. అయితే ఇటీవల కాలంలో ఈవీ బైక్‌లను కూడా మార్కెట్లో రిలీజ్ చేస్తున్నారు. ప్రముఖ ఈవీ స్టార్టప్ కంపెనీ మ్యాటర్ తన ఈవీ బైక్ అదిరే ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను ప్రకటించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతీయ ఎలక్ట్రిక్ వాహన స్టార్టప్, మ్యాటర్ తన తొలి ఉత్పత్తి ఏరాపై అద్భుత ప్రయోజనాలను ప్రకటించింది. మ్యాటర్ ఏరా ఈవీ బైక్ 5000, 5000ం అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. వీటి ధర రూ.1.74 లక్షలు, రూ.1.84 లక్షలుగా ఉన్నాయి. 'మిషన్ ఎక్స్ఛేంజ్ అంటే స్మోక్ టు క్లీన్ ఫ్యూచర్, ఫ్యూయల్ టు ఛార్జ్' పథకం కింద కస్టమర్లు తమ ప్రస్తుత పెట్రోల్ 2 వీలర్ లేదా 4 వీలర్‌కు ఎక్స్ఛేంజ్ విలువను క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా లేదా సందర్శించడం ద్వారా తక్షణమే తనిఖీ చేయవచ్చని ద్విచక్ర వాహన తయారీదారు పేర్కొన్నారు. అదనంగా మ్యాటర్ 5000పై అదనపు ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు రూ.10,000 విలువైన బీమా, రిజిస్ట్రేషన్ ప్రయోజనాలను కూడా అందిస్తోంది. మిషన్ ఎక్స్ఛేంజ్ పథకంతో ద్వారా భారతదేశంలో పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సాయం చేయడమే లక్ష్యమని మ్యాటర్ వ్యవస్థాపకుడు, సీఈఓ మోహల్ లాల్భాయ్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో కంపెనీ తన ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్కు జీవితకాల బ్యాటరీ వారంటీని ప్రవేశ పెట్టింది. మ్యాటర్ ఏరా ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ సెగ్మెంట్‌కు మాన్యువల్ గేర్‌బాక్స్‌ను పరిచయం చేసింది. ఇందులో ఎకో, సిటీ మరియు స్పోర్ట్ అనే మూడు రైడింగ్ మోడ్లతో యాడ్ చేయబడిన 4-స్పీడ్ ట్రాన్స్మిషన్ ఉంటుంది. ఈ సెటప్ వైవిధ్యమైన రైడ్ కాంబినేషన్లను అనుమతిస్తుంది. సాధారణంగా సాంప్రదాయ ఈవీలు అందించే దానికంటే ఎక్కువ డైనమిక్ అనుభవాన్ని కోరుకునే రైడర్లను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఏరా బైక్‌లు లిక్విడ్-కూల్డ్ పవర్ ట్రెయిన్‌తో వస్తాయి. అందువల్ల వేడి పరిస్థితులలో మోటారు మరియు బ్యాటరీ పనితీరును కొనసాగించడానికి అనుమతిస్తుంది. ఏరా 5 కేడబ్ల్యూహెచ్, ఐపీ67-రేటెడ్ బ్యాటరీతో కూడా వస్తుంది. ఇది ఒకే ఛార్జ్ పై 172 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ 2.8 సెకన్లలోపు 0 నుండి 40 కి.మీ వేగాన్ని అందుకుంటుంది. మ్యాటర్ ఏరాలో నావిగేషన్, మీడియా, కాల్స్, ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్స్‌కు మద్దతు ఇచ్చే ఏడు అంగుళాల టచ్ స్క్రీన్ డ్యాష్ బోర్డ్ ఉంది. ఈ బైక్లో హెరీమ్ ఛార్జింగ్ కోసం 5 ఎంపీ సాకెట్లకు అనుకూలమైన స్టాండర్డ్ ఆర్బోర్డ్ ఛార్జర్ కూడా ఉంది. రియల్ టైమ్ డేటా యాక్సెస్, రిమోట్ లాకింగ్, జియో-ఫెన్సింగ్, మెయిటెనెన్స్ అలెర్ట్స్‌ను అందించే మొబైల్ యాప్ ఈ బైక్ ప్రత్యేకతలుగా ఉన్నాయి.

# వావ్.. ఉద్యోగం పోగొట్టుకున్న తర్వాత కూడా ప్రభుత్వం జీతం చెల్లిస్తుంది!




ప్రపంచంలోని అత్యంత సంతోషకరమైన దేశాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం దాని సామాజిక భద్రతా వ్యవస్థ. ప్రభుత్వం దాని పౌరుల అవసరాలను పూర్తిగా చూసుకుంటుంది. అది ఆరోగ్యం, విద్య లేదా నిరుద్యోగం కావచ్చు. దీని కారణంగా ప్రజలు మానసిక ఒత్తిడి లేకుండా ముందుకు.. ప్రపంచంలోని అనేక దేశాల విధానాలు వారి పౌరులకు చాలా ప్రయోజనకరంగా ఉన్నాయి. నార్వేలో అలాంటి ఒక ప్రత్యేకమైన వ్యవస్థ అమలు అవుతోంది. ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే, అతను ఖాళీగా కూర్చోవలసిన అవసరం లేదు. నార్వే ప్రభుత్వం అటువంటి నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందిస్తుంది. తద్వారా వారు ఎటువంటి ఒత్తిడి లేకుండా వారి తదుపరి ఉద్యోగాన్ని వెతుక్కోవచ్చు.

**ఉద్యోగం పోయినా ఆదాయం వస్తుంది:**

నివేదికల ప్రకారం.. నార్వేజియన్ ప్రభుత్వం తన పౌరులకు 'నిరుద్యోగ భత్యం', అంటే నిరుద్యోగ భృతిని అందిస్తుంది. దీని అర్థం ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే వారు ప్రతి నెలా ప్రభుత్వం నుండి నిర్ణీత మొత్తంలో డబ్బును అందుకుంటూనే ఉంటారు. ఆ వ్యక్తికి మరొక ఉద్యోగం దొరికే వరకు లేదా ఒక నిర్దిష్ట కాలపరిమితి పూర్తయ్యే వరకు ప్రభుత్వం ఈ సహాయం అందిస్తుంది.

**ఎంత జీతం వస్తుంది?**

ఈ పథకం కింద నిరుద్యోగికి అతని మునుపటి జీతం ఆధారంగా 62.4% వరకు మొత్తం లభిస్తుంది. అంటే, మీరు మీ మునుపటి ఉద్యోగంలో రూ. లక్ష పొందుతూ ఉంటే నిరుద్యోగంలో కూడా మీరు ప్రభుత్వం నుండి దాదాపు రూ. 62,000 పొందవచ్చు. అయితే, దీనికి కొన్ని షరతులు ఉన్నాయి.

**పరిస్థితులు ఏమిటి?**

ఆ వ్యక్తి గత 12 నెలల్లో కనీసం స్థిర ఆదాయాన్ని సంపాదించి ఉండాలి. అతను తన స్వంత ఇష్టానుసారం తన ఉద్యోగాన్ని వదిలి వెళ్ళకూడదు. ఆ వ్యక్తి నిరంతరం కొత్త ఉద్యోగం కోసం వెతుకుతూ ఉండాలి. ఈ ప్రయోజనం ఎంతకాలం అందుబాటులో ఉంటుంది? నార్వే ప్రభుత్వం ఈ ప్రయోజనాన్ని 2 సంవత్సరాల పాటు అందిస్తుంది. కానీ అది ఆ వ్యక్తి ఉద్యోగం కోల్పోయే ముందు ఎంత కాలం, ఎంత ఆదాయం సంపాదించాడనే దానిపై ఆధారపడి ఉంటుంది. అలాగే, నిరుద్యోగ భృతి పొందుతున్న వ్యక్తి కొత్త ఉద్యోగం కోసం నిజంగా ప్రయత్నిస్తున్నారని నిరూపించడానికి ఉద్యోగ కోసం వెతుకున్న ఆధారాలు, ఇంటర్వ్యూల గురించి సమాచారాన్ని కాలానుగుణంగా అందించాల్సి ఉంటుంది.

**నార్వేజియన్ వ్యవస్థ ఎందుకు ప్రత్యేకమైనది?**

నార్వే ప్రపంచంలోని అత్యంత సంతోషకరమైన దేశాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం దాని సామాజిక భద్రతా వ్యవస్థ. ప్రభుత్వం దాని పౌరుల అవసరాలను పూర్తిగా చూసుకుంటుంది. అది ఆరోగ్యం, విద్య లేదా నిరుద్యోగం కావచ్చు. దీని కారణంగా ప్రజలు మానసిక ఒత్తిడి లేకుండా ముందుకు సాగడానికి ప్రయత్నిస్తారు. అలాగే వ్యవస్థపై వారి నమ్మకం చెక్కుచెదరకుండా ఉంటుంది.

# ఇక పోస్టల్ పిన్‌కోడ్‌కు స్వస్తి.. భారత పోస్టల్ శాఖ కొత్త అడ్రస్సింగ్ వ్యవస్థ




పోస్టల్ పిన్‌కోడ్‌లో కీలక మార్పులు జరగనుంది. మీరు చివర్లో మీ చిరునామా ఇచ్చినప్పుడు పిన్ కోడ్ వల్ల ఉపయోగం ఏమిటో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పిన్ కోడ్ అనేది భారతదేశంలోని ఒక ప్రాంతాన్ని లేదా ప్రదేశాన్ని గుర్తించడానికి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన 6 అంకెల సంఖ్య. ఇది ఏ కొరియర్ వ్యక్తిని మీ చిరునామాకు ఖచ్చితంగా మళ్లించదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, భారత పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఒక కొత్త అడ్రస్సింగ్ సిస్టమ్‌ను విడుదల చేసింది. దీనికి డిజిపిన్ అని పేరు పెట్టారు. దీని ఉద్దేశ్యం దేశంలోని ఏ మూల ఖచ్చితమైన చిరునామాను డిజిటల్ రూపంలో అందించడం. ఈ కొత్త వ్యవస్థ అంటే ఏమిటి? మీరు మీ డిజిపిన్‌ను ఎలా కనుగొనవచ్చో తెలుసుకుందాం.

**డిజిపిన్ అంటే ఏమిటి?**

డిజిపిన్ అనేది ఐఐటీ హైదరాబాద్, ఇస్రో సహకారంతో పోస్టల్ శాఖ అభివృద్ధి చేసిన కొత్త డిజిటల్ అడ్రస్ సిస్టమ్. ఈ వ్యవస్థ ఉద్దేశ్యం భారతదేశంలోని ఏ ప్రదేశానికైనా లేదా ప్రదేశానికైనా ఖచ్చితమైన డిజిటల్ గుర్తింపు లేదా ఐడిని అందించడం. ఇది భారత దేశాన్ని సుమారు 4% గ్రిడ్స్ (ఇండ్లు, కార్యాలయాలు, సంస్థలు మొదలైనవాటి)గా విభజిస్తుంది. ఈ ఐడి 10-అక్షరాల కోడ్ డిజిపిన్ అంటారు. ఈ కోడ్ ఏదైనా ప్రదేశం అక్షాంశం, రేఖాంశంపై ఆధారపడి ఉంటుంది. ఈ వ్యవస్థ సహాయంతో ఏదైనా వీధి లేదా గ్రామం ఖచ్చితమైన చిరునామాను సులభంగా కనుగొనవచ్చు. ఇప్పుడు ఏ కొరియర్ లేదా ఏ వ్యక్తికి మీ చిరునామాను చేరుకోవడంలో ఎటువంటి సమస్య ఉండదు.

**ఇది పిన్‌కోడ్ నుండి భిన్నంగా..**

డిజిపిన్, పిన్‌కోడ్ రెండూ చిరునామాలను గుర్తించడానికి ఉపయోగించినప్పటికీ, వాటి పని విధానం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. పిన్‌కోడ్ అనేది చాలా పెద్ద ప్రాంతాన్ని గుర్తించే 6 అంకెల సంఖ్య. డిజిపిన్ అనేది భారతదేశంలోని ఏదైనా ప్రదేశం ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించడంలో సహాయపడే డిజిటల్ స్థాన వ్యవస్థ. పిన్‌కోడ్ 6 అంకెలతో కూడినట్లే, డిజిపిన్ అనేది 10 అక్షరాల ప్రత్యేక కోడ్. ఈ వ్యవస్థలో మొత్తం దేశం 4ఐ4 మీటర్ల గ్రిడ్‌గా విభజించారు. దీని తరువాత, ప్రతి భాగానికి 10 అక్షరాల ప్రత్యేక కోడ్ అందిస్తారు. మొత్తంమీద డిజిపిన్ మరింత ఖచ్చితమైన స్థానాన్ని ఇస్తుంది. అయితే పిన్‌కోడ్ ప్రాంతం గురించి సమాచారాన్ని మాత్రమే ఇస్తుంది.

విజేత



# విచక్షణ కోల్పోయిన అభిమానం



ఒకప్పుడు అభిమానం అనేది ఆదరణ, ప్రేమ, గౌరవభావాలతో ఉండేది. కానీ, ఇప్పుడు అది తన పరిధులు, పరిమితులను దాటి మానసిక రోగంగా మారింది. విచక్షణ కోల్పోయి ప్రాణాల మీదికి తెచ్చే ఫ్యానిజంగా రూపాంతరం చెందింది. మన దేశంలో ఇటీవల జరిగిన కొన్ని దురదృష్టకర ఘటనలే అందుకు తార్కాణం. కొన్ని నెలల కిందట హైదరాబాద్‌లోని ఓ సినిమా థియేటర్‌లో నటులను చూసేందుకు వేల మంది అభిమానులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఓ మహిళ మరణించింది. ఆమె కుమారుడు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. సెలబ్రిటీలను చూసేందుకు జనం ఎగబడటం, థియేటర్ యాజమాన్యం సరైన భద్రతాచర్యలు చేపట్టకపోవడం, ప్రభుత్వ యంత్రాంగ నిర్లక్ష్యం ఫలితంగా ఓ కుటుంబం ఛిన్నాభిన్నమైంది. తాజాగా బెంగళూరులో లక్షల మంది పాల్గొన్న క్రికెట్ విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 11 మంది మరణించారు. తమ అభిమాన టీం గెలిచిన ఆనందాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వెళ్లిన 50 మందికిపైగా గాయపడ్డారు. ఇలాంటి దుర్ఘటనల్లో తప్పెవరిది? గుడ్డిగా సెలబ్రిటీలను ఆరాధించే అభిమానులదా? భద్రతా చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వ యంత్రాంగాలదా? కార్యక్రమాలు నిర్వహించే ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలదా? తప్పెవరిదైనా కావచ్చు.. చాలా మంది ఫ్యానిజానికి బానిసై తమ వ్యక్తిత్వాన్ని, వ్యక్తిగత జీవితాన్ని కోల్పోతున్నారు. 'నేను ఎవరు?' అనే ప్రశ్నకు 'ఫలానా సెలబ్రిటీ అభిమాని' అని చెప్పుకొనేందుకు వెంపర్లాడుతున్నారు. చదువు, కెరీర్, కుటుంబ బాధ్యతల కంటే సినిమా రిలీజ్, హీరో, క్రికెట్ తదితర విషయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. సెలబ్రిటీ ట్రస్టైల్, డైలాగ్‌లు, దుస్తులు, మాట్లాడే తీరు అన్నింటినీ అనుకరిస్తూ, మరో ప్రపంచంలో బతుకుతూ తమ జీవితాన్ని పూర్తిగా మరచిపోతున్నారు. విదేశాల్లో అభిమాన సంస్కృతి ఇలా ఉండదు. వన్డే ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు కోసం అక్కడి అభిమానులు రోడ్డెక్కలేదు. న్యూజిలాండ్, అమెరికాలోనూ అంతే. అక్కడ అభిమానాన్ని ఆచరణాత్మకంగా, సమతుల్యంగా చూస్తారు. విదేశాల్లో అభిమానం ఒక అనుభవమే. కానీ, మన దేశంలో అది బానిసత్వంగా మారుతున్నది. అక్కడ సెలబ్రిటీలు కూడా దేవుళ్లలా కాదు, ప్రజల్లో ఒకరిలా మాత్రమే ఉంటారు. ఒకరిని చూసి ఊగిపోయేముందు 'నేనెందుకు హీరో కాలేను?' అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మీరు కూడా ఏదో ఒక రంగంలో మేటి కావచ్చు కదా! ఆ రంగంలో మీరెందుకు హీరో కాలేరు? వాళ్లు శ్రమించారు.. క్రికెటర్లయ్యారు. వీళ్లు కష్టపడ్డారు.. నటులయ్యారు. వాళ్లు కొత్త దారులు వెతికారు.. నాయకులయ్యారు. ప్రయత్నిస్తే మీరెందుకు సాధించలేరు? వాళ్ల విజయాలను చూసి స్ఫూర్తి పొందడంలో తప్పు లేదు. కానీ, వాళ్ల కోసం జీవితాన్ని పణంగా పెట్టడం తప్పు. అభిమానం మార్గనిర్దేశం కావాలే తప్ప, మరణం కాకూడదు. మీ జీవిత లక్ష్యాలు, మీ కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తు కోసం శ్రమించండి. మీ లక్ష్యాలు, కష్టాలు, స్వప్నాలను గౌరవించండి. యువత మారితేనే దేశం మారుతుంది.

# అదానీకి ఎల్ఐసీ పలహారం




జీవితబీమా తప్పనిసరి అనే భావన స్థిరపడిపోయిన రోజులివి. అందుకే ఇప్పుడు బీమా అనేది బిగ్ బిజినెస్ జాబితాలోకి చేరిపోయింది. ఆర్థిక సరళీకరణలు వచ్చేవరకూ బీమా రంగంలో భారతీయ జీవిత బీమా (ఎల్ఐసీ) సంస్థ ఏకచ్ఛత్రాధిపత్యం చెలాయించేది. 2000 సంవత్సరంలో ప్రైవేటు కంపెనీలను బీమాలోకి అనుమతించడంతో ఇబ్బడిముబ్బడిగా కంపెనీలు వచ్చాయి. అయినా ఎల్ఐసీదే అగ్ర స్థానం. ప్రభుత్వానికి ఎల్ఐసీ భారీగా డివిడెండ్లు, లాభాలు చెల్లించడమే కాకుండా రుణ నిర్వహణలోనూ తోడ్పడుతుంది. ఇది సంస్థ పట్ల ప్రజల నమ్మకానికి అద్దంపట్టే సంగతి. కానీ, ఇప్పుడు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఈ బంగారు బాతును తమ ప్రియతమ వాణిజ్యవేత్త అదానీ సేవకు వినియోగిస్తున్నది. పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలోని ఈ సంస్థలోకి ప్రైవేటు పెట్టుబడులను అనుమతించడం ఒక ఎత్తయితే ఇప్పుడు సంస్థ పెట్టుబడులను ప్రైవేటు కంపెనీ చేతుల్లో పెట్టడం మరొకెత్తు. అదానీ పోర్టు కంపెనీ ఇటీవల జారీచేసిన రూ.5,000 కోట్ల బాండ్లను గుండుగుత్తగా ఎల్ఐసీ కొనుగోలు చేయడంపై మార్కెట్‌లో దుమారం చెలరేగింది. ఆ బాండ్లను కొనుగోలు చేసేందుకు సంస్థాగత పెట్టుబడిదారులెవరూ ముందుకురాని ప్రతికూల పరిస్థితుల్లో ఈ నిధులను బాండ్ల పేరిట మళ్లించడం గమనార్హం. ఇది పెట్టుబడి నిర్ణయంగా కాకుండా సమస్యల సుడిగుండంలో ఉన్న సంస్థను బయటపడేసేందుకు అందిస్తున్న ఆపన్నహస్తంగా కనిపిస్తున్నది. ఇంకా సూటిగా చెప్పాలంటే ఎల్ఐసీ లోగోలోని రెండు చేతుల మధ్య ప్రాణదీపాన్ని తీసేసి అదానీ గ్రూపును పెట్టడం తప్ప మరోటి కాదు. ఎవరూ నమ్మని సంస్థను ఎల్ఐసీ మాత్రం ఎందుకు గుడ్డిగా నమ్మాలి? అదానీ గ్రూపులో ఎల్ఐసీ పెట్టుబడులు పెట్టడం ఇదే మొదటిసారి కాదు. ఈ సరికే అవి రూ.60 వేల కోట్లు దాటాయి. ఇప్పుడు మరో ఈవిధే నిధులు అందిస్తున్నారు. అదానీ గ్రూప్ బాండ్లకు చెల్లించబోయే 7.7 శాతం వడ్డీ మహా ఎక్కువ అన్నట్టుగా ఎల్ఐసీ అధికారులు సెలవిస్తున్నారు. రిస్క్‌తో రాబడి సరిపోలడం లేదనేదే మార్కెట్ విశ్లేషణ. రేపు అదానీ గ్రూపు అప్పుల భారం మోయలేనిపోతే బీమా పాలసీదారుల నష్టాలకు ఎవరు జవాబు చెప్తారు? బీజేపీ ఒక పథకం ప్రకారం ప్రజల సంపదను అడ్డూఅదుపు లేకుండా ప్రైవేటు జేబుల్లో పెడుతున్నదనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి? ఎల్ఐసీ భారత ప్రజల సంస్థ. అందులో ఉండేది ప్రజల సొమ్ము. దానిని ప్రమాదకరమైన రీతిలో ప్రైవేటుపరం చేయడం ఏ మాత్రం భావ్యం కాదు. కార్పొరేట్లకు కొమ్ముకాసే బీజేపీ పాలనలో ఎల్ఐసీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ గ్రూప్‌కు ఏటీఎంగా మారడం విచారకరం.

# మూడేండ్లకే గ్యారెంటీ లేదు!



మరో పదిహేను రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరు నెలల క్రితం ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన మరిచిపోయారు. ఎవరూ గుర్తు చేసే పరిస్థితి లేదు. ఇప్పుడు గ్రామాల్లో సర్పంచ్ కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. 15 రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తామని, తమ సత్తా చూపిస్తామని మీడియా సమావేశంలో సవాల్ చేసినవాళ్లు తోక ముడిచారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ఏమవుతుందో, ఫలితాలెలా ఉంటాయో అన్నది అందరికన్నా అధికారంలో ఉన్నవాళ్లకే బాగా తెలుసు. అందుకే వాళ్లు ఎన్నికల ఊసెత్తడం లేదు. పదిహేను రోజుల మాట దేవుడెరుగు, ఇంకా మిగిలి ఉన్న మూడేండ్ల కాలంలో కూడా ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం కాంగ్రెస్ సర్కారుకు లేదు. కాంగ్రెస్ ఎప్పుడు అధికారంలో ఉన్నా పంచాయతీ ఎన్నికల నిర్వహణ పట్ల ఆసక్తి చూపదు. 'ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్‌లు అందరూ మా వారే' అని టీడీపీ ఆవిర్భావానికి ముందు సీఎంగా ఉన్న టి.అంజయ్య ప్రకటించారు. పంచాయతీ ఎన్నికలు ఎలాగూ పార్టీ రహితంగా జరుగుతాయి. అంజయ్య తరహాలో 'గెలిచినవాళ్లంతా మా వాళ్లే' అని చెప్పుకోనైనా ఎన్నికలు జరపవచ్చు. కానీ, రేవంత్ ప్రభుత్వం ఆ ధైర్యం కూడా చేయడం లేదు. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఇంతటి వ్యతిరేకతను గతంలో ఏ ప్రభుత్వమూ మూటగట్టుకోలేదు. ఆరు గ్యారెంటీల అమలు మాట దేవుడెరుగు, బీఆర్ఎస్ అమలుచేసిన పథకాలు సైతం ప్రజలకు అందడం లేదు. విద్యు త్తు కోతలను ప్రజలకు తిరిగి రుచి చూపిస్తున్నారు. హామీల అమలుకు దిక్కు లేదు.. పంచాయతీ ఎన్నికల మాట ఎలా ఉన్నా, అసలు రాష్ట్రంలో పాలన ఉందా? అనే అనుమానం కలుగుతున్నది. రిటైరై ఏడాది గడిచినా ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్ దక్కడం లేదు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, అప్పులు చేద్దామన్నా ఎవ్వరూ నమ్మడం లేదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభల్లో చెప్తున్నారు. ఓ వైపు అప్పు కోసం వెళ్తే చెప్పులు ఎత్తుకెళ్లే దొంగలా చూస్తున్నారని గత నెలలోనే చెప్పిన ఆయన, రాష్ట్రావతరణ వేడుకల్లో మాత్రం 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తానని ప్రగల్భాలు పలికారు. నెల రోజుల్లో తెలంగాణలో ఏం మారిందో మరి? సీఎంకు ఉపన్యాసాలు రాసిచ్చే పీఆర్వోలు మారి ఉండవచ్చు. అంతేతప్ప, చెప్పులు ఎత్తుకెళ్లే దొంగల స్థితి నుంచి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చే పునాదుల నిర్మాణమే జరగలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారం, కాంగ్రెస్ హై కమాండ్‌ను మచ్చిక చేసుకోవడం, కాంగ్రెస్ సీనియర్ల బలహీనతలపై సీఎంకు బాగానే అవగాహన ఉండవచ్చు. కానీ, తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చే వ్యూహం, అవగాహన, ప్రణాళిక ఆయన వద్ద లేవు. కోటి మంది మహిళలను వచ్చే మూడేండ్లలో కోటీశ్వరులను చేసేస్తామని హామీ కూడా ఇచ్చేశారు. కల్యాణలక్ష్మితోపాటు ఇస్తామన్న తులం బంగారం అడిగితే డబ్బులు లేవని చెప్తున్నారు. తులం బంగారం ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ, మూడేండ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తారట. విజన్-2047 కూడా రేవంత్‌రెడ్డి సొంత డైలాగ్ కాదు. ఈ ప్రచారం రేవంత్‌రెడ్డికి తెలియదని కాదు. 'నేను ఫొటోలు దిగి ఎవరికో నిరూపించాల్సిన అవసరం లేదు' అని చెప్తున్నారు తప్ప, అపాయింట్‌మెంట్ సాధించి ఆ ప్రచారానికి మాత్రం ఆయన చెక్ పెట్టలేకపోతున్నారు. వచ్చే మూడేం డ్లు తన పదవికే గ్యారెంటీ లేని ముఖ్యమంత్రి 2047 నాటికి, అంటే ఇంకో 22 ఏండ్లలో ఏం చేస్తారో చెప్తున్నారు. ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే అదే అద్భుతం. చంద్రబాబు అయినా, మరో ప్రాంతీయ పార్టీ నాయకుడు అయినా విజన్-2020, విజన్-2047 అని ఏం చెప్పినా చెల్లుబాటు అవుతుంది. అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీ వారి చేతుల్లోనే ఉంటుంది. మరో 50 ఏండ్ల తర్వాత విజన్ గురించి కూడా వాళ్లు చెప్పుకోవచ్చు. కాంగ్రెస్‌లో హై కమాండ్ ఇష్టాలే తప్ప, సొంత ఇష్టాయిష్టాలు ఏముంటాయి? 'రాష్ట్ర అధికారిక చిహ్నంలోని చార్మినార్, కాకతీయ తోరణాలు రాచరికానికి చిహ్నాలు. నాకు నచ్చలేదు. వాటిని మారుస్తాను' అని అధికారంలోకి రాగానే సీఎం ప్రకటించారు. హై కమాండ్ అక్షింతలతో ఆ మార్పు నిరవధిక వాయిదా పడింది. అధికార చిహ్నంపైనే అధికారం లేని సీఎం 2047 వరకు ఏం చేస్తారో చెప్పడం హాస్యాస్పదం. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేద్దురు కానీ, ముందు ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు చెల్లించండి.

# నీళ్లిచ్చినందుకా నోటీసులు?



ఎన్నడూ పారని కాల్వలు నిండుగా పారుతున్నాయి. బీడువారిన పొలాలన్నీ పచ్చగా కళకళలాడుతున్నాయి. తద్వారా పంటలు విరివిగా పండుతున్నాయి. రైతుల ముఖాల్లో చిరునవ్వులు విరబూస్తున్నాయి. రైతుల ఆదాయం ఇప్పుడు రెండింతలైంది. దీనికి కారణం ఎవరో వారికీ తెలుసు. కానీ, ఆ వాస్తవాన్ని కప్పిపుచ్చడానికి ప్రభుత్వంతో పాటు కొన్ని పత్రికలూ ప్రయత్నిస్తున్నాయి. బృహత్తర పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆదినుంచీ ఇదే రాద్ధాంతం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాలికి బలపం కట్టుకుని మరీ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే, ఆయనంటే గిట్టనివారు పనిగట్టుకొని మరీ విషప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు పాలించింది కాంగ్రెస్, టీడీపీలే. ఆ పార్టీలు పేరుకే ప్రాజెక్టులు కట్టాయి. కానీ, నీళ్లు మాత్రం ఇయ్యలేదు. నీళ్లు లేనిచోట ప్రాజెక్టులు కట్టి తెలంగాణను మాయజేశారు. మా పాలమూరును దత్తత తీసుకున్నా కమ్మెడు నీళ్లు ఇయ్యలే. గోదావరి, కృష్ణమ్మల ఒడ్డునే ఉన్న బిడ్డల గొంతు తడపలేకపోయారు ఆ మహా నేతలు. ఇదీ నాటి తెలంగాణ దీనస్థితి. 'మా నీళ్లు మాగ్గావాలె' అనే నినాదం ఎత్తిపట్టి, ఎలుగెత్తి చాటింది కేసీఆరే. మహోత్తర ఉద్యమంతో తెలంగాణను సాధించారు. ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని నడిపించారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు.. ఆ తర్వాత పరిస్థితులను పరికించి చూస్తే తెలిసిపోతుంది కేసీఆర్ ఏం సాధించారనేది. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సారెస్పీ అరువై ఏండ్ల చరిత్రను చూడండి. ఒక్క పంటకూ నీరందించని దుస్థితి. అదే ఎస్సారెస్పీ ఇప్పుడు రెండు తరి పంటలకూ నీరందిస్తున్నది. ఇదెలా సాధ్యమైంది? తెలంగాణలో పంట ఉత్పత్తి ఎలా పెరిగింది? అప్పుడు లేనిది, ఇప్పుడెలా సాధ్యమవుతున్నది. వీటన్నింటికీ సమాధానం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటే. దాని ఫలితంగానే నాడు పల్లేర్లు మొలిచిన రేగళ్లలో నేడు గోదారి పరవళ్లు తొక్కుతున్నది. తెలంగాణ వరదాయిని అనే పేరును గోదావరి సార్థకం చేసుకుంటున్నది. అయినప్పటికీ ఈ ఫలితాలన్నింటినీ విస్మరిస్తూ రాజకీయ బేహారులు, కుహనా మేధావులు కాళేశ్వరంపై కక్షగడుతున్నారు, విష ప్రచారాలకు దిగుతున్నారు. తిప్పిపోతలని, కరెంటు చార్జీల భారమని, నిర్వహణ అసాధ్యమని అవాకులు, చెవాకులు పేలుతున్నారు. దీనికి కార ణం లేకపోలేదు. దశాబ్దాలుగా తాము సాధించలేని ప్రగతిని కేసీఆర్ పదేండ్లలో సాధించారని, మండుటెండల్లో మత్తళ్లు దుంకించారని, జలఫలాలను తెలంగాణ రైతాంగానికి అందించారనీ ఉమ్మడి ఏపీలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేసేనాటికి ప్రధాన జలాశయం 12 టీఎంసీల సామర్థ్యం తగ్గిపోయింది. కాల్వలన్నీ పూర్తయ్యేసరికి మరో 10 టీఎంసీల సామర్థ్యం తగ్గింది. ఇక ఎస్సారె-స్పీ స్టేజ్-1లో అంటే ఎల్ఎండీకి ఎగువన ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాల్వ 0-146 కిలోమీటర్ల వరకు 4,62,920 ఎకరాలు, దిగువన అంటే కాకతీయ కెనాల్ 146-284 కిలోమీటర్ల వరకు 5,05,720 ఎకరాలు, మొత్తంగా 9,68,640 ఎకరాల ఆయకట్టుకు నీరందించాల్సి ఉన్నది. అందులో 1/3 తరి, 2/3 మెట్ట పంటలకు నీరందేలా ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ, ఉమ్మడి పాలనలో ఏనాడూ స్టేజ్-1లో ఆ ఆయకట్టుకు నీరందించిన దాఖలాల్లేవు. ప్రాజెక్టు చరిత్రలో వానకాలం, యాసంగి కలిపినా మొత్తంగా 9 లక్షల ఎకరాలు దాటలేదంటే ఆ ప్రాజెక్టు దుస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఎస్సారెస్పీ మొదటి దశ ఆయకట్టుకే దిక్కు లేదంటే 1984లో రెండో దశ చేపట్టారు. కాకతీయ కాల్వను 284 కిలోమీటర్ల నుంచి 347 కిలోమీటర్లకు విస్తరించి మరో 4,40,000 ఎకరాలకు నీరందించాలని నిర్ణయించారు. రాష్ట్ర ఏర్పాటు నాటికి ఆ పనులేవీ పూర్తికాలేదు. మరోవైపు పూర్తయిన కాల్వలు సైతం నీళ్లివ్వకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ప్రాజెక్టు కింద ప్రతిపాదించిన ఆయకట్టు అంతా కాగితాలపై తప్ప, వాస్తవంలో నాలుగైదు లక్షల ఎకరాలకు నీళ్లు పారడమే గగనమైంది. నిజాంసాగర్ కింద ఉన్న ఆయకట్టుదీ అదే దుస్థితి. చెరువుల కింద ఆయకట్టూ అంతమాత్రమే. కాళేశ్వరం పూర్తయిన తర్వాత స్టేజ్-1, స్టేజ్-2ల ద్వారా ప్రాజెక్టు కింద మొత్తం ఆయకట్టుకు రెండు పంటలకు నీరందుతున్నది. కేంద్రప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టు డీపీఆర్‌లో 18.25 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, వరదకాల్వ, సింగూరు ప్రాజెక్టుల కింద 18.82 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమే. కాళేశ్వరం ద్వారా తొలి ప్రయోజనం పొందేది, ప్రస్తుతం లబ్ధి పొందుతున్నది కూడా పైన పేర్కొన్న ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టు రైతాంగమే. ఆ ప్రాజెక్టుల్లో నీటి సరఫరాకు కాల్వల వ్యవస్థ సిద్ధంగా ఉండటమే అందుకు కారణం. పదేండ్లలో రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు మూడు రెట్లు పెరుగడానికి కాళేశ్వరం ప్రాజెక్టు దోహదం చేసిందనేది అక్షర సత్యం. వ్యవసాయ ఉత్పత్తులే కాదు, చేపల ఉత్పత్తి కూడా అదే స్థాయిలో పెరిగింది. ప్రజల ఆదాయం పెరిగినందువల్ల పరోక్ష పన్నుల రూపంలో కూడా గణనీయమైన ఆదాయం రాష్ట్ర ఖజానాకు చేరుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా రాబోయే వందేండ్ల వరకు హైదరాబాద్ నగరానికి నీటికి ఢోకా లేదు. తెలంగాణ ప్రగతిలో కీలకమైన కాళేశ్వరాన్ని చూసి ఓర్వలేక కొందరు.. తెలంగాణ బీళ్లకు నీళ్లు పారడం చూడలేక ఇంకొందరు.. దశాబ్దాల ఉమ్మడి పాలనా వైఫల్యాలను ఎత్తిచూపుతున్నదనే ఆక్రోశం.. తమ అసమర్థతను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో మరికొందరు రాజకీయ బేహారులు, అవకాశాల కోసం ఆ రాజకీయ నేతల పంచన చేరిన కుహనా మేధావులు ఇంకొందరు.. అంతా కలిసి ప్రాజెక్టుపై ముప్పేట దాడి చేస్తున్నారు. కట్టుకథలతో అప్రతిష్ట పాల్జేయాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ఎన్ని కుట్రలు చేయాలో అన్నీ చేస్తున్నారు. ఇప్పుడు మేడిగడ్డ బరాజ్ వంతు వచ్చింది. ఆ ఘటనను సాకుగా చూపి మొత్తంగా ప్రాజెక్టే నిరర్థకమనే విష ప్రచారాన్ని మళ్లీ ప్రారంభించారు. తెలంగాణ వ్యతిరేక శక్తులన్నీ కలిసి ఏకంగా కేసీఆర్‌ను దోషిగా చూపాలనే కుట్రలకు తెరలేపాయి. అందులో భాగంగానే ఈ కమిషన్ విచారణ, కేసీఆర్‌కు నోటీసులు. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ప్రజలను భ్రమల్లో కొంతకాలం ఉంచవచ్చేమో కానీ, ఎల్లకాలం ఉంచడం ఎవరితరమూ కాదు. ఎవరెన్ని విధాలుగా దుష్ప్రచారం చేసినా కేసీఆర్ రూపొందించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రగతి రథచక్రం. ఇది అక్షర సత్యం.

# మనుషులు మాయం మృతదేహాలు దహనం



మనది ప్రజాస్వామ్య దేశమని గొప్పగా చెప్తుంటాం. ప్రజాస్వామిక హక్కులేమో గానీ ప్రాథమిక హక్కుల ఫలాలు కూడా అందుకోలేకపోతున్నాం. మన దేశంలో అలాంటి పాలన సాగుతున్నది. ఇప్పటికే నక్సలైట్ల పేరిట 18 వేల నుంచి 20 వేల మందిని ఎన్‌కౌంటర్ చేశారని చరిత్ర చెప్తున్నది. నక్సలైట్ ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వాల అణచివేత రూపాలు మారుతున్నాయే తప్ప, హత్యాకాండలు మాత్రం ఆగడం లేదు.నారాయణపూర్‌లో 2025 మే 21న జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు చనిపోయారని ప్రభుత్వం చెప్తున్నది. కానీ, అది ఎన్‌కౌంటర్ కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. సజీవంగా పట్టుకున్న నంబాల కేశవరావును చిత్రహింసలు పెట్టి ప్రభుత్వం కాల్చిచంపిందనే ఆరోపణలు వస్తున్నాయి. ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలేనని హక్కుల సంఘాలు దశాబ్దాల నుంచి దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నాయి. అయినా ప్రభుత్వాల్లో చలనం రావడం లేదు. అయితే, 1995లో మధుసూదన్‌రావు హత్య తర్వాత ఉమ్మడి ఏపీ న్యాయస్థానంలో సుదీర్ఘ న్యాయపోరాటం జరిగింది. తత్ఫలితంగా విస్తృత ధర్మాసనం ఒక కీలక తీర్పు వెలువరించింది. ఆ తీర్పు ఫలితంగా ఎన్‌కౌంటర్ల హత్యాకాండలు ఆగిపోతాయని భావించాం. కానీ, ఆ తీర్పును నిలిపివేయాలని కోరుతూ చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ తీర్పును నిలిపివేస్తూ, దాని స్థానంలో సుప్రీంకోర్టు బలహీనమైన (పీయూసీఎల్ వర్సెస్ మహారాష్ట్ర) తీర్పును ఖరారు చేసింది. నాటినుంచి ఈ ఎన్‌కౌంటర్ల హత్యాకాండలు కొనసాగుతూనే ఉన్నాయి. గతంలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో సుమారు 400 మందికి పైగా ఆదివాసీలు మరణించారు. 2005లో కొనసాగిన సల్వాజుడుంకు మరో రూపమే ప్రస్తుత 'ఆపరేషన్ కగార్'. నాడు ఆదివాసీల బేస్‌క్యాంపులను ఏర్పాటు చేయగా, నేడు దేశంలోని లక్షలాది మంది సాయుధ బలగాలను ఆదివాసీ ప్రాంతాలకు తరలించి సాయుధ బేస్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నారు. దండకారణ్యాన్ని చుట్టుముట్టిన సాయుధ బలగాల చేతుల్లో ఆదివాసీలు చనిపోతూనే ఉన్నారు. ఆదివాసీల హననం తర్వాత అడవిని కార్పొరేట్లకు ప్రభుత్వం పూర్తిగా అప్పగించేస్తుంది. దాంతో ప్రభుత్వ బాధ్యత తీరిపోతుంది. ప్రభుత్వాలకు ఆ కార్పొరేట్ కంపెనీలు వేల కోట్ల రూపాయలు ముట్టచెప్తాయి. కార్పొరేట్లకు ఖనిజ సంపద ఇస్తున్న ప్రభుత్వం.. ప్రజలకు మాత్రం వారి కుటుంబ సభ్యుల మృతదేహాలు కూడా ఇవ్వడం లేదు. ఇదెంత అమానుషం. కుమ్రం భీం పోరాటం తర్వాత నిజాం సర్కారు మానసిక తత్వవేత్త హైమన్‌డార్ఫ్‌ను తీసుకువచ్చి పరిశోధన చేసి మరీ వారి సమస్యలను తీర్చే ప్రయత్నం చేసింది. కానీ, నక్సలైటు ఉద్యమంపై ఏ ప్రభుత్వమూ అటువంటి పరిశోధన చేయలేకపోయింది. అందుకు బదులుగా నిరంతరం అణచివేతనే నమ్ముకున్నది. అందువల్ల ఆ ఉద్యమం మరింతగా విస్తృతమై ఏదో ఒక రూపంలో, ఏదో ఒక పేరిట 17 రాష్ట్రాల్లో ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నది. ప్రభుత్వాలు హత్యాకాండలను నమ్ముకున్నంతగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని విశ్వాసంలోకి తీసుకోలేపోయాయి. అందువల్లనే ఏ ప్రభుత్వమైనా గాని సాయుధ బలగాల ద్వారా వివిధ రకాల ఆపరేషన్లు చేయించడం, ఎన్‌కౌంటర్ల పేరిట శాంతిభద్రతలను కాపాడుతున్నట్టుగా నటిస్తున్నాయి. ప్రభుత్వం ఇటీవల అత్యంత దారుణంగా నంబాల సహా 28 మందిని ఎన్‌కౌంటర్ పేరిట హత్య చేసింది. వారిలో ఏపీ, తెలంగాణకు చెందినవారు ఐదుగురున్నారు. వారి మృతదేహాలను కుటుంబసభ్యులకు ఇవ్వలేదు. పైగా మృతదేహాల కోసం వెళ్లిన కుటుంబసభ్యులు, బంధువులకు కౌన్సెలింగ్ పేరిట భయానక వాతావరణాన్ని సృష్టించడం అత్యంత ఖండనీయం. పెద్దగా రాజకీయ చైతన్యం లేకపోయినా వారు బలమైన రాజకీయ పోరాటాన్ని కొనసాగించారు. వాళ్లకు తెలిసినంతగా కూడా ప్రభుత్వాలకు తెలియకుండా పోయింది. మనిషి సజీవంగా ఉన్నప్పుడే రాజకీయ అవగాహనతో పోరాటాలు చేస్తాడు. విగతజీవిగా రాజకీయాలేం చేస్తాడు? ఆ మాత్రం తెలియకుండా మృతదేహానికి ఇవ్వాల్సిన గౌరవమర్యాదలు ఇవ్వకపోవడం ఎంత అన్యాయం? 1995-2000 మధ్యలో శవాల స్వాధీన కమిటీ పేరుతో మృతదేహాలకు హక్కులుంటాయని డిమాండ్ చేస్తూ, గౌరవంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన ఘనత తెలుగు ప్రజానీకానికి ఉన్నది. ఆ చైతన్యం నుంచే కుటుంబ సభ్యులందరూ నారాయణపూర్‌కు వెళ్లి తమవారి మృతదేహాల కోసం వారం రోజులు పడిగాపులు కాశారు. కానీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం కాటికాపరి అవతారమెత్తింది. అయితే, ఉద్దేశపూర్వకంగా ఈ మృతదేహాలను రానివ్వకుండా చంద్రబాబు అడ్డుకున్నాడనే ఆరోపణలున్నాయి. ఎక్కడ చనిపోతే అక్కడే దహనం చేస్తే ఉద్యమకారుల దాడుల్లో చనిపోయిన రాజకీయ నాయకులకు స్వగ్రామాల్లో ఎందుకు అంత్యక్రియలు నిర్వహించారు? ఈ ఐదుగురి మృతదేహాల అంతిమ సంస్కారాలు నిర్వహించకుండా ప్రభుత్వం ఎందుకు అడ్డుపడింది? ఇది మావోయిస్టు ఉద్యమ చైతన్యం కాదు. ఒక కుటుంబ మృతదేహానికి సంబంధించిన చైతన్యం. ఆ చైతన్యాన్ని కూడా అణచివేసే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం ఏ ప్రజాస్వామిక హక్కులు, ఏ ప్రాథమిక హక్కులను కాపాడగలుగుతుంది? ఇప్పటికే దేశంలో గాని, రాష్ట్రంలో గాని ప్రాథమిక హక్కులు అమలవుతున్నాయా అంటే కచ్చితంగా చెప్పలేం. రాజకీయ ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా, రాజకీయ పార్టీల అభివృద్ధే దేశాభివృద్ధిగా పాలకులు భావిస్తున్నారు. ప్రభుత్వాలపై విశ్వాసం కోల్పోయిన ప్రజలు ప్రజాస్వామిక విలువల్లో భాగంగా వారి వారి పోరాటాలు, ఆచరణను వాళ్లే నిర్దేశించుకుంటారు. అది వాళ్ల హక్కు కూడా.

# మత్స్యకారులపై కక్షగట్టిన కాంగ్రెస్



తెలంగాణ తొలి ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనా కాలంలో పదేండ్లపాటు కళకళలాడిన రాష్ట్ర మత్స్యరంగం, స్వయంగా ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న మత్స్యశాఖ గడిచిన ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో కునారిల్లుతున్నాయి. ఈ రంగంపై ప్రత్యక్షంగా ఆధారపడిన నాలుగున్నర లక్షల మంది మత్స్యకారులు, పరోక్షంగా ఆధారపడిన వారి కుటుంబ సభ్యులు 20 లక్షల మంది తిండికి నోచుకోక విలవిల్లాడుతున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని మత్స్యకారుల కోసం సరికొత్త పథకాలను ప్రవేశపెట్టి, తమ బతుకులకు మరింతగా భరోసాను కల్పిస్తుందని మత్స్యకారులు గంపెడాశలు పెట్టుకున్నారు. కానీ, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను సైతం కాంగ్రెస్ అటకెక్కించింది. దీంతో మత్స్యకారులు ఇప్పుడు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ మత్స్యరంగం పూర్తి నిర్లక్ష్యానికి గురైంది. తెలంగాణ సిద్ధించాక బీఆర్ఎస్ సర్కారు వినూత్న పథకాలను ప్రవేశపెట్టి మత్స్యకారుల్లో కొత్త ఆశలను చిగురింపజేసింది. అయితే, గత ఏడాదిన్నరగా ఆ ఆశలన్నీ మళ్లీ అడుగంటిపోయాయి. మొత్తంగా మత్స్యరంగమే అగమ్యగోచరంగా తయారైంది. ఎన్నికల వేళ కాంగ్రెస్ వాగ్దానాలను చూసి ఆ పార్టీ అధికారంలోకి వస్తే మత్స్యరంగం అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేస్తుందని మత్స్యకారులు నమ్మారు. తమ బతుకులు మరింతగా మెరుగుపడతాయని ఆశపడ్డారు.. చేపపిల్లల పంపిణీ పథకం కోసం రూ.100 కోట్లను ప్రభుత్వం కేటాయించినట్టు అధికారులు నమ్మబలికారు. గతంలో వలె కాకుండా వినూత్నంగా ఈసారి రెండు దశల్లో 50 శాతం చొప్పున పంపిణీ చేస్తామని, చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. కానీ, మత్స్యశాఖ అధికారులు ప్రకటించిన లెక్కల ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల చేపపిల్లలను మాత్రమే నీటివనరుల్లో వదిలారు. రిజర్వాయర్లలో రొయ్య పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేశారు. గతంలో బీఆర్ఎస్ సర్కారు ఏటా 60-86 కోట్ల చేపపిల్లలను రాష్ట్రంలోని చెరువుల్లో వేసింది. దీంతో గతాన్ని గుర్తుచేసుకొని, ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును చూసి మత్స్యకారులు నెత్తీనోరు బాదుకుంటున్నారు. 2023-24 సంవత్సరంలో పంపిణీ చేసిన చేపపిల్లల బిల్లులను పూర్తిగా చెల్లిస్తేనే తాము 2024-25 సంవత్సరానికి చేపపిల్లలను పంపిణీ చేస్తామని కాంట్రాక్టర్లు తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో స్వయంగా మత్స్యశాఖ డైరెక్టర్ కాంట్రాక్టర్లకు హా మీ ఇచ్చారు. అయినప్పటికీ, గతేడాది పంపిణీ చేసిన 28 కోట్ల చేపపిల్లలకు సంబంధించిన సుమారు రూ.34 కోట్లు ఇప్పటివరకు చెల్లించలేదు. కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను సైతం మత్స్య శాఖ సాకులు చెప్తూ పాటించడం లేదు. రాష్ట్ర మత్స్యరంగానికి వెన్నెముకలా నిలుస్తున్న మత్స్యసహకార సంఘాల వ్యవస్థ ఏడాదిన్నరలో పూర్తిగా నిర్వీర్యమైంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రంలో సుమారు 3,650 మత్స్యసహకార సంఘాల్లో దాదాపు 3 లక్షల మంది మత్స్యకారులు సభ్యులుగా ఉన్నారు. బీఆర్ఎస్ హయాంలో రెండు దశల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాల ఫలితంగా మత్స్యసహకార సంఘాల సంఖ్య 6 వేలకు, సభ్యుల సంఖ్య సుమారు నాలుగున్నర లక్షలకు చేరుకున్నది. మహిళా మత్స్యసహకార సంఘాలతోపాటు మత్స్య మార్కెటింగ్ సొసైటీలను సైతం కొత్తగా ఏర్పాటు చేశారు. ప్రతీ కుటుంబంలో నుంచి 18-60 ఏండ్ల వయసున్న కనీసం ఒక్కరిని అయినా మత్స్యసహకార సంఘాల వ్యవస్థలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకున్నది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కొత్త మత్స్యసహకార సంఘాలను ఏర్పాటు చేయలేదు. సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిగా నిలిపివేసినట్టు ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం అప్పటి ప్రభుత్వం జిల్లాల సంఖ్యను 33కు పెంచగా, అందుకు అనుగుణంగా జిల్లా మత్స్యసహకార సంఘాల వ్యవస్థను కూడా పూర్తిగా పునర్వ్యవస్థీకరించింది. 33 జిల్లాల్లోనూ సహకార సంఘాలను కొత్తగా ఏర్పాటు చేసి, తాత్కాలిక కమిటీలను నియమించింది. సహకార ఎన్నికల చట్టం నిబంధనలకు అనుగుణంగా ఈ సంఘాలకు, రాష్ట్రస్థాయిలో 'తెలంగాణ రాష్ట్ర మత్స్యసహకార సంఘాల సమాఖ్య' (ఫిషరీస్ ఫెడరేషన్) పాలక మండలికి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కాంగ్రెస్ సర్కారును పలుమార్లు ఆదేశించింది. అయినా మత్స్యశాఖ ఉన్నతాధికారులు కుంటిసాకులతో కాలయాపన చేస్తున్నదే తప్ప ఎన్నికలు నిర్వహించడం లేదు. ఉమ్మడి ఏపీలో నిర్లక్ష్యానికి, అణచివేతకు గురైన తెలంగాణ మత్స్యరంగాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు పరిచింది. దేశంలో ఎక్కడా లేని విధంగా 2016 నుంచి 2023 వరకు ఎనిమిది దశల్లో రూ.కోట్ల వ్యయంతో 100 శాతం సబ్సిడీతో ఏటా ఉచితంగా చేపపిల్లలు పంపిణీ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగా రాష్ట్రంలోని చెరువులన్నీ ఎల్లవేళలా నిండుకుండల్లా తొణికిసలాడాయి. ఫలితంగా రాష్ట్రంలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. మత్స్యసహకార సంఘాలను మరింతగా బలోపేతం చేయాలనే సంకల్పంతో 'జాతీయ సహకార ఆర్థిక సంస్థ' (ఎన్సీడీసీ) రుణసాయంతో రూ.వెయ్యి కోట్లతో సమీకృత మత్స్య అభివృద్ధి పథకాన్ని అమలుచేసింది. 'నీలి విప్లవం', 'ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన' లాంటి కేంద్రప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసింది. గత ప్రభుత్వం అమలుపరిచిన ఉచిత చేపపిల్లల పంపిణీ పథకాన్ని అటకెక్కించాలని కాంగ్రెస్ సర్కారు కుట్ర చేస్తున్నది. అందులో భాగంగానే గతేడాది 50 శాతం చేపపిల్లలను మాత్రమే పంపిణీ చేసింది. రాష్ట్రంలోని 26,320 నీటివనరుల్లో 85.60 కోట్ల చేపపిల్లలు, 10 కోట్ల రొయ్యపిల్లలను వదిలేందుకుగానూ రూ.122 కోట్లు కేటాయించాలని మే నెలలోనే ప్రభుత్వానికి మత్స్యశాఖ అధికారులు ప్రతిపాదనలు సమర్పించారు. కానీ, రాష్ట్రప్రభుత్వం దీనిపై ఇప్పటికి స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో ఉచిత చేపపిల్లల పంపిణీ పథకాన్ని అమలు చేయడం సాధ్యం కాదని అధికారులు చేతులెత్తేసే పరిస్థితి తలెత్తింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మత్స్య రంగం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 'ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ఏర్పాటు చేస్తామని స్వయంగా రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోనూ ఈ హామీని పొందుపరిచారు. హామీ ఇచ్చిన రేవంత్ ఇవాళ మత్స్య శాఖ మంత్రిగా ఉన్నారు. ఆ హామీని అమలు చేయాలనే సోయి ముఖ్యమంత్రికి ఉన్నట్టు ఏ కోశానా కనిపించడం లేదు. అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు వివిధ వర్గాలకు అడ్డదిడ్డంగా హామీలు గుప్పించి మోసం చేసినట్టుగానే, మత్స్యకార కుటుంబాలను ఆయన మోసం చేశారు.

## రైతన్నకు శుభవార్త.. ఇక రూ.6000 కాదు, ఏకంగా రూ.9000 పొందవచ్చు!



దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు త్వరలోనే కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పే సూచనలు కనిపిస్తున్నాయి. రైతులకు అందించే పీఎం కిసాన్ యోజన మొత్తాన్ని పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మరి వచ్చే ఆర్థిక ఏడాదికి ప్రవేశపెట్టే బడ్జెట్‌లో దీనిపై నిర్ణయం తీసుకోనున్నారు. రాబోయే కేంద్ర బడ్జెట్ రైతుల ముఖాల్లో చిరునవ్వులు తీసుకురావచ్చు. కేంద్ర ప్రభుత్వం తన అత్యంత ప్రతిష్టాత్మక పథకాలలో ఒకటైన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన (%ూవీ% కిసాన్ యోజన) మొత్తాన్ని గణనీయంగా పెంచాలని పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ ఆలోచన ప్రకారం అంతా జరిగితే రైతులకు ఒక నుంచి రూ.6,000 నుండి రూ.9,000 లేదా అంతకంటే ఎక్కువకు పెరగవచ్చు. రాబోయే ఆర్థిక సంవత్సరం 2026-27 కోసం బడ్జెట్‌ను తయారు చేసే సుదీర్ఘమైన, సంక్లిష్టమైన ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఇది ఆర్థిక మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని బహుళ-స్థాయి ప్రక్రియ. ఆగస్టు-సెప్టెంబర్ నెలల్లో వరుస సమావేశాలు ప్రారంభమవుతాయి. నీతి ఆయోగ్, సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రతినిధులు, వ్యవసాయ రంగంలోని అన్ని వాటాదారులతో సంప్రదింపులు జరుగుతాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 112 కింద తయారు చేయబడిన ఈ వార్షిక ఆర్థిక నివేదిక, రాబోయే సంవత్సరంలో ప్రభుత్వం ప్రజా నిధులను ఎక్కడ, ఎలా ఖర్చు చేస్తుందో నిర్ణయిస్తుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుండి, రైతులకు ఏటా రూ.6,000 ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ మొత్తాన్ని మూడు సమాన వాయిదాలలో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరలు పెరిగినప్పటికీ సమ్మాన్ నిధి మొత్తం మారలేదు.

## వైట్ హౌస్ రహస్యాలు.. క్షిపణులు, అణు బాంబులు కూడా ఏమీ చేయలేవు..!




శ్వేత సౌధం, లేదా వైట్ హౌస్, అమెరికా అధ్యక్షుడి అధికారిక నివాసం. వాషింగ్టన్ డీసీలో ఉన్న ఈ అద్భుత భవనం 18 ఎకరాల్లో విస్తరించి, సకల సౌకర్యాలతో ఇంద్రభవనాన్ని తలపిస్తుంది. ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన ఈ నివాసంలో 132 గదులు, రహస్య సొరంగాలు, బంకర్లు ఉన్నాయి. దీని అజేయ భద్రత, చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ఆకర్షిస్తుంది. శ్వేత సౌదం.. దీనినే వైట్ హౌస్ అని కూడా అంటారు. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు కుటుంబసమేతంగా నివాసముండే అధికారిక భవనమే వైట్ హౌస్. సకల సౌకర్యాలతో ఇంద్రభవనాన్ని తలపించేలా వుంటుంది వైట్ హౌస్. ఇది అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసి లోకి 1600 పెన్సిల్వేనియా అవెన్యూ ప్రాంతంలో వుంది. ఇది 18 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన విశాలమైన రాజభవనం. అంతేకాదు..ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన నివాసం ఇది. 1800 నుండి అమెరికా అధ్యక్షుడి అధికారిక నివాసంగా ఉన్న ఈ వైట్‌హౌస్ భవనం ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ఒక ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. వైట్ హౌస్ అనేది ఆరు అంతస్తుల భవనం. బేస్మెంట్లో రెండు అంతస్తులు ఉన్నాయి. దీనిని ప్రెసిడెంట్ హౌస్, ప్రెసిడెంట్ ప్యాలెస్, ఎగ్జిక్యూటివ్ మాన్షన్ అని కూడా పిలుస్తారు. దీనిని 1901లో అప్పటి అధ్యక్షుడు థియోడర్ రూజ్వెల్ట్ వైట్ హౌస్ గా పేరు మార్చారు. దీనిలో 132 గదులు, 32 బాత్రూమ్‌లు, 412 తలుపులు, 8 మెట్ల మార్గాలు, 3 లిఫ్ట్‌లు, 147 కిటికీలు ఉన్నాయి. ఈ ఇంటి భద్రతను నిరంతరం అతి జాగ్రత్తగా నిర్వహిస్తారు. బుల్లెట్‌లు, క్షిపణులు వంటివి కూడా దీనిని ధ్వంసం చేయలేవు. అంతేకాదు.. అణు దాడి జరిగినప్పుడు కూడా దానిని రక్షించడానికి బంకర్‌లను నిర్మించారు. వైట్ హౌస్ 8 ఎకరాలలో విస్తరించి ఉంది. 55,000 చదరపు అడుగుల అంతస్తు స్థలం ఉంది. మిగిలిన ప్రాంతంలో తోటలు, స్విమ్మింగ్ పూల్స్, టెన్నిస్, బాస్కెట్‌బాల్ కోర్టులు, జాగింగ్ ట్రాక్‌లు, ఇతర సౌకర్యాలు ఉన్నాయి. ప్రతి గదిని ఎప్పుడూ అందమైన పూలతో అలంకరించి ఉంచుతారు.. ఒక ప్రైవేట్ సినిమా స్క్రీనింగ్ థియేటర్, బౌలింగ్ అల్లే కూడా ఉన్నాయి. ఇది నిజంగా విలాసవంతమైన అనుభూతిని కలిగిస్తుంది. ఇందులో స్టేట్ డైనింగ్ రూమ్, ఓవల్ ఆఫీస్, మ్యాప్ రూమ్ వంటి అనేక ప్రత్యేక గదులు ఉన్నాయి. ఇందులో రెండు ఫార్మల్ గార్డెన్‌లు, కిచెన్ గార్డెన్, పిల్లలు ఆడుకోవడానికి ఒక ప్రత్యేక పిల్లల గార్డెన్ కూడా ఉన్నాయి. వైట్ హౌస్ జిమ్‌తో సహా అన్ని ఆధునిక సౌకర్యాలతో అమర్చబడి ఉంది.వైట్ హౌస్‌కు రెండు సొరంగాలు, ఒక రహస్య బంకర్ నిర్మించబడ్డాయని కూడా చెబుతారు. ఒక సొరంగం ట్రెజరీ భవనానికి దారితీస్తుంది. మరొకటి సౌత్ లాన్ వైపు వెళుతుంది. ఇది మెరైన్ వన్ హెలికాప్టర్‌కు ల్యాండింగ్‌ను అందిస్తుంది. వైట్ హౌస్‌లో సిట్యువేషన్ రూమ్ అని పిలువబడే బంకర్ కూడా ఉంది. ఇది ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించేందుకు వీలుగా ఉంటుంది. ఈ బంకర్‌లు బలమైన ఇనుముతో తయారు చేయబడి ఉన్నాయని, అవి ఏలాంటి దాడినైనా తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయని చెబుతారు. వైట్ హౌస్ భద్రత అజేయమైనది. స్నిపర్లు, %ాబౌూ% బృందాలు ఎల్లప్పుడూ పైకప్పు, చుట్టుపక్కల భవనాలపై మోహరించి ఉంటాయి. హోంల్యాండ్ సెక్యూరిటీ ఏజెంట్లు, డాగ్ స్క్వాడ్‌లు వైట్ హౌస్‌లో గస్తీ తిరుగుతాయి. వైట్ హౌస్ క్షిపణి నిరోధక, డ్రోన్ నిరోధక క్షిపణి వ్యవస్థలతో పాటు ఇంటర్‌సెప్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ జెట్ విమానాల ద్వారా రక్షించబడుతుంది. వైట్ హౌస్ చుట్టూ 24 కిలోమీటర్ల నో-ఫ్లై జోన్ ఉంది. అధ్యక్షుడికి 1,300 మంది సిబ్బందిని నియమించే %ఖూ% సీక్రెట్ సర్వీస్ రక్షణ కల్పిస్తుంది. వైట్ హౌస్ లో బ్లెయిర్ హౌస్ అనే అతిథి గృహం కూడా ఉంది. అధ్యక్షుడి అధికారిక అతిథులు మాత్రమే ఇక్కడ బస చేయగలరు. బ్లెయిర్ హౌస్ లో 119 కెమెరాలు అమర్చబడి ఉంటాయి. విదేశీ అతిథులు బ్లెయిర్ హౌస్ లో బస చేసినప్పుడు, ఆ దేశ జెండా ఇంటిపై ఎగురవేయబడుతుంది. 'వైట్ హౌస్' అనే పేరు ఎలా వచ్చింది?: వీనిజానికి, 1798లో ఆ భవనాన్ని చలి, పగుళ్ల నుండి రక్షించడానికి సున్నంతో తెల్లగా చేశారు. 1814లో బ్రిటిష్ దళాలు వైట్ హౌస్‌ను తగలబెట్టినప్పుడు, దాని గోడలపై మంటలు, పొగ మరకలను కనిపించకుండా ఉంచడానికి దానికి తెల్లగా పెయింట్ చేశారని కూడా చెబుతారు. అందుకే దీనికి వైట్ హౌస్ అని పేరు పెట్టారట.

## రైల్వే ప్రయాణికులకు భారీ గుడ్‌న్యూస్.. ఇక రైలులో ఈ సదుపాయం కూడా!




భారతీయ రైల్వే తాజాగా బెడ్ షీట్ల సేవలో భారీ మార్పు చేసింది. 2026 జనవరి 1 నుంచి నాన్-ఏసీ స్లీపర్ కోచ్ ప్రయాణికులకు బెడ్ షీట్లు, దిండ్లు అందుబాటులోకి వస్తాయి. ఇది చెన్నై డివిజన్‌లోని సదరన్ రైల్వే ప్రాంతంలో.. చాలా మంది రైలులో ప్రయాణించడానికి ఇష్టపడతారు. రైళ్లు తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయి. మీరు ఏసీ కోచ్‌లో ప్రయాణిస్తే ఎటువంటి సమస్య లేదు. భారతీయ రైల్వేలు మీకు బెడ్‌రోల్స్‌ను అందిస్తాయి. అయితే దీనిపై అనేక ప్రశ్నలు తలెత్తుతాయి. స్లీపర్ క్లాస్‌లో బెడ్‌రోల్ పొందడం సాధ్యమేనా? మీకు బెడ్‌రోల్ లభించకపోతే ఏమి చేయాలి? రైల్వే అందించే బెడ్‌రోల్‌లో 2 దిండ్లు, 2 బెడ్‌షీట్లు, 1 దుప్పటి ఉంటాయి. ఒక టవల్ కూడా అందిస్తారు. ఫస్ట్ %ూజ%, సెకండ్ %ూజ%, థర్డ్ అన్ని కోచ్‌లకు ఈ బెడ్‌రోల్ ఇస్తారు. అయితే, గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో బెడ్‌రోల్ పొందడానికి మీరు అదనంగా రూ. 25 చెల్లించాలి. ఒక వార్తా సంస్థ ప్రకారం, స్లీపర్ క్లాస్ ప్రయాణీకులకు బెడ్ రోల్ లభిస్తుంది. అయితే, ఈ సౌకర్యం కొన్ని రైళ్లలో మాత్రమే అందుబాటులో ఉంది. అలాంటప్పుడు ప్రయాణీకులు అదనపు ఖర్చును భరించాల్సి ఉంటుంది. భారతీయ రైల్వే తాజాగా బెడ్ షీట్ల సేవలో భారీ మార్పు చేసింది. 2026 జనవరి 1 నుంచి నాన్-ఏసీ స్లీపర్ కోచ్ ప్రయాణికులకు బెడ్ షీట్లు, దిండ్లు అందుబాటులోకి వస్తాయి. ఇది చెన్నై డివిజన్‌లోని సదరన్ రైల్వే ప్రాంతంలో మొదటిసారిగా అమలు చేయనున్నారు. ఇక్కడ ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని డిమాండ్ మేరకు పొందుతారు. ఇది వారి ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతం చేస్తుంది. చలికాలంలో నాన్-ఏసీ స్లీపర్ కోచ్‌లో ప్రయాణించేవారు బెడ్‌షీట్లను అద్దెకు తీసుకుంటారు. 2023-24లో ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలుచెయ్యగా ప్రయాణికుల నుంచి భారీ స్పందన వచ్చింది. ఇప్పుడు మరో ప్రశ్న ఏంటంటే.. రైలు కోచ్‌లో ఆ బెడ్ షీట్ అద్దె ఎంత ఉంటుంది అని. దీని రైల్వే శాఖ.. ఫిక్స్‌డ్ ఛార్జీలు పెట్టింది. బెడ్ షీట్ కావాలంటే రూ.20 చెల్లించాలి. దిండు కవర్ కావాలంటే రూ.30 చెల్లించాలి. రెండూ కావాలంటే రూ.50 చెల్లించాల్సి ఉంటుందని సమాచారం. వీటిని రాత్రి ఇస్తారు. మార్నింగ్ తిరిగి తీసుకుంటారు. ఇవి ఉచితం కాదు. వీటిని పొందాలంటే.. తప్పనిసరిగా టికెట్ చూపించాలి. ఎందుకంటే.. రిజర్వేషన్ లేని జనరల్ బోగీల్లో ప్రయాణించేవారికి ఈ సేవ అందుబాటులో లేదు.

## జియో నుంచి మూడు అద్భుతమైన ప్లాన్స్.. ఈ ప్రయోజనాలు ఉచితమే!




ఈ ప్లాన్‌లు మీ అవసరాలకు అనుగుణంగా వేర్వేరు ధరల వద్ద వస్తాయి. మీకు అన్ని విధాలుగా ప్రయోజనకరంగా ఉండే మూడు అద్భుతమైన జియో ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం. ఇవి తగినంత రోజువారీ డేటా, అపరిమిత కాలింగ్, ఉచిత ప్రయోజనాలను అందిస్తాయి.. రిలయన్స్ జియో తన కస్టమర్ల కోసం వివిధ రకాల రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తుంది. కంపెనీ తన కస్టమర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లను తన పోర్ట్‌ఫోలియోలో చేర్చింది. ఈ ప్లాన్‌లు వారి అవసరాల ఆధారంగా డేటా, వాలిడిటీ, ఉచిత ప్రయోజనాలను అందిస్తాయి. ఈ ప్లాన్‌లు మీ అవసరాలకు అనుగుణంగా వేర్వేరు ధరల వద్ద వస్తాయి. మీకు అన్ని విధాలుగా ప్రయోజనకరంగా ఉండే మూడు అద్భుతమైన జియో ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం. ఇవి తగినంత రోజువారీ డేటా, అపరిమిత కాలింగ్, ఉచిత ప్రయోజనాలను అందిస్తాయి.

**జియో రూ.449 ప్లాన్:**

జియో తన కస్టమర్లకు రూ.449 ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ 28 రోజుల పాటు రోజుకు 3%+దీ% డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్ కింద కంపెనీ మొత్తం 84%% డేటాను అందిస్తోంది. అపరిమిత కాలింగ్, రోజుకు 100 %ూమీ%లు కూడా ఉన్నాయి. ఈ ప్లాన్‌లో జియోహోమ్ 2 నెలల ఉచిత ట్రయల్ కూడా ఉంది. అదనంగా మొబైల్/టీవీ కోసం 3 నెలల జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది. ఇంకా, ఈ ప్లాన్‌లో గూగుల్ జెమిని ప్రోకు 18 నెలల సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది. ఈ ప్లాన్ కింద అర్హత ఉన్న వినియోగదారులకు కంపెనీ అపరిమిత 5%+% డేటాను కూడా అందిస్తోంది.

**రూ.1199 ప్లాన్:**

జియో తన కస్టమర్ల కోసం అద్భుతమైన రూ.1199 ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో ఉంటుంది. కంపెనీ రోజుకు 3% డేటాను అందిస్తుంది. మొత్తం చెల్లుబాటు కాలానికి మొత్తం 252%+దీ% డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్‌తో అపరిమిత కాలింగ్, రోజుకు 100 లు కూడా ఉన్నాయి. జియోహోమ్ 2 నెలల ఉచిత ట్రయల్ కూడా ఈ ప్లాన్‌లో చేర్చింది. మొబైల్, టీవీ కోసం 3 నెలల జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ కూడా చేర్చింది. మీ జియో సబ్‌స్క్రిప్షన్‌తో, క్విజ్ క్రెస్ట్‌లో ఉత్తేజకరమైన క్విజ్‌లను ప్లే చేయడం మర్చిపోవద్దు. కంపెనీ 50%+దీ జీఊశీూఅజ్రీశీబఒ% నిల్వను కూడా అందిస్తోంది. గూగుల్ జెమిని ప్రోకు 18 నెలల సబ్‌స్క్రిప్షన్ కూడా ఈ ప్లాన్‌లో చేర్చింది.

**నెట్‌ఫ్లిక్స్‌తో జియో రూ. 1799 ప్లాన్:**

జియో తన కస్టమర్ల కోసం అద్భుతమైన రూ.1799 ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో పాటు రోజుకు 3% డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్‌లో కంపెనీ అపరిమిత 5% కాలింగ్ ప్రయోజనాలను కూడా అందించింది. ఇది రోజుకు 100 లను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో జియోహోమ్ 2 నెలల ఉచిత ట్రయల్ కూడా చేర్చింది. మొబైల్/టీవీ కోసం 3 నెలల జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ కూడా చేర్చబడింది. కంపెనీ 50% జియోఏఐక్లౌడ్ స్టోరేజ్‌ను కూడా అందిస్తోంది. ఈ ప్లాన్‌లో ప్రాథమిక నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది. ఈ విధంగా కంపెనీ తన ప్రీపెయిడ్ పోర్ట్‌ఫోలియోలో ఈ మూడు చాలా సరసమైన ప్లాన్‌లను తన కస్టమర్లకు అందిస్తుంది. ఈ ప్లాన్‌లతో రీఛార్జ్ చేయడానికి మీరు యాప్ లేదా కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ప్లాన్‌తో రీఛార్జ్ చేయడానికి మీరు సమీపంలోని స్టోర్‌ను కూడా సందర్శించవచ్చు.

## ఉద్యోగులు ఆందోళన చెందవద్దు.. ఈపీఎఫ్‌వో కీలక వివరణ జారీ!

ఈ అసౌకర్యానికి ఈపీఎఫ్‌వో ??విచారం వ్యక్తం చేసింది. సభ్యుల సేవలను మరింత సజావుగా చేయడానికి సాంకేతిక మెరుగుదలలు చేస్తున్నట్లు తెలిపింది. క్లెయిమ్ దాఖలు, ఖాతా యాక్సెస్ వంటి లక్షణాలకు అప్‌గ్రేడ్‌లు కూడా ఉన్నాయి. %జ్ఞూఖీూ% ఇటీవలే అనేక కొత్త ఫీచర్లను.. సిస్టమ్‌లో ప్రధాన అప్‌గ్రేడ్ జరుగుతున్నందున సెప్టెంబర్, అక్టోబర్ 2025కి సంబంధించిన పీఎఫ్ విరాళాల పాస్‌బుక్ ఎంట్రీలు కొన్ని రోజుల పాటు కనిపించకపోవచ్చు అని ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ పేర్కొంది. అనేక మంది వినియోగదారులు తమ పాస్‌బుక్‌లలో విరాళాలు మిస్ అయ్యాయని ఫిర్యాదు చేసిన తర్వాత ?%?ఈ వివరణ జారీ చేసింది.

**లెడ్జర్ అప్‌గ్రేడ్ కారణంగా ఆలస్యం:**

ఈపీఎఫ్ఓ తన ఎలక్ట్రానిక్ చలాన్-కమ్-రిటర్న్ లెడ్జర్ పోస్టింగ్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఈ కారణంగా ఈ రెండు నెలల పాస్‌బుక్ ఎంట్రీలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు సంస్థ తెలిపింది. అప్‌డేట్ రెండు రోజుల్లో పూర్తవుతుందని, ఎంట్రీలు స్వయంచాలకంగా అందరికి కనిపిస్తాయని సంస్థ పేర్కొంది. ఉద్యోగులు ఏ మాత్రం ఆందోళన చెందవద్దని సూచించింది. ఇప్పటికే కొందరికి ఎంట్రీలు కనిపించినా.. కనిపించని వారు టెన్షన్ పడవద్దని, వారికి కూడా రెండు రోజుల్లోనే కనిపిస్తాయని ఈపీఎఫ్ఓ తెలిపింది. ఈ అసౌకర్యానికి ఈపీఎఫ్‌వో ??విచారం వ్యక్తం చేసింది. సభ్యుల సేవలను మరింత సజావుగా చేయడానికి సాంకేతిక మెరుగుదలలు చేస్తున్నట్లు తెలిపింది. క్లెయిమ్ దాఖలు, ఖాతా యాక్సెస్ వంటి లక్షణాలకు అప్‌గ్రేడ్‌లు కూడా ఉన్నాయి.

**కొత్త ఫీచర్లు:**

ఇటీవలే అనేక కొత్త ఫీచర్లను ప్రవేశపెట్టింది. ఇవి వినియోగదారులకు ఎంతో సహాయపడతాయి.

**డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్:** ఇప్పుడు పెన్షనర్లు తమ ఇళ్ల నుండే




ముఖ ధృవీకరణ ద్వారా తమ జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించవచ్చు.

**ఆన్‌లైన్ ప్రొఫైల్ అప్‌డేట్:** సభ్యులు, యజమానులు యూనిఫైడ్ పోర్టల్‌లోని కొత్త ఫీచర్ ద్వారా ఆన్‌లైన్ ప్రొఫైల్ అప్‌డేట్ అభ్యర్థనలను దాఖలు చేయవచ్చు.

**పాస్‌బుక్ లైట్:** పాస్‌బుక్ లైట్ అనేది అదనపు వెబ్‌సైట్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండానే సహకారాలు, ఉపసంహరణలు, బ్యాలెన్స్‌ల సారాంశాన్ని అందించే ఒక సాధారణ వీక్షణ.

పాస్‌బుక్ అప్‌డేట్ అయిన తర్వాత ఎలా తనిఖీ చేయాలి?

సభ్యుల ఈ- సర్వీస్ పోర్టల్‌ను సందర్శించండి.

పాస్‌వర్డ్, ఓటీపీతో లాగిన్ అవ్వండి.

డాష్‌బోర్డ్‌లో 'పాస్‌బుక్ లైట్' ఎంచుకోండి.

మీ సహకారాలు, బ్యాలెన్స్‌ను వీక్షించండి లేదా డౌన్‌లోడ్ చేసుకోండి.

సెప్టెంబర్-అక్టోబర్ ఎంట్రీలు ఎప్పుడు కనిపిస్తాయి?

లెడ్జర్ అప్‌గ్రేడ్ పూర్తయిన తర్వాత సెప్టెంబర్, అక్టోబర్ 2025 కి సంబంధించిన అన్ని ఎంట్రీలు పాస్‌బుక్‌లో స్వయంచాలకంగా అప్‌డేట్ అవుతాయి. ఖాతాదారులు తమ పీఎఫ్ బ్యాలెన్స్‌ను ఖచ్చితంగా తనిఖీ చేయవచ్చు.

## 2026లో బ్యాంకుల పని దినాలు వారానికి 5 రోజులేనా?

ప్రతి శనివారం, ఆదివారం బ్యాంకులను మూసివేయాలని బ్యాంక్ అసోసియేషన్ సూచించింది. దీని వలన ఉద్యోగులు సోమవారం నుండి శుక్రవారం వరకు పని చేయాల్సి వస్తుంది. అయితే, స్థిరమైన వారపు పనివేళలను నిర్వహించడానికి, ఉద్యోగులు వారంలోని ఐదు.. బ్యాంకు పనిదినానికి వారానికి 5 రోజులు ఉండాలని గత కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి బ్యాంకు సంఘాలు. అయితే ఈ విధానం 2026 సంవత్సరంలో అమలు అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈ ప్రతిపాదన ఇప్పుడు అధికారికంగా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (%×దీూ%) అన్ని శనివారాలను బ్యాంకు సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రతిపాదనను సమర్పించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ జూలై 28, 2025న లోక్‌సభకు తెలియజేసింది. దీని ఫలితంగా బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజులు పనిచేయడం జరుగుతుంది. బ్యాంకులు సోమవారం నుండి శుక్రవారం వరకు తెరిచి ఉంటాయి. అన్ని శనివారాలు, ఆదివారాల్లో మూసి ఉంటాయి. ఇది అమలు అయితే బ్యాంకు సిబ్బంది వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. దీనిపై ఎంతో కాలంగా డిమాండ్ చేస్తుండగా, వచ్చే ఏడాది అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని బ్యాంకింగ్ సిబ్బంది చెబుతున్నారు.



**5 రోజుల బ్యాంకింగ్ వారపు ప్రతిపాదన ఏమిటి?**

ప్రతి శనివారం, ఆదివారం బ్యాంకులను మూసివేయాలని బ్యాంక్ అసోసియేషన్ సూచించింది. దీని వలన ఉద్యోగులు సోమవారం నుండి శుక్రవారం వరకు పని చేయాల్సి వస్తుంది. అయితే, స్థిరమైన వారపు పనివేళలను నిర్వహించడానికి, ఉద్యోగులు వారంలోని ఐదు రోజులూ దాదాపు 40 నిమిషాలు ఎక్కువగా పని చేయవచ్చు. ఇది కస్టమర్ సేవపై ప్రభావం చూపదని యూనియన్ చెబుతోంది. ఇది ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంచుతుందని, పని నాణ్యతను మెరుగుపరుస్తుందని, బ్యాంకింగ్ రంగంలో నాణ్యత మెరుగుపడుతుందని %ూ×దీూజ% విశ్వసిస్తోంది.

**ఇంతకీ ఏం జరిగింది?**

ఈ ఏడాది మార్చిలో ఐబిఎ, ప్రధాన బ్యాంకు సంఘాలు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ ఒక ఉమ్మడి నోట్‌పై సంతకం చేయడంతో ఐదు రోజుల పని దినం కోసం డిమాండ్ ఊపందుకుంది. జూలై 2025లో ఈ ప్రతిపాదన ఇంకా పరిశీలనలో ఉందని ఆర్థిక మంత్రిత్వ శాఖ పార్లమెంటుకు తెలియజేసింది. 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రతిపాదన అమలు అయ్యే అవకాశం లేదని మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 2025లో సూచించింది. ఈ మార్పుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్‌బిఐ రెండింటి నుండి ఆమోదం అవసరం, ఇంకా ఎవరూ తుది ఆమోదం ఇవ్వలేదు.

**ప్రస్తుతం బ్యాంకింగ్ వ్యవస్థ ఎలా ఉంది?**

నేడు బ్యాంకులు ఆగస్టు 2015లో అమలు చేయబడిన నిబంధనల ప్రకారం పనిచేస్తున్నాయి. ఈ నిబంధనల ప్రకారం, ప్రతి నెల రెండవ, నాల్గవ శనివారాల్లో బ్యాంకులు మూసి ఉంటున్నాయి. ఇతర శనివారాల్లో, బ్యాంకులు తెరిచి ఉంటాయి.

**సిబ్బంది కొరత వల్లే ఆలస్యమైందా?**

ఈ ప్రతిపాదన ఆగిపోవడానికి సిబ్బంది కొరత కారణం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాంగ్రెస్ ఎంపీ కె.సి. వేణుగోపాల్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 96% ఉద్యోగాలు భర్తీ అయ్యాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. మిగిలిన ఖాళీలు సాధారణ పదవీ విరమణ, ఇతర క్రమరహిత కారణాల వల్ల ఉన్నాయి. అయితే, వీటిని ప్రతిపాదనకు అడ్డంకిగా పరిగణించరని తెలిపింది.

**5 రోజుల బ్యాంకింగ్ వారం ఎప్పుడు ప్రారంభమవుతుంది?**

ఈ ప్రతిపాదనను అమలు చేయడానికి ఇంకా ఎటువంటి గడువును నిర్ణయించలేదు. ఈ ప్రతిపాదన ప్రభుత్వం, ఆర్బీఐ రెండింటి సమీక్షలో ఉంది.



# టాక్సిక్ పై అంచనాలను పెంచేసిన రుక్మిణి

**ఇదిలా ఉంటే ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. టాక్సిక్ కోసం రుక్మిణి ఇప్పటికే పలు షెడ్యూల్స్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు.**

కన్నడ రాక్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీ భారీ స్థాయిలో రూపొందుతున్న విషయం తెలిసిందే. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 19న రిలీజ్ కానుందని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. కానీ రీసెంట్ గా ఈ సినిమా వాయిదా పడుతుందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించాయి. వాయిదా వార్తలపై క్లారిటీ ఇచ్చిన టాక్సిక్ టీమ్ అయితే ఈ వార్తలను ఖండిస్తూ తమ సినిమా కచ్ఛితంగా మార్చి 19నే రిలీజ్ కానుందని మేకర్స్ చెప్పడంతో టాక్సిక్ రిలీజ్ విషయంలో అందరికీ క్లారిటీ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో



కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. టాక్సిక్ కోసం రుక్మిణి ఇప్పటికే పలు షెడ్యూల్స్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? మునుపెన్నడూ ఇండియన్ సినిమాలో చూడని రీతిలో.. టాక్సిక్ లో రుక్మిణి వసంత్ నటిస్తున్న విషయాన్ని చిత్ర యూనిట్ ఇంకా అధికారికంగా వెల్లడించనప్పటికీ రీసెంట్ గా ఈ విషయమై రుక్మిణి ఓ హింట్ ఇచ్చారు. తాజాగా ఇన్‌స్టాలో ఫ్యాన్స్ తో ఇంటరాక్ట్ అయిన రుక్మిణి టాక్సిక్ మూవీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను షేర్ చేసుకోవడంతో పాటూ ఆ సినిమాను తెగ పొగిడేశారు. ఇప్పటివరకు కన్నడ, ఇండియన్ సినిమాలో చూడని విధంగా టాక్సిక్ రూపొందుతుందని, గీతూ ఈ మూవీని చాలా పకడ్బందీగా తెరకెక్కిస్తున్నారని చెప్పుకొచ్చారు. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? సినిమాలో నటించే ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పుడు సహజంగానే సగటు చిత్రంపై అంచనాలు పెరుగుతాయి. అందులోనూ రుక్మిణి లాంటి టాలెంటెడ్ నటి ఈ విషయాన్ని చెప్పడంతో టాక్సిక్ లో ఆడియన్స్ ను అంతగా ఎట్రాక్ట్ చేసే విషయమేంటో చూడ్డానికి ఆడియన్స్ చాలా ఎగ్జైటింగ్ గా ఉన్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో నయనతార, హుమా ఖురేసి, తారా సుతారియా




# పెద్ది వీడియో సాంగ్: చికిరి చికిరి.. చరణ్ స్టెప్పుల కోసం మళ్ళీ మళ్ళీ చూసేలా..

**తాజాగా ఈ సినిమా నుంచి "చికిరి చికిరి" అంటూ సాగే మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మరి ఈ పాట ఆ అంచనాలను అందుకుందా లేదా అనే వివరాల్లోకి వెళితే..**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'పెద్ది'. ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమా ఆల్బమ్‌పై మొదటి నుంచి గై రేంజ్ లో అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి "చికిరి చికిరి" అంటూ సాగే మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మరి ఈ పాట ఆ అంచనాలను అందుకుందా లేదా అనే వివరాల్లోకి వెళితే.. ఈ పాటను మేకర్స్ రూరల్ బీట్స్, పాన్ వరల్డ్ వైబ్.. అంటూ ఆసక్తికరంగా ప్రమోట్ చేశారు. అంటే, పక్కా పల్లెటూరి సంగీతానికి, అంతర్జాతీయ స్థాయి ఫీల్‌ను జోడించారన్నమాట. ఈ పాట ద్వారా 'పెద్ది' ప్రపంచం ఎంత పచ్చిగా, వాస్తవికంగా ఉండబోతుందో బుచ్చిబాబు ఒక చిన్న జలక్ ఇచ్చారు. పాట వినగానే ఇది రెగ్యులర్ కమర్షియల్ బీట్ కాదని అర్థమవుతుంది. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? "ఆ చంద్రుల్లో ముక్క.. జారిందే దీనక్క.. నా ఒళ్ళంతా ఆడిందే తైతక్కా" అంటూ బాలాజీ రాసిన సాహిత్యం చాలా రూటెడ్‌గా, కాస్త వింతగా అనిపిస్తుంది. ఇలాంటి పక్కా జానపద స్టైల్ పాటకు మోహిత్ చౌహాన్ లాంటి సాఫ్ట్, మెలోడీ వాయిస్ ఉన్న సింగర్‌ను ఎంచుకోవడం ఏ.ఆర్. రెహమాన్ చేసిన పెద్ద ప్రయోగం. ఈ పాట వినగా వినగా నచ్చే 'స్లో పాయిజన్' తరహా ట్యూన్‌లా ఉందని మరికొందరు అంటున్నారు. ముఖ్యంగా విజువల్స్ మాత్రం ఫ్యాన్స్‌కు అసలైన ట్రీట్. రామ్ చరణ్ పూర్తి మేకోవర్‌తో, గడ్డం, పొడవాటి జుట్టుతో చాలా రఫ్ అండ్ రస్టిక్ లుక్‌లో కనిపించారు. ముఖ్యంగా జానీ మాస్టర్ కొరియోగ్రఫీకి చరణ్ వేసిన ఎనర్జిటిక్ స్టెప్స్, ఆయన బాడీ లాంగ్వేజ్ పాటను విజువల్‌గా మరో స్థాయికి తీసుకెళ్లాయి. చరణ్ డ్యాన్స్ కోసమే ఈ పాటను మళ్లీ మళ్లీ చూసేలా ఉంది. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? హీరోయిన్ జాన్వీ కపూర్ కూడా పల్లెటూరి గెటప్‌లో, లంగావోణీలో అందంగా కనిపించింది. రత్నవేలు సినిమాటోగ్రఫీ ఆ పల్లెటూరి వాతావరణాన్ని, కొండల నడుమ లొకేషన్లను అద్భుతంగా బంధించింది. రెహమాన్, మోహిత్ చౌహాన్‌లను పియానోతో చూపించిన షాట్స్ పాన్ వరల్డ్ వైబ్‌ను సూచిస్తున్నాయి. ఫైనల్ గా, 'చికిరి చికిరి' పాట.. ఆడియో పరంగా ఒక ప్రయోగం అయితే, విజువల్స్ పరంగా ముఖ్యంగా చరణ్ డ్యాన్స్ ప్రేక్షకులను వెంటనే ఆకట్టుకునేలా ఉంది. ఇక ఈ చిత్రం 2026 మార్చి 27న విడుదల కానుంది.

# ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..?



ప్రశాంత్ నీల్ తో డ్రాగన్ సినిమా చేస్తున్న ఎన్టీఆర్ ఆ సినిమా విషయంలో పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వస్తున్నాడని తెలుస్తుంది. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ దాదాపు కన్ఫర్మ్ అయినట్టే అయితే మేకర్స్ నుంచి అఫీషియల్ అప్డేట్ రావాలి. ఇక ఈ సినిమాలో రుక్మిణి వసంత్ నటించడం సినిమాకు మరో హైలెట్ అయ్యేలా ఉంది. ఈమధ్య సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా సరే రుక్మిణి హడావిడి కనిపిస్తుంది. కాంతారా చాప్టర్ 1 లో ఆమె లుక్స్ అదిరిపోయాయి. అందుకే డ్రాగన్ కి అమ్మడు కలిసి వచ్చే అంశం అయ్యేలా ఉంది. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? ఎన్టీఆర్ ఈ రెండు పార్ట్ లను ఒకేసారి.. ఇక డ్రాగన్ సినిమాను రెండు భాగాలుగా చేస్తారనే టాక్ ఉంది. ఎన్టీఆర్ ఈ రెండు పార్ట్ లను ఒకేసారి ఫినిష్ చేసే ప్లానింగ్ లో ఉన్నారట. ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ఈ ఇద్దరు చాలా పెద్ద స్కెచ్ తోనే వస్తున్నారట. డ్రాగన్ రెండు భాగాలు చాలా తక్కువ టైంలోనే రిలీజ్ చేసేలా చూస్తున్నారట. ఐతే డ్రాగన్ 2 కోసం తొందరపడుతున్న తారక్ దేవర 2 ని మర్చిపోయాడా ఏంటంటూ సోషల్ మీడియాలో చర్చిస్తున్నారు. కొరటాల శివ డైరెక్షన్ లో దేవర 1 అనుకున్న రేంజ్ సక్సెస్ కాకపోయినా ఓకే అనిపించుకుంది. ఐతే ఇప్పుడు డ్రాగన్ 2 అంటున్నారు.. మరి దేవర 2 పరిస్థితి ఏంటంటూ ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. ఐతే డ్రాగన్ మొదటి రెండు పార్ట్ లకు సంబందించి ఒకేసారి పని పూర్తి చేస్తున్నాడట ఎన్టీఆర్. కేవలం పార్ట్ 1 రిలీజై సూపర్ హిట్ అయితే అదే వేడి మీద ఏమాత్రం లేట్ చేయకుండా డ్రాగన్ 2 వదులుతారట. ఎస్ఎస్ఎంబి 29 నుండీ పృథ్వీరాజ్ ఫస్ట్ లుక్ రిలీజ్! డ్రాగన్ 2 తర్వాతే దేవర 2.. ఐతే దేవర 2 ని డ్రాగన్ 2 తర్వాతే చేసేలా తారక్ ప్లానింగ్ ఉందట. ఈలోగా కొరటాల శివ సినిమాకు సంబందించిన అన్ని పనులను పూర్తి చేసేలా చూస్తున్నారట. దేవర 2 తో ఎలాగైనా ఈసారి ఫ్యాన్స్ అంచనాలకు తగినట్టుగా చేయాలని కొరటాల శివ ఫోకస్ చేస్తున్నారట. డ్రాగన్ 2 వచ్చిన తర్వాత వెంటనే దేవర 2 కూడా సెట్స్ మీదకు తీసుకెళ్లి అది కూడా త్వరగా పూర్తి చేసి రిలీజ్ చేయాలని అనుకుంటున్నారట.

దేవర 2, డ్రాగన్ 2 ఈ రెండు సినిమాలు కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ కి ఒక స్పెషల్ ట్రీట్ అందిస్తాయని అంటున్నారు. మరి ఈ ప్లానింగ్ లో ఏది ఎప్పుడు ఎలాంటి టర్న్ తీసుకుంటుందో చూడాలి. ప్రశాంత్ నీల్ డ్రాగన్ మాత్రం సలార్ 1 ని మించి ఉండేలా చూస్తున్నారట. ఎన్టీఆర్ కి ఉన్న మాస్ ఛరిష్మాని పర్ఫెక్ట్ గా వాడుకునేలా డైరెక్టర్ ప్లానింగ్ ఉందట. ఈ సినిమాతో కచ్చితంగా బాక్సాఫీస్ లు షేక్ అవుతాయని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.

# 8 ఏళ్ల నుంచి హిట్టు లేదు.. రష్మిక సినిమా అయినా గట్టెక్కిస్తుందా?



ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే అందం, అభినయం మాత్రమే సరిపోవు, కొంచెం అదృష్టం కూడా కావాలి. ఈ మాట బహుశా నటి అను ఇమ్మాన్యుయేల్‌కు సరిగ్గా సరిపోతుందేమో. చూడగానే ఆకట్టుకునే రూపం, నటనకు అవకాశం ఉన్న పాత్రలు దొరికినా.. ఆమె కెరీర్ ఎందుకో గాడిలో పడలేకపోతోంది. 2016 లో న్యాచురల్ స్టార్ నాని సరసన 'మజ్ను' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఈ మలయాళీ బ్యూటీ. ఆ సినిమాలో కిరణ్మయి పాత్రలో చక్కగా నటించి, మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. ఈమెకు ఇండస్ట్రీలో మంచి భవిష్యత్తు ఉంటుందని అందరూ అనుకున్నారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? కానీ, 'మజ్ను' తర్వాత ఆమె వేసిన అడుగులు సరైన ఫలితాన్ని ఇవ్వలేదు. 'కిట్టు ఉన్నాడు జాగ్రత్త', 'ఆక్సిజన్' వంటి సినిమాలు నిరాశపరిచాయి. ఆ తర్వాత ఏకంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో 'అజ్ఞాతవాసి', స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌తో 'నా పేరు సూర్య' లాంటి భారీ అవకాశాలు వచ్చాయి. దురదృష్టవశాత్తూ, ఆ రెండు భారీ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద దారుణంగా ఫ్లాప్ అయ్యాయి. ఆ దెబ్బకు ఆమె కెరీర్ ఒక్కసారిగా వెనకపడింది. ఆ తర్వాత 'శైలజారెడ్డి అల్లుడు' ఫరవాలేదనిపించినా, 'మహా సముద్రం', 'రావణాసుర' వంటి సినిమాలు కూడా ఆమెకు ఏమాత్రం కలిసిరాలేదు. దీంతో ఆమెకు మెయిన్ హీరోయిన్‌గా అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? ఇలాంటి క్లిష్ట సమయంలో, ఆమె ఇప్పుడు 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రష్మిక మందన్న టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో, అను ఇమ్మాన్యుయేల్ కీలక పాత్రలో నటించింది. అయితే, ఇది మెయిన్ లీడ్ కాదు, సినిమాలో రెండో ముఖ్యమైన మహిళా పాత్ర అని స్పష్టంగా తెలుస్తోంది. కెరీర్ ఆరంభంలో అగ్ర హీరోల సరసన నటించినా దక్కని విజయం, ఇప్పుడు ఇలా సెకండ్ లీడ్‌గా చేస్తున్న పాత్రతో అయినా వస్తుందో లేదో చూడాలి. ఒక్కోసారి మెయిన్ లీడ్ కంటే.. ఇలాంటి కీలక పాత్రలే నటీనటులకు ఎక్కువ పేరు తెచ్చిపెడతాయి. మరి, 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా అను ఇమ్మాన్యుయేల్ కెరీర్‌కు ఆశించిన 'సక్సెస్' ఇస్తుందో లేదో తెలియాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే.





# మూడు ఐటెం సాంగ్స్.. మార్కెటింగ్ కోసమా? ఫ్లో దెబ్బతీయడానికా?




ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో తెరకెక్కిన థామ సినిమా రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకొచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను అందుకుంటోంది. థామాకు మంచి వసూళ్లు దక్కుతున్నప్పటికీ ఆడియన్స్ ఈ సినిమాలోని ఓ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. థామాలో ఏకంగా మూడు ఐటెం సాంగ్స్ ఉండటంతో ఈ విషయంలో ఒక్కొక్కరు ఒక్కోలా రియాక్ట్ అవుతున్నారు. థామాలో మూడు ఐటెం సాంగ్స్ ఈ సాంగ్స్ మూవీని నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లేలా కథకు బూస్టప్ ను ఇచ్చాయా లేదా సినిమాలోని అసలు విషయాన్ని పక్కదోవ పట్టించాయా అనే దిశగా ఇప్పుడు డిస్కషన్స్ జరుగుతున్నాయి. అయితే థామాలో మూడు సాంగ్స్ ను పెట్టిన తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ డైరెక్టర్ ఆదిత్య సర్పోత్దార్, ఆ సాంగ్స్ ను కథను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడే మార్కెటింగ్ ఆస్తులుగా పరిగణించారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? ఫ్లో ను దెబ్బ తీసేలా పాటలు కానీ ఈ విషయంలో ఎవరూ డైరెక్టర్ తో ఏకీభవించడం లేదు. ఈ పాటల వల్ల సినిమాలోని హార్రర్ కామెడీ రిథమ్ మిస్ అవడంతో పాటూ ఎక్కువగా మ్యూజిక్ వైపే ఫోకస్ వెళ్లిందని ఆడియన్స్ భావిస్తున్నారు. ముంజ్య, స్త్రీ సినిమాల్లో మ్యూజిక్ కూడా కథతో కలిసిపోతుంది కానీ థామాలో సాంగ్స్ అలా కాదని, ఈ పాటలు సినిమా ఫ్లో ను దెబ్బతీశాయని, డైరెక్టర్ తీయాలనుకున్న సూపర్ నేచురల్ కథను ఈ మ్యూజిక్ బలహీనపరిచిందని ఆడియన్స్ అంటున్నారు. థామా మూవీలో బలమైన క్యాస్టింగ్ తో పాటూ మడోక్ హార్రర్ కామెడీ యూనివర్స్ లాంటి వాటితో సంబంధాలున్నప్పటికీ ఈ సినిమా వాటి ముందు వచ్చిన సినిమాల్లాగా ఎలాంటి సంచలనాలు సృష్టించలేకపోయింది. సినిమా మార్కెటింగ్ కోసం సాంగ్స్ ను ఉపయోగించాలనుకోవడంపై డైరెక్టర్ కు ఓ స్పష్టమైన అభిప్రాయమున్నప్పటికీ ఆ సాంగ్స్ మరీ మోతాదుని మించి ఉన్నాయన థామా నిరూపించింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com